بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد


وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR**
**Qadian**

www.akhbarbadr.in


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

شَهْرُ رَمَضَانَ الَّذِيْٓ اُنْزِلَ فِيْهِ الْقُرْاٰنُ هُدًى لِّلنَّاسِ وَبَيِّنٰتٍ مِّنَ الْهُدٰى وَالْفُرْقَانِ ۚ فَمَنْ شَهِدَ مِنْكُمُ الشَّهْرَ فَلْيَصُمْهُ ۗ وَمَنْ كَانَ مَرِيْضًا اَوْ عَلٰى سَفَرٍ فَعِدَّةٌ مِّنْ اَيَّامٍ اُخَرَ ۗ يُرِيْدُ اللّٰهُ بِكُمُ الْيُسْرَ وَلَا يُرِيْدُ بِكُمُ الْعُسْرَ ۫ وَلِتُكْمِلُوا الْعِدَّةَ وَلِتُكَبِّرُوا اللّٰهَ عَلٰى مَا هَدٰىكُمْ وَلَعَلَّكُمْ تَشْكُرُوْنَ ﴿۱۸۶﴾ (سورۃ البقرہ:186)

అనువాదం: మానవులకు హితోపదేశముగా స్పష్టమైన నిరూపణములతో, సత్యాసత్యముల తారతమ్యమును వివరించు అంశములతో, ఖుర్ఆన్ రమజాన్ మాసములో అవతరింపబడెను. కనుక మీలో ఎవ్వరైనను ఈ మాసము పొందినచో ఉపవాస నియమమును పాటించవలయును. అనారోగ్యముగా నున్న వారు, ప్రయాణములో నున్నవారు తరువాతి దినములలో ఉపవాస నియమును పాటించి ఆ సంఖ్యను పూర్తి చేయవలయును. మీకు సౌకర్యము కలిగించుట అల్లాహ్ ఉద్దేశము. మీకు కష్టము కలిగించుట కాదు. కనుక (సౌకర్యముతో) సంఖ్యను పూర్తి చేయుడు. మీరు కృతజ్ఞులగుటకు అతడు ప్రసాదించిన హితోపదేశముతో అల్లాహ్ మహిమను కొనియాడుడు. (బఖర: 186)


సంపుటి: 11. సంచిక : 8-9. సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్ , ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్. వార్షిక చందా: 600/-రూ॥
తేది: 19- 26 ఫిబ్రవరి 2026 క్రీ, శ. 01-08 రమజాన్ 1447 హి,ఖ. 19- 26 తబ్లీఘ్ 1405 హి, శ.


**మహా ప్రవక్త (స) ప్రవచనాలు :** మరియమ్మ కుమారుడైన ఏసు (అ) భూమండలంపై అవతరించును, అతడు వివాహం చేసుకొనును, అతనికి సంతానం కల్గును.

حَدَّثَنَا يَحْيَى بْنُ أَيُّوبَ وَقُتَيْبَةُ وَابْنُ حُجْرٍ قَالُوا حَدَّثَنَا إِسْمَاعِيلُ وَهُوَ ابْنُ جَعْفَرٍ عَنْ أَبِي سُهَيْلٍ عَنْ أَبِيهِ عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ صلى الله عليه وسلم قَالَ إِذَا جَاءَ رَمَضَانُ فُتِّحَتْ أَبْوَابُ الْجَنَّةِ وَغُلِّقَتْ أَبْوَابُ النَّارِ وَصُفِّدَتِ الشَّيَاطِينُ

(صحیح مسلم کتاب الصیام باب نمبر۱ حدیث نمبر ۱۷۷۹)

అనువాదం: హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహ్ అన్హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: రమజాన్ మాసము వచ్చినచో స్వర్గపు ద్వారములన్నియు తెరువబడుతాయి. నరకపు ద్వారములన్నియు పూర్తిగా మూసివేయబడుతాయి. మరియు షైతాన్‌ను బంధించడం జరుగుతుంది. (సహీ ముస్లిం, కితాబు స్సియామ్, బాబ్ 1, హదీస్ సంఖ్య 1779)

## నమాజ్ మానవ స్వభావాన్ని పవిత్రము చేస్తుంది, ఉపవాసము హృదయాన్ని కాంతివంతముగా చేస్తుంది.

సూర్యుని తాపంను "రమజ్ " అంటారు. రమజాన్‌లో వాస్తవానికి మానవుడు భుజించడం, సేవించడం వంటి అన్ని రకాల శారీరక అభిరుచులపై ఓర్పును వహిస్తాడు. మరోవైపు అల్లాహ్ తాలా అనుగ్రహం కొరకు ఒకరకమైన తపనను, ఉత్సాహంను పెంపొదించుకుంటాడు. అలా ఆధ్యాత్మిక, బాహ్యమైన తాపములు మరియు ఉష్ణములు కలిసి రమజాన్‌గా మారింది. వేసవి కాలంలో ప్రారంభమైనందునే దీనిని రమజాన్ అని పిలుస్తున్నారని నిఘంటువేత్తలు పేర్కొన్నారు. నా దృష్టిలో ఇది సరి కాదు. ఎందుకనగా అరబ్ ప్రాంతానికి ఇది ఒక ప్రత్యేకత కాదు. ఆధ్యాత్మిక రమజ్ అనగా ఆధ్యాత్మిక ఉత్సాహం, ఉల్లాసం, ధార్మిక తపన అని అర్థం. బండరాళ్లు వేడి చెందే తాపమును కూడ రమజ్ అని అంటారు.

(అల్ హకమ్, సంపుటి 5, సంఖ్య 27 దివి: 24 జులై 1901 పేజి 2)

شَهْرُ رَمَضَانَ الَّذِیْٓ اُنْزِلَ فِی الْقُرْآنُ అనే ఈ ఒక్క వాక్యము ద్వారనే రమజాన్ మాసము వైభవము తెలుస్తుంది. ఈ మాసము హృదయ తేజస్సుకు ఎంతో ప్రయోజన కరమైన మాసమని, ఈ మాసములో అధికముగా దివ్యస్వప్నములు కనిపిస్తాయని, నమాజ్ మానవ స్వభావాన్ని పవిత్రము చేస్తుందని, ఉపవాసము హృదయాన్ని కాంతివంతముగా చేస్తుందని సూఫీలు పేర్కొన్నారు. మానవ స్వభావము పవిత్రము చెందడమనగా, కామవాంచితమైన ఆత్మ, అన్ని రకాల అశ్లీలతల నుండి పూర్తిగా దూరముండడం. హృదయ తేజస్సు అనగా దైవాన్ని దర్శించుకునేంతగా దివ్యస్వప్నల ద్వారములు ఒకరిపై తెరుచుకోవడం. కావున اُنْزِلَ فِی الْقُرْآنُలో ఉపవాసానికి ఎంతో గొప్ప ప్రతిఫలము ఉన్నదనుటలో ఎలాంటి సంశయము, అనుమానం లేదు అని సూచించడం జరిగింది. కాని దుర్బుద్ధి రోగములు మరియు స్వార్థపరతలు ఈ అనుగ్రహం నుండి మానవున్ని దూరం చేస్తాయి.

**(బదర్ సంపుటి 7, దివి: 12 డిసంబర్ 1902 పేజి 52)**

### అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్‌కు ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను సమకూర్చు గాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక!

*(ఆమీన్)*

## రమజాన్ ఒక ప్రాధాన్యత కల్గిన మాసం.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు బఖర అధ్యాయపు 186వ సూక్తి షహరు రమజానల్లజీ ఉన్‌జిల ఫీహిల్ ఖుర్ఆన్..ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు:

రమజాన్ ఒక ప్రాధాన్యత కల్గిన మాసం. ఎవరి హృదయంలో ఇస్లాం మరియు విశ్వాసం పట్ల అభిమానం ఉంటుందో, ఈ మాసపు రాకతో వారి హృదయంలో ఒక ప్రత్యేకమైన తపన, శరీరంలో ఒక రకమైన చలనం కలుగకుండ ఉండలేరు. మన మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మధ్య ఎన్నో శతబ్ధాలు గడిచిపోయాయి. మన నుండి వారిని ఎన్నో సంవత్సరాలు దూరం చేశాయి. మన మరియు వారి మధ్యలో ఎన్నో రోజుల దూరాన్ని పెంచుతూ పోయాయి. కాని రమజాన్ మాసం రావడంతో ఆ శతబ్ధాలను, ఆయా సంవత్సరాలను ఈ ఒక్క మాసం తగ్గించి, తగ్గించి చాలా దగ్గరికి తీసుకవచ్చినట్లు, మనం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపంనకు చేరుకున్నట్లుగా అనిపిస్తుంది. కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపంనకే కాకుండా, ఖుర్ఆన్ అల్లాహ్ తాలా వైపు నుండి అవతరించింది కావున, ఈ దూరం మొత్తాన్ని రమజాన్ మాసం తగ్గించి, తగ్గించి మనలను అల్లాహ్ తాలా సమీపంకు కూడ తీసుకవచ్చినట్లుగా అనిపిస్తుంది. మానవునికి మరియు దానవునికి మధ్య ఉన్నటు వంటి అట్టి దూరం, ప్రాణులకు మరియు సృష్టి కర్తకు మధ్య ఉన్నటు వంటి దూరం, ఒక బలహీనుడు, నిస్సహాయుడికి మరియు భూమ్యాకాశముల సృష్టికర్తకు మధ్య ఉన్నటు వంటిదూరం చూస్తుండగానే సూర్యుని కిరణాలతో రాత్రియొక్క అంధాకారం దూరమైపోయినట్లుగా తగ్గిపోతుంది, చెరిగిపోతుంది, మాయమైపోతుంది. ఈ స్థితిని గూర్చియే అల్లాహ్ తాలా ఖుర్ఆన్ కరీంలో ఇలా తెలిపాడు. ఇజా సఅలక ఇబాది అన్ని ఫ ఇన్ని ఖరీబ్ (బఖర:187) రమజాన్ మాసం వచ్చినప్పుడు, నా దాసుడు నా గురించి "నేను వారికి ఎలా దగ్గరవుతాను " అని నిన్ను ప్రశ్నించినప్పుడు " రమజాన్ మరియు అల్లాహ్‌లో ఎలాంటి వ్యత్యాసం లేదు " అని నీవు సమాధానం ఇవ్వుము. ఈ మాసంలో అల్లాహ్ తన దాసుల కోసం ప్రత్యక్షమవుతాడు. తన దాసులను తన సామిప్యంనకు చేర్చుకోవాలని అతడు కోరుకున్నాడు. అదికూడ అల్లాహ్ త్రాడు అయినా అతని గ్రంథము ద్వారా. దేవుని అట్టి తాడ్రు ఒక కొన అల్లాహ్ చేతిలో, మరొక కొన ప్రాణుల చేతిలో ఉన్నది. కావున అట్టి త్రాడుపై నడుస్తూ అల్లాహ్‌ను చేరుకోవడం ఇక దాసుల కర్తవ్యం. (తఫ్సీరే కబీర్ సంపుటి 1, పేజి 191-192)


**ఈ సంచికలో ...**

- **శుభమైన రమజాన్ మాసం పేజి 2లో.**
- **14నంబర్ 2025 నాటి జుమా ప్రసంగం .. పేజి 3 లో.**
- **21 నవంబర్ 2025 నాటి జుమా ప్రసంగం .. పేజి 8 లో.**



జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం: لَا اِلٰہَ اِلَّا اللّٰہُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰہِ

## శుభప్రదమైన రమజాన్ మాసం!.

### ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యతకు అద్భుత నిదర్శనం.

శుభప్రదమైన రమజాన్ మాసం ఒకవైపు దైవారాధనలను, మానవసేవ కార్యక్రమాలను గుర్తుచేస్తూనే, మరోవైపు విశ్వనాయకుడైన హజ్రత్ ముహమ్మద్ అరబి సల్లల్లాహు అలైహి వసల్లం సత్యతకు ఒక రాజముద్రికను ముద్రిస్తుంది.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అసంఖ్యాకమైన భవిష్యవాణులు, పూర్తిగావించబడినవి, ప్రళయ దినము వరకు పూర్తి గావించబడునవి గలవు. వాటిలో ఒక భవిష్యవాణి ఇలా గలదు.

మన మహ్దీ కొరకు రెండు సంకేతాలున్నాయి. భూమ్యాకాశ్యములు సృష్టించబడినప్పటికి నుండి ఆ సంకేతాలు ఈ విధముగా బహిర్గతం కాలేదు. ఇలా తెలిపారు. చంద్రునికి రమజాన్ మాసంలో (దాని నిర్ణయిత తేదిలలో అనగా 13, 14, 15) మొదటి రాత్రి గ్రహణం పడుతుంది. అదే రమజాన్ మాసంలో సూర్యునికి (దాని నిర్ణయిత తేదిలలో అనగా 27, 28, 29 )మధ్య రోజున గ్రహణం పడుతుంది. అల్లాహ్ తాలా భూమ్యాకాశ్యములను సృష్టించిన నాటి నుండి ఇలాంటి రెండు సంకేతాలు మరెవ్వరి కోసం బహిర్గతం కాలేదు.

అత్యంత వైభవంతమైన ఈ సంకేతాలు హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని ఇమాం మహ్దీ వ మసిహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి శుభప్రదమైన కాలంలో పూర్తి గావించబడ్డాయి. నిజానికి వారు (అ) 1891లో ఇమాం మహ్దీ వ మసీహ్ మౌవూద్ గా ప్రకటన చేశారు. వారు ప్రకటన చేసిన 3 సంవత్సరాల తరువాత అనగా 1894లో రమజాన్ మాసములో చంద్రునికి 13వ రమజాన్ హిజ్రి 1311 అనగా 21 మార్చి1894, బుధవారం రోజున రాత్రి 7 నుండి 9 గంటల మధ్య గ్రహణం పట్టింది. అదే విధముగా సూర్యునికి ఆ రమజాన్ మాసంలోనే 28 రమజాన్ 1311న అనగా 6 ఏప్రిల్ 1894 రోజున ఉదయం 9 నుండి 11 గంటల మధ్య గ్రహణం పట్టింది. ఇలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి భవిష్యవాణి ఎంతో గొప్పగా పూర్తిగావించబడింది. అప్పటికి ఇమాం మహ్దీ హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం గారు మహ్దీ మౌవూద్‌గా కూడ ప్రకటన చేశారు.

ఆ కాలంలో ఈ సంకేతాన్ని చూసి అసంఖ్యాకమైన ప్రజలు ఇమాం మహ్దీ అలైహిస్సలాం గారి బైఅత్ చేశారు. ఆ సంవత్సరం 13వ రమజాన్ రోజున చంద్రునికి గ్రహణం పట్టినప్పుడు, ఖాదియాన్‌లో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు జమాఅత్ సభ్యులు అదే విధముగా ఖాదియాన్‌కు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రజలు సూర్యగ్రహణం కోసం ఎంతో ఆత్రుతగా ఎదురు చూడసాగారు. వారిలో చాలా మంది సూర్యగ్రహణాన్ని వీక్షించడం కోసం ఖాదియాన్‌కు చేరుకున్నారు. 28వ రమజాన్ రోజున వారందరు సూర్యగ్రహణాన్ని వీక్షించి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అఖ్దస్ మిర్జాగులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం సత్యతను మనస్ఫూర్తిగా విశ్వసించారు. విశ్వనాయకులు సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ మహత్యమును కన్నులారా వీక్షించి, ప్రవక్త (స) పవిత్రతపై మనస్ఫూర్తిగా దరూద్ పఠించారు.

అట్టి ఆకాశ సంకేతం బహిర్గతమైన తరువాత ఖాదియాన్‌లో ఎలాంటి పరిస్థితులు నెలకొన్నాయి. వాటిని గూర్చి హజ్రత్ మిర్జా అయ్యూబ్ భేగ్ సాహెబ్ కాలానూర్ మరియు వారి సోదరుల విశ్వాసభరిత సంఘటనను (అస్‌హాబే అహ్మద్ సంపుటి 1, పేజి 80-81) ఇక్కడ చూడవచ్చును.

"రమజాన్ మాసంలో సూర్యచంద్రులకు గ్రహణం పట్టే భవిష్యవాణి దారె ఖుత్ని వంటి అహదీస్‌లో మహ్దీ సంకేతముగా పొందుపర్చబడింది. మార్చి 1894లో ముందుగా రమజాన్ మాసంలో చంద్రునికి గ్రహణం పట్టింది. ఆ మాసంలో సూర్యునికి గ్రహణం పట్టే రోజుల సమీపిస్తున్నప్పుడు ఇద్దరు సోదరులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో పాటు ఈ సంకేతాన్ని వీక్షిస్తూ, సూర్య గ్రహణపు నమాజ్ చదవాలనే సంకల్పంతో గురువారం సాయంత్రం లాహోర్ నుండి బయలుదేరి సుమారు రాత్రి 11 గంటలకు బటాలకు చేరుకున్నారు. మరుసటి రోజు ఉదయమే (అనగా ఏప్రిల్ 6, 1894 శుక్రవారం రోజున ) గ్రహణం పట్టనున్నది. తూపాన్ కొనసాగుతుంది. గాలులు వీస్తున్నాయి, మేఘాలు గర్జిస్తున్నాయి, మెరుపులు మెరుస్తున్నాయి. ఎదురు గాలులు వీస్తున్నందున మట్టి కన్నులలో పడుతుంది. అడుగు తీసి అడుగు వేసే పరిస్థితి లేదు. మెరుపు మెరిసినప్పుడే దారి కనిపించేది. వారికి తోడుగా వారి ప్రాంతీయులైన మౌల్వీ అబ్దుల్ అలా సాహెబ్ గారు కూడ ఉన్నారు. ఏమైన కూడ రాత్రికి ఎట్టి పరిస్థితిలోనైన ఖాదియాన్ చేరుకోవాలని నిశ్చయించు కున్నారు. అందువలన ముగ్గురు మార్గమధ్యలో నిలబడి ఎంతో ఆవేదనతో దుఆ చేశారు. భూమ్యాకాశ్యములపై సర్వాధికారం కల్గిన ఓ అల్లాహ్! మేము నీ నిస్సహాయ దాసులం. నీ మసీహ్‌ను చూడడానికి వెళ్ళుతున్నాము. నీవే మమ్ము కరుణించుము. మా కొరకు మా ప్రయాణంను సులభం చేయుము. ఈ ఎదురు గాలులను మా నుండి దూరం చేయుము. అలా దుఆ యొక్క చివరి పదాలు నోటి నుండి వెలువడు తుండగానే గాలుల దిశ మారిపోయింది. ఎదురు గాలులు ఆగి, వెనకనుండి వీస్తున్నాయి. ప్రయాణం తేలికగా కొనసాగింది. గాలిలో తేలుతూ ప్రయాణం చేసినట్లుగా అనిపించింది. కొద్ది సమయంలోనే నది కాలువ వద్దకు చేరుకున్నాము. ఆ ప్రాంతంలో కొద్ది కొద్దిగా చినుకులు పడుతున్నాయి. కాలువ ప్రక్కన ఒక గుడిసే ఉన్నది. మేము అందులోకి చేరుకున్నాము. నేలపై పడుకున్నాము. కొంత సమయం తరువాత మేల్కొని చూడగా నక్షత్రాలు ఆకాశంలో తళుక్కుమని మెరుస్తున్నాయి. ఆకాశం మొత్తం ప్రశాంతంగా ఉన్నది. మేఘాలు, తూఫాన్‌కు చెందిన ఆనవాళ్ళు ఎక్కడ కనిపించలేదు. ఆ తరువాత మరల ప్రయాణం కొనసాగించాము. సహరి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఇంట్లో చేశాము. ఉదయం హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో కలిసి సూర్యగ్రహణ నమాజ్ చదివాము. ఈ నమాజ్ హజ్రత్ సయ్యద్ ముహమ్మద్ అహ్‌సన్ సాహెబ్ అమ్రోహ్ గారు మస్జిద్ ముబారక్ పైకప్పుపై చదివించారు. మూడు గంటల పాటు ఈ నమాజ్ కొనసాగింది. చాలా మంది అద్దానికి నలుపు రంగు పూసి, దాని ద్వార గ్రహణాన్ని చూసే పనిలో నిమగ్నమై ఉన్నారు. అప్పుడే కొద్దిపాటి గ్రహణ నలుపు అద్దంలో కనిపించగా, సూర్యునికి గ్రహణం పట్టిందని ఒకరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు తెలియజేశారు. ఆ దృశ్యాన్ని హుజూర్ (అ) అద్దం ద్వారా వీక్షించారు.

ఆ సమయంలో హజ్రత్ మౌలాన సయ్యద్ ముహమ్మద్ హుస్సైన్ అమ్రూహ్ గారు ఇంతటి గొప్ప ఆకాశ సత్యనిదర్శంను గూర్చి 28 రమజాన్ రోజునే నాలుగు పేజిలతో కూడిన ఒక ప్రకటటను ప్రచురింపజేశారు. ఆ ప్రకటనలో ముహమ్మదియ్య సమాజానికి శుభకాంక్షలను తెల్పుచూ, వారిని మహ్దీ బైఅత్ చేయమని ఆహ్వానించడం జరిగింది.

ఈ విధముగా అహ్మదీయుల ప్రతి రమజాన్ హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి భవిష్యవాణి సత్యతను గుర్తుచేస్తూ ఉంటుంది. హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని సత్యవంతులైన మహ్దీ అని గుర్తు చేస్తూ ఉంటుంది. ఇందుకు కృతజ్ఞత ఏమిటనగా, రమజాన్‌లో పూర్తి నిబంధతతో, రమజాన్ షరతులన్నింటని పూర్తి చేస్తూ గడపవలెను. దైవారాధనలు మన పోషణ కావలెను. దేవుని ప్రాణుల పట్ల సానుభూతి మన దినచర్య కావలెను. అదే విధముగా మనం హజ్రత్ అఖ్దస్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా గారి ఆదేశాలన్నింటిని శ్రద్ధతో ఆలకిస్తూ, మనస్ఫూర్తిగా ఆచరించు వారము కావలెను.

హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ 31 మార్చి 2023 నాటి జుమా ప్రసంగంలో ఇలా తెలిపారు.

"ఒకవేళ మనం నిజమైన రమజాన్ అనుగ్రహాలను పొందాలనుకున్నచో మనం ఖుర్‌ఆన్ కరీంను పారాయణం చేస్తూ, శ్రద్ధతో అర్థం చేసుకోవడానికి ప్రయత్నించవలెను. మస్జిద్‌లలో ఏర్పాటు చేసిన బోధన తరగతులలో పాల్గొని వాటిని శ్రద్ధగా వినవలెను. ఖుర్‌ఆన్ కరీం యొక్క ప్రాధాన్యత మరియు ఆ గ్రంథపు ఉపకారములు, ఆదర్శప్రాయమైన నిదర్శనాలను గూర్చి పదే పదే వింటూ, చదువుతూ, అర్థం చేసుకోవడానికి తప్పకుండా ప్రయత్నించాలి".

(బదర్ 20 ఏప్రిల్ 2023)

అల్లాహ్ తాలా మనందరికి శుభప్రదమైన రమజాన్ యొక్క అనుగ్రహాలను అసంఖ్యాకముగా అందించుగాకా!. మన ఒడిలను శుభములతో నింపుగాకా!. ఆమీన్.

❀ ❀ ❀

# జుమా ప్రసంగము

**ఒక మహిళ యుద్ధంలో పాల్గొనడానికి తన తీవ్రమైన ఉత్సాహాన్ని మరియు అభిరుచిని వ్యక్తం చేసినట్లు నమోదు చేయబడింది. యుద్ధాల కోసం, మహిళలు కూడా సాధ్యమైనంత వరకు ఏదో ఒక రూపంలో త్యాగాలు చేయకుండా ఉండలేదని ఈ క్రింది విధంగా నమోదు చేయబడింది. ఆర్థిక త్యాగాలు చేయడంలో కూడా వారు ముందంజలో ఉన్నారు. ఇందుకోసం వారు తమ ఆభరణాలను తీసి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వ సల్లంకు సమర్పించారు.**

---

**ఏదేమైనా, 15 - లేదా, కొన్ని కథనాల ప్రకారం, 19 - వేర్వేరు ప్రాంతాలలో ఆగిన తర్వాత, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు సహచరులు తబూక్ ప్రదేశానికి చేరుకున్నారని మరిన్ని వివరాలు చెబుతున్నాయి. ఈ ప్రయాణంలో సైన్యం ఆగిపోయిన ప్రదేశాల యొక్క నిర్దిష్ట వివరాలు నమోదు చేయబడలేదు, కానీ తరువాత, ఆ ప్రదేశాలలో మసీదులు నిర్మించబడ్డాయి మరియు ఆ ప్రదేశాల పేరు పెట్టబడ్డాయి. దీని నుండి, చరిత్రకారులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ప్రదేశాలలో బస చేశారని ఊహించారు.**

---

**ఐలాహ్ ప్రజల కోసం మరియు యుహన్నా బిన్ రూబా కోసం ఈ రక్షణ ఒప్పందాన్ని హజ్రత్ జుహైమ్ బిన్ సాలత్ మరియు హజ్రత్ షురాహ్‌బీల్ బిన్ హసనా రజిలు దైవ ప్రవక్త ఆదేశంతో లిఖించారు.**

---

**దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నుండి బయలుదేరి తిరిగి మదీనాకు రావడానికి రెండు నెలలు లేదా అంతకంటే ఎక్కువ సమయం పట్టింది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి 9వ సం॥ రజబ్ మాసంలో ఈ యుద్ధానికి బయలుదేరి, హిజ్రి 9వ సం॥ రమజాన్ మాసంలో మదీనాకు తిరిగి వచ్చారు.**

**సయ్యిద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 14 నవంబర్ 2025, ( 14 నభువ్వత్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఈ యాత్రలలో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన యాత్రలు మరియు వారి ఆశీర్వాదకరమైన ప్రవర్తన గురించి గత ప్రసంగాలలో ప్రస్తావించబడింది. ఈ విషయంలో, తబూక్ యుద్ధం యొక్క వివరాలు ప్రస్తావించబడ్డాయి. దీని గురించి మరిన్ని వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. ఈ సందర్భంగా, ఒక మహిళ యుద్ధంలో పాల్గొనడానికి తన తీవ్రమైన ఉత్సాహాన్ని మరియు అభిరుచిని వ్యక్తం చేసినట్లు నమోదు చేయబడింది. యుద్ధాల కోసం, మహిళలు కూడా సాధ్యమైనంత వరకు ఏదో ఒక రూపంలో త్యాగాలు చేయకుండా ఉండలేదని ఈ క్రింది విధంగా నమోదు చేయబడింది. ఆర్థిక త్యాగాలు చేయడంలో కూడా వారు ముందంజలో ఉన్నారు. ఇందుకోసం వారు తమ ఆభరణాలను తీసి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వ సల్లంకు సమర్పించారు. (కితాబుల్-మఘాజీ, వాల్యూమ్. 2, పేజీలు. 380-381ఘజ్వా తబూక్, దారుల్ కుతుబుల్ -ఇల్మియా, 2013)

ఇలాగే తమ భావాలను త్యాగం చేయడానికి సంబంధించిన సంఘటనను కూడా మనకు చరిత్ర పుస్తకాలలో కనిపిస్తుంది. ఈ సంఘటనను ప్రస్తావిస్తూ హజ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి ఇలా అన్నారు: "సైన్యం సిరియా వైపు వెళుతున్నందున, మరియు మౌతా యుద్ధం యొక్క దృశ్యాలు ఇంకా వారి ముందు ఉన్నందున, ప్రతి ముస్లిం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ప్రాణాలను కాపాడుకోవాలనే ఆలోచన అన్ని ఇతర ఆలోచనల కంటే ఎక్కువగా ఉంది. మహిళలు కూడా ఈ ప్రమాదాన్ని గ్రహించి, తమ భర్తలు మరియు కుమారులను యుద్ధంలో పాల్గొనమని ప్రోత్సహించారు. ఈ నిజాయితీ మరియు ఉత్సాహాన్ని ఈ క్రింది వాటి ద్వారా అంచనా వేయవచ్చు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన సైన్యంతో మదీనా నుండి బయలుదేరినప్పుడు పని కోసం ఇంటి నుండి బయలుదేరిన ఒక సహచరుడు తిరిగి వచ్చాడు. "కొంత కాలం ఇంటి నుండిరి దూరంగా ఉన్న అతను, తన భార్యను చూసి ఆనందించాలనే ఆలోచనతో తన ఇంట్లోకి ప్రవేశించాడు. అతను తన భార్య ప్రాంగణంలో కూర్చుని ఉండటం చూసి (తన ప్రేమను ప్రదర్శించడానికి) ఆప్యాయంగా ముందుకు సాగాడు. అతను తన భార్య దగ్గరకు వచ్చినప్పుడు, ఆమె అతన్ని రెండు చేతులతో తోసేసింది. ఆ సహచరుడు ఆశ్చర్యంగా తన భార్య ముఖం వైపు చూసి ఇలా అడిగాడు: 'చాలా కాలం తర్వాత కలిశాను, ఈ విధంగా వ్యవహరించడానికి కారణం ఏమిటి?' భార్య ఇలా జవాబిచ్చింది: 'దేవుని ప్రవక్త (స) ప్రమాదకరమైన ప్రదేశం వైపు వెళ్తున్నందుకు నీకు సిగ్గు లేదా మరియు నువ్వు నీ భార్య పట్ల ప్రేమగా ఉండటానికి ధైర్యం చేస్తున్నావు? ముందుగా వెళ్లి నీ బాధ్యతలను నెరవేర్చు, ఆ తర్వాత, మనం అలాంటి విషయాలను చూసుకోవచ్చు.' సహచరుడు వెంటనే ఇంటి నుండి బయలుదేరి, తన గుర్రానికి జీను వేసి, మూడు రోజుల ప్రయాణం తర్వాత దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం)ను కలిశాడు. (దిబాచా తఫ్సీర్-ఉల్-ఖురాన్, అన్వర్-ఉల్-ఉలుమ్, వాల్యూమ్. 20, పేజీలు. 361-362)

హజ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి ఈ సంఘటనను మరొక సందర్భంలో కూడా వివరించారు. మొదటి సారాంశం పవిత్ర ఖురాన్ అధ్యయనానికి పరిచయంలో ప్రస్తావించబడింది మరియు రెండవ ప్రస్తావన ఖుద్దాం-ఉల్-అహ్మదీయా ఇజ్తెమాలో ప్రసంగం సందర్భంగా చేయబడింది. హజ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి ఇలా పేర్కొన్నారు: "ఒకప్పుడు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సహచరుడిని ఏదో పని కోసం ఇంటి నుండి పంపారు. ఆ తర్వాత, తబూక్ యుద్ధం జరిగింది. ఇది చాలా ప్రమాదకరమైన ప్రాంతం. ఆ సమయంలో, రోమన్ సామ్రాజ్యం నేడు యునైటెడ్ స్టేట్స్ మరియు రష్యా వలె శక్తివంతమైనది. అయినప్పటికీ, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక చిన్న సైన్యంతో శక్తివంతమైన సామ్రాజ్యాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. మదీనాలో చాలా తక్కువ మంది ముస్లింలు ఉన్నారు మరియు చుట్టుపక్కల ప్రాంతాలలోని ప్రజలు కూడా ఐక్యంగా లేరు. అయితే, వారు ఐక్యంగా ఉన్నప్పటికీ, రోమ్ చక్రవర్తితో పోలిస్తే వారు అల్పంగా ఉంటారు. అందుకే, అందరూ యుద్ధంలో పాల్గొనాలని దైవ ప్రవక్త (స) ఆదేశించారు. ముస్లిం సైన్యం వెళ్లిపోయిన తర్వాత, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటి నుండి పని కోసం పంపిన ఈ సహచరుడు తిరిగి వచ్చాడు. అతను కొత్తగా వివాహం చేసుకున్న యువకుడు. చాలా కాలం దూరంగా ఉన్న తర్వాత, అతను తన ఇంట్లోకి ప్రవేశించినప్పుడు, తన భార్య ప్రాంగణంలో కూర్చుని ఉండటం చూశాడు. అతను నేరుగా ఆమె వైపు వెళ్లి ఆమెను కౌగిలించుకోవాలనుకున్నాడు, కానీ అతని ప్రేమకు ప్రతిస్పందించడానికి బదులుగా, ఆమె అతని ఛాతీని రెండు చేతులతో గట్టిగా కొట్టి, అతన్ని వెనక్కి నెట్టి ఇలా చెప్పింది: "'అల్లాహ్ ప్రవక్త యుద్ధభూమిలో ఉన్నాడు, మరియు మీరు మీ భార్యపై ప్రేమను చూపించాలని ఆలోచిస్తున్నారా? దేవుని ప్రమాణం!, అల్లాహ్ ప్రవక్తా! ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సురక్షితంగా తిరిగి వచ్చే వరకు, నేను మీ ముఖం వైపు కూడా చూడను!'

"ఆ సహచరుడు వెంటనే ఇల్లు వదిలి ప్రయాణించి, మదీనా నుండి మూడు రోజుల ప్రయాణం దూరంలో ముస్లిం సైన్యాన్ని చెరుకునే వరకు ప్రయాణించాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వయంగా మదీనాకు తిరిగి వచ్చిన తర్వాత మాత్రమే అతను ఇంటికి తిరిగి వచ్చాడు. ప్రమాదం ఉన్న ప్రతి క్షణంలోనూ, సంకోచం లేకుండా తమ ప్రాణాలను పణంగా పెట్టే వ్యక్తులు అలాంటి వారు. "వారు ఇబ్బందిగా భావించే ఏ కష్టమూ లేదా బాధా వారికి ఎప్పుడూ రాలేదు; బదులుగా, సేవ చేయడానికి అవకాశం వచ్చినప్పుడల్లా, వారు సంతోషంగా తమ ప్రాణాలను అర్పించారు." (మజ్లిస్ ఖుద్దాం-ఉల్-అహ్మదీయ మర్కజియ్యా కే సలానా ఇజ్తేమా సే ఖితాబ్, అన్వర్-ఉల్-ఉలుమ్, వాల్యూమ్. 26, పేజీలు. 214-215)

ఏదేమైనా, 15 - లేదా, కొన్ని కథనాల ప్రకారం, 19 - వేర్వేరు ప్రాంతాలలో ఆగిన తర్వాత, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు సహచరులు తబూక్ ప్రదేశానికి చేరుకున్నారని మరిన్ని వివరాలు చెబుతున్నాయి. ఈ ప్రయాణంలో సైన్యం ఆగిపోయిన ప్రదేశాల యొక్క నిర్దిష్ట వివరాలు నమోదు చేయబడలేదు, కానీ తరువాత, ఆ ప్రదేశాలలో మసీదులు నిర్మించబడ్డాయి మరియు ఆ ప్రదేశాల పేరు పెట్టబడ్డాయి. దీని నుండి, చరిత్రకారులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ప్రదేశాలలో బస చేశారని ఊహించారు. ఈ ప్రదేశాల పేర్లు 15 నుండి 22 ప్రదేశాల వరకు పుస్తకాలలో కూడా నమోదు చేయబడ్డాయి.

సిరత్ ఇబ్న్ ఇషాక్ మరియు ఇబ్న్ హిషామ్‌లలో, మసీదులు నిర్మించిన పదిహేడు ప్రదేశాలను ప్రస్తావించారు. ఇవి: జు ఖుషబ్, ఫైఫా', జుల్-మర్వా, రుక్కా', వాదిల్-ఖురా, సయీద్, హిజ్ర్, సద్రి హౌజా, జుల్-జిఫా, షిక్ తారా, అల్-బత్రా', అలా', జాతుల్-ఖిత్మీ, అఖ్జర్, జాతుజ్జిరాబ్, సనియ్యతు మిద్రాన్, తబూక్ (అల్-లు'లు' ఉల్-మక్నున్ సిరత్ ఎన్‌సైక్లోపీడియా, వాల్యూం. 9, దార్ అల్-సలామ్, పేజి. 499)( దాయిరే మా'ఆరిఫ్ సిరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ (స), వాల్యూం. 9, బజ్మ్ ఇక్బాల్, లాహోర్, పేజి. 485) (సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్ సంపుటి 2. భాగం3-4, పేజి 449-450, దారుల్-కుతుబుల్ ఇల్మియా, 2000) (వఫాఉల్ వఫా బి అఖ్బార్ దారుల్-ముస్తఫా, భాగం 3, పేజి 174-176 అల్-మక్తాబతుల్-అస్రియా, 2011)

ఒక కథనంలో, హజ్రత్ ఉక్బా బిన్ అమిర్ రజి ఇలా నివేదించారు: "మేము తబూక్ యాత్రలో అల్లాహ్ ప్రవక్త (స)తో కలిసి బయలుదేరాము. ఒక రాత్రి, అల్లాహ్ ప్రవక్త (స) నిద్రపోయారు. (ప్రయాణం చాలా దూరంగా ఉంది మరియు ప్రయాణం వల్ల అలసట కలిగింది.) సూర్యుడు ఈటె ఎత్తులో ఉదయించినప్పుడు మాత్రమే ప్రవక్త (స) మేల్కొన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు, 'ఓ బిలాల్! మా కోసం మేల్కొని ఉండమని నేను మీకు చెప్పలేదా (ఫజర్ నమాజ్ కోసం వేచి ఉండి మమ్మల్ని మేల్కొల్పడానికి)?' హజ్రత్ బిలాల్ రజి ఇలా అన్నారు, 'ఓ అల్లాహ్ ప్రవక్తా!, నిద్ర మిమ్మల్ని పట్టుకున్నట్లే నన్ను కూడా పట్టుకుంది. (నాకు కూడా నిద్ర పట్టింది.)" కథకుడు ఇలా తెలిపాడు, "అల్లాహ్ ప్రవక్త (స) సైన్యాన్ని తమ ప్రయాణాన్ని తిరిగి ప్రారంభించమని ఆదేశించారు. కొంత దూరం ప్రయాణించిన తర్వాత, ప్రవక్త (స) గుర్రాన్ని దిగి, సున్నత్ ప్రార్థనలు చేసి, ఆపై ఫజర్ నమాజ్ సహచరులకు చదివించారు. ఆ తరువాత, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరుసటి రోజు ఉదయం వరకు పగలు మరియు రాత్రి ప్రయాణం కొనసాగించారు. ప్రవక్త (స) తబూక్ చేరుకున్నారు. అయితే అది నిజం కాదు. స్పష్టంగా వ్రాయబడినందున, సహజంగానే, ఈ కాలంలో ప్రార్థనలు వాటి వాటి సమయాల్లో చేసి ఉండవచ్చును. ఆ విషయాన్ని గూర్చి వ్రాసి ఉండక పోవచ్చును. "తబూక్ చేరుకున్న తరువాత, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన సహచరులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రవక్త (స)అల్లాహ్ ను స్తుతించి, స్మరించుకుంటూ, ఇలా అన్నారు."'ఓ ప్రజలారా, సత్యమైన వాక్కు అల్లాహ్ గ్రంథం, మరియు బలమైన బంధం ధర్మబద్ధమైన బంధం. అత్యుత్తమ మతం అబ్రహం మతం, మరియు అత్యుత్తమ మార్గదర్శకత్వం ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మార్గదర్శకత్వం. అత్యంత ఉన్నతమైన విషయం అల్లాహ్ జ్ఞాపకం. అత్యుత్తమ కథనము ఈ ఖురాన్. దృఢ సంకల్పంతో చేసే పనులు ఉత్తమమైనవి. చెడు వ్యవహారాలు హానికరమైన ఆవిష్కరణలు. ఉత్తమ మార్గదర్శకత్వం ప్రవక్తల మార్గదర్శకత్వం. మరణం యొక్క అత్యంత అద్భుతమైన రూపం అమరవీరుల త్యాగం. మార్గదర్శకత్వం తర్వాత, గొప్ప అంధత్వం తప్పుదారి పట్టించడం. ఉత్తమ కార్యాలు ప్రయోజనకరమైనవి. ఉత్తమ మార్గదర్శకత్వం అనుసరించేది. అత్యంత చెడు, అంధత్వం హృదయం యొక్క అంధత్వం (కన్నులు కాదు, కానీ అల్లాహ్ మాటలను అర్థం చేసుకోలేనప్పుడు హృదయం అంధత్వం చెందడం)." మరల ప్రవక్త (స) ఇలా అన్నారు: "'పై చేయి క్రింది చేయి కంటే మంచిది. నిర్లక్ష్యంగా ఉండే సమృద్ధి కంటే తగినంత కొంచెం మంచిది. మరణ సమయంలో క్షమాపణ చెప్పడం అత్యంత చెడు క్షమాపణ. అత్యంత చెడు అవమానం పునరుత్థాన దినాన జరుదే అవమానం. కొంతమంది శుక్రవారం ప్రార్థనకు చాలా ఆలస్యంగా వస్తారు, మరికొందరు అల్లాహ్‌ను అప్పుడప్పుడు మాత్రమే గుర్తుంచు కుంటారు. అతి పెద్ద పాపాలలో అబద్ధం చెప్పే నాలుక ఒకటి. హృదయ సంపద అత్యంత చెడ్డది.' (అర్థం: అడపాదడపా ప్రార్థన చేసేవారిని లేదా ఆలస్యంగా వచ్చేవారిని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆమోదించలేదు - ఇది చాలా చెడ్డ అలవాటు అని వారు (స) అన్నారు.) "మరల వారు ఇలా కొనసాగించారు: "'అడపా దడపా ప్రార్థన చేసే వారికి అబద్ధం చెప్పే నాలుక గొప్పది. హృదయ సంపద అత్యంత గొప్పది. ధర్మం ఉత్తమం. జ్ఞానం యొక్క అత్యున్నత స్థానం అల్లాహ్ పట్ల భయం. హృదయాలలో నిశ్చయతను నింపేది ఉత్తమ పదం. సందేహం అవిశ్వాసంలో భాగం. చనిపోయిన వారి కోసం విలపించడం అజ్ఞానం యొక్క చర్య. ద్రోహం నరక అగ్ని యొక్క నిప్పుకణిక. దుష్ట కవిత్వం దెయ్యం నుండి ప్రేరణ పొందింది. మద్యం అన్ని పాపాలను కలిగి ఉంటుంది. స్త్రీలు సాతాను ఉచ్చులుగా మారవచ్చు. యవ్వనంలో కొంత భాగం పిచ్చి ఉంటుంది. వడ్డీ ద్వారా సంపాదించే సంపాదన అత్యంత చెడు సంపాదన. అనాథ ఆస్తిని మ్రింగివేయడం అత్యంత చెడు ఆహారం. ఇతరుల నుండి గుణపాఠం నేర్చుకునే వాడు ధన్యుడు. దుష్టుడు తన తల్లి గర్భం నుండే దుష్టత్వంను అలవర్చుకున్నవాడు. "మీలో ప్రతి ఒక్కరూ చివరికి నాలుగు మూరల భూమిని చేరుకుంటారు" - అంటే ప్రతి వ్యక్తి చివరికి చనిపోయి సమాధిలోకి ప్రవేశించాలి. 'విషయాలు పరలోకంపై ఆధారపడి ఉంటాయి మరియు చర్యలు వాటి ముగింపు ద్వారా నిర్ణయించబడతాయి. అబద్ధాలకోరులు చెడు కథకులు . రాబోయే ప్రతిదీ దగ్గరగా ఉంది. విశ్వాసిని దుర్వినియోగం చేయడం తప్పు. విశ్వాసితో పోరాడటం అవిశ్వాసం. విశ్వాసిని అపహాస్యం చేయడం అల్లాహ్ పట్ల అవిధేయత. అతని సంపద యొక్క పవిత్రత అతని రక్తం యొక్క పవిత్రత లాంటిది. అల్లాహ్ పై తప్పుగా ప్రమాణం చేసేవాడు ఆయనను తిరస్కరించినట్లే. ఎవరైతే ఆయన నుండి క్షమాపణ కోరుతారో, ఆయన అతన్ని క్షమించును. ఎవరైతే తన సోదరుడిని క్షమించుతాడో, అల్లాహ్ అతన్ని క్షమించును. ఎవరైతే తన కోపాన్ని అణచుకుంటారో, అల్లాహ్ అతనికి ప్రతిఫలం ఇస్తాడు. పరీక్షలో ఎవరు ఓపికగా ఉంటారో, అల్లాహ్ అతనికి దాని ప్రతిఫలం ఇస్తాడు. ఎవరైతే కీర్తిని కోరుకుంటారో, అల్లాహ్ అతనికి దానిని ఇస్తాడు. ఎవరైతే ఓపికగా ఉంటారో, అల్లాహ్ అతని ప్రతిఫలాన్ని రెట్టింపు చేస్తాడు. మరియు అల్లాహ్‌కు అవిధేయత చూపితే, అల్లాహ్ అతన్ని శిక్షిస్తాడు." మరల వారు (స) ఇలా అన్నారు: "ఓ అల్లాహ్!, నన్ను మరియు నా సమాజీకులను క్షమించు. ఓ అల్లాహ్!, నన్ను మరియు నా సమాజీకులను క్షమించు. ఓ అల్లాహ్!, నన్ను మరియు నా సమాజాన్ని క్షమించు. ప్రవక్త (స) దీనిని మూడుసార్లు పునరావృతం చేశారు. మరల ఇలా అన్నారు. 'నేను నా కోసం మరియు మీ అందరి కోసం అల్లాహ్ నుండి క్షమాపణ కోరుతున్నాను."

(అల్-బిదాయతు వన్నిహాయతు లి ఇబ్నే కసీర్ వాల్యూమ్. 5, పేజీలు 14-15; జికర్ కుతుబుతు అలైహిస్సలాం ఇలా తబూక్ ఇలా నఖ్‌లతు హునాక , దారుల్-కుతుబుల్ -ఇల్మియా, బీరుట్, 2001)( కితాబ్ అల్-మఘాజీ, వాల్యూమ్. 3, పేజీలు 1015-1016, ఆలిముల్ కుతుబ్, 1984) (సుబులుల్-హుదా వర్రిషాద్, వాల్యూమ్. 5, పేజీలు 451, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, 1993)

తబూక్ ప్రయాణంలో, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, సహచరులకు కూడా సలహా ఇచ్చారు. తబూక్ ప్రయాణంలో, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహచరులకు వ్యక్తిగతంగా, సమిష్టిగా అనేక సందర్భాలలో సలహా ఇచ్చారు, వాటిలో కొన్నింటిని ఈ క్రింది విధంగా ప్రస్తావించారు.

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రి రజి ఇలా ఉల్లేఖించారు, "తబూక్ జరిగిన సంవత్సరంలో, ప్రవక్త (స) తమ సవారిని ఆనుకుని కూర్చున్నారు. ఆపై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. వారు (స) ఇలా అన్నారు, 'నేను మీకు ప్రజలలో ఉత్తములు మరియు చెడ్డవారి గురించి చెప్పనా? ఖచ్చితంగా, ప్రజలలో ఉత్తమ వ్యక్తి - తన గుర్రం లేదా ఒంటెపై లేదా కాలినడకన స్వారీ చేస్తూ - మరణం వచ్చే వరకు అల్లాహ్ మార్గంలో పోరాడేవాడు. మరియు ఖచ్చితంగా, ప్రజలలో అత్యంత చెడ్డ వ్యక్తి, అల్లాహ్ గ్రంథాన్ని చదివే పాపత్ముడు, అనగా తన అజ్ఞానాన్ని విడిచిపెట్టి, దానిలోని ఏ మాటలను కూడ పాటించడానికి సిద్ధముగా లేనివాడు." (సునన్ నిసాయ్, కితాబుల్-జిహాద్, హదీస్ 3108) ఈ రోజుల్లో పవిత్ర ఖురాన్ చదివామని చెప్పుకునే వారు చాలా మంది ఉంటారు. కాని ఆచరించువారు ఉండరు.

హజ్రత్ ఇబ్న్ అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు. "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ సమయంలో సహచరులను ఉద్దేశించి ఇలా అన్నారు, 'ప్రజలలో, తన గుర్రంపై ఎక్కి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మార్గంలో జిహాద్ చేసే మరియు ప్రజల చెడు నుండి సురక్షితంగా ఉండే వ్యక్తి అసమానుడు. మరియు సాటిలేని రెండవ వ్యక్తి, తన దాతృత్వం మరియు విశాల హృదయంలో ఆదర్శప్రాయంగా ఉండేవాడు, మరియు తన అతిథికి ఆతిథ్యం ఇచ్చేవాడు మరియు గౌరవించేవాడు మరియు అతిథికి వారి హక్కును ఇచ్చేవాడు." (ముసన్నిద్ అల్-ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్, వాల్యూమ్. 1, ముసన్నిద్ అబ్దుల్లా బిన్ అబ్బాస్, హదీస్ 1987, పేజీ. 602. ఆలీమ్-ఉల్-కుతుబ్, బీరుట్, లెబనాన్, 1998)

ఈ సందర్భంగా, హెరాకిలియస్‌ను ఇస్లాంకు ఆహ్వానిస్తూ రాసిన లేఖ కూడా ప్రస్తావించబడింది. ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వ సల్లం తబూక్ చేరుకున్నప్పుడు, హెరాకిలియస్, అంటే రోమన్ సామ్రాజ్యం యొక్క చక్రవర్తి (హెరాక్లియస్ అతని పేరు), ఆ సమయంలో హిమ్స్‌లో ఉన్నాడు. "నా లేఖను ఖైసర్ వద్దకు తీసుకెళ్లే వ్యక్తికి స్వర్గం హామీ ఇవ్వబడుతుంది" అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అన్నారు. ఒక వ్యక్తి ఇలా అన్నాడు, "అతను ఆ లేఖను అంగీకరించకపోయినా?" ప్రవక్త (స) ఇలా అన్నారు. "అయితే, వెళ్లి దానిని అందజేయు." కాబట్టి ఆ వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం లేఖను తీసుకొని వెళ్లి హెరాకిలియస్‌కు ఇచ్చాడు. హెరాకిలియస్ దానిని చదివి, "మీ ప్రవక్త వద్దకు తిరిగి వెళ్లి నేను అతని అనుచరుడిని అని చెప్పు, కానీ నేను నా రాజ్యాన్ని వదులుకోవాలనుకోవడం లేదు." హెరాకిలియస్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సమర్పించడానికి కొన్ని దీనార్లను కూడా పంపాడు. ఆ వ్యక్తి తిరిగి వచ్చి దానిని గురించి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేశాడు, దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, "అతను అబద్ధం చెప్పాడు" అని అన్నారు. అంటే అతను నిజం మాట్లాడలేదు మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ దీనార్లను ప్రజలకు పంచారు. (సుబులుల్-హుదా వర్రిషాద్, వాల్యూమ్. 5, పేజి 457, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, 1993)

ఈ లేఖను హజ్రత్ దిహ్యా హెరాకిలియస్ వద్దకు తీసుకెళ్లారు. ఇది హిజ్రి 6వ సంవత్సరం చివరిలో హజ్రత్ దిహ్యా రజి ద్వారా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పంపిన మరో లేఖతో పాటు, హిజ్రి 7వ సంవత్సరం ముహర్రంలో హెరాకిలియస్‌కు అందింది. (షరహ్ అల్లామా జర్కానీ 'అలల్-మవాహిబ్ అలదున్నియ్యా, వాల్యూమ్4, పేజీ 94, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, 1996)

ఇమామ్ ఇబ్న్ హజర్ – ఈ యుద్ధాలను వివరించే జీవిత చరిత్రలు మరియు పుస్తకాలలోని కథనాలను ప్రస్తావిస్తూ – దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్‌లో ఉన్నప్పుడు, ఖైసర్ మరియు ఇతరులకు రెండవసారి లేఖలు రాశారనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. (ఫతఉల్–బారి, వాల్యూమ్. 8, పేజి 161, ఖాదిమి కుతుబ్ ఖానా)

1941లో పుస్తక రూపంలో ప్రచురించబడిన ఈ లేఖల నుండి కూడా అతని అభిప్రాయం నిజమని నిర్ధారణకు వస్తుంది. లేఖల సేకరణ, ఈ పుస్తకం పేరును సూచిస్తుంది, మజ్మూఆ అల్–వసా'యిక్ –సియాసియ్యతి లిల్–అహ్ది–నబవియ్య వల్–ఖిలాఫతు ర్రాషిదా. దీని రచయిత డాక్టర్ హమీదుల్లా. ఇందులో, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలం నుండి సరైన మార్గదర్శకత్వం వహించిన ఖలీఫా యుగం వరకు చారిత్రక మరియు రాజకీయ పత్రాలు ప్రస్తావించబడ్డాయి. ఈ పుస్తకం మొదట 1941లో ఈజిప్టులో ప్రచురించబడింది. అయినప్పటికీ, ఇది ఆ పుస్తకానికి చెందిన ఒక ఆధారం. మరియు దాని ప్రకారం, రోమన్ చక్రవర్తికి రెండు లేఖలు పంపబడ్డాయి. మొదటి లేఖలో, అతను తన పౌరులు ఇస్లాంను అంగీకరించడంలో అడ్డంకిగా మారకూడదని, లేకుంటే అతని పౌరుల పాపాల భారం కూడా అతనిపై పడుతుందని పేర్కొనడం జరిగింది. ఈ లేఖ హిజ్రి 6వ సం॥ చివరిలో దిహ్యా కల్బీ ద్వారా ఖైసర్‌కు పంపబడింది, రెండవ లేఖలో "ఇస్లాంను అంగీకరించండి, లేకపోతే మీరు నిరాకరిస్తే, జిజియాను అందించాలి" అని వ్రాయబడింది. దైవ ప్రవక్త (స) ఈ లేఖను కూడ హజ్రత్ దిహ్యా రజి ద్వారా తబూక్ యుద్ధం సమయంలో ఖైసర్‌కు పంపారు.

(మజ్మూఅల్–వసాయిఖ్ అల్–సియాసియహ్ లిల్–'అహ్దినబావి వల్–ఖిలాఫతు ర్రాషిదా, వాల్యూం.1, పేజీలు.107–110;దార్–ఉల్–నఫైస్, 1987) (రసూలే అక్రం (స) కీ సియాసి జిందగీ, రచయిత ముహమ్మద్ హమీదుల్లాహ్ పేజి 158,166, దారుల్ ఇషాఅత్ కరాచి 2003)

చరిత్రలో, ఐలాహ్ ప్రజలతో ఒప్పందాలను గూర్చి ప్రస్తావించబడ్డాయి. దీని గురించి వివరంగా ఉంది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ చేరుకు న్నప్పుడు, చుట్టు పక్కల ప్రాంతాల క్రైస్తవ పాలకులు భయపడిపోయారు, మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారిలో ఎంత భయాన్ని కలిగించాడంటే, కొంతకాలం క్రితం ముస్లింలపై కుట్రలు పన్నుతున్న వారు ఇప్పుడు వారి మనుగడ గురించి ఆందోళన చెందసాగారు మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోవడం మరియు శాంతిని కోరడం ప్రారంభించారు. వారిలో మొదటగా హాజరైన వ్యక్తి ఐలాహ్ పాలకుడు. ఐలాహ్ అనేది సిరియా సమీపంలో ఎర్ర సముద్రం తీరంలో ఉన్న ఒక చిన్న నగరం. ఇది హిజాజ్ చివరి సరిహద్దు మరియు సిరియా ప్రారంభంలో ఉంది. తబూక్‌లో బస చేసిన సమయంలో, ఐలాహ్ పాలకుడు యుహన్నా బిన్ రూబా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమక్షంలో స్వయముగా హాజరైనాడు. అతనితో పాటు సిరియా ప్రజలు, యెమెన్ ప్రజలు, ఎర్రసముద్ర ప్రజలు మరియు జర్బా మరియు అజురుహ్ ప్రజలు వచ్చారు. వారందరు శాంతి ఒప్పందాల కోసం అభ్యర్థించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి కోసం రక్షణ ఒప్పందం రాశారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా రాశారు, "అపారదయామయుడు, పరమ కారుణ్య మూర్తి అయిన అల్లాహ్ పేరుతో. ఇది అల్లాహ్ తరపున, ఆయన ప్రవక్త మరియు సందేశహరుడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తరపున, యుహన్నా బిన్ రూబా కోసం మరియు ఐలాహ్ ప్రజలకు, సముద్రంలో ప్రయాణించే వారి పడవలకు మరియు భూమిపై ప్రయాణించే వారి యాత్రికుల కోసం ఒక రక్షణ ఒప్పందం. వారికి అల్లాహ్ నుండి మరియు అల్లాహ్ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి పూర్తి భద్రత లభిస్తుంది. ఈ విధంగా, సిరియా ప్రజలకు, యెమెన్ ప్రజలకు మరియు ఎర్ర సముద్ర ప్రజలకు కూడా పూర్తి భద్రత లభిస్తుంది. ఎవరైనా ఏదైనా ఉల్లంఘనకు పాల్పడితే, అతని ఆస్తిని స్వాధీనం చేసుకోవడానికి అనుమతి ఉంటుంది. అటువంటి వ్యక్తి (తిరుగుబాటు చేసే వ్యక్తి అని అర్థం) ఆస్తిని ఎవరు తీసుకుంటారో, అది అతనికి చట్టబద్ధమైనది. ఏ నీటి బుగ్గ లేదా బావి నీటిని ఉపయోగించకుండా ఎవరూ ఆపబడరు, లేదా సముద్రం లేదా భూమి యొక్క ఏ మార్గం నుండి వారిని నిరోధించబడరు. "

(తబ్కాతుల్ కుబ్రా, లిఇబ్న్ సాద్, వాల్యూం.1, పేజీ 221, జికర్ బసతు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అర్‌సిలా బిమక్తబతు ఇలల్ ములూక్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్1990) (దాయిరే మా'ఆరిఫ్ సిరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్(స), వాల్యూం. 9, పేజి 542–543 బజ్మ్ ఇక్బాల్, లాహోర్, 2022)(ఫుర్హాంగ్–ఎ–సిరత్, జవార్ అకాడమీ పబ్లికేషన్స్ కరాచీ, 2003, పేజి 50)

ఐలాహ్ ప్రజల కోసం మరియు యుహన్నా బిన్ రూబా కోసం ఈ రక్షణ ఒప్పందాన్ని హజ్రత్ జుహైమ్ బిన్ సాలత్ మరియు హజ్రత్ షరహ్‌బీల్ బిన్ హసనా రజిలు దైవ ప్రవక్త ఆదేశంతో లిఖించారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా, లి ఇబ్నే సఅద్, సంపుటి 1, పేజి 221, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, 1990)

యుహన్నా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఒక తెల్లటి కంచర గాడిదను బహుమతిగా ఇచ్చాడు మరియు ప్రవక్త (స) ధరించడానికి ఒక వస్త్రాన్ని బహుకరించాడు. (సహీ–బుఖారీ, కితాబుల్–జకాత్, హదీస్ 1481)

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యుహన్నకు యెమెన్ వస్త్రంతో సత్కరించారు. ఆపై హజ్రత్ బిలాల్ రజితో కలిసి ఉండమని ఆదేశించారు. (షరఅ–అల్లామాజర్కానీ 'అలల్–మవాహిబ్ అలదున్నియ్యా, వాల్యూమ్. 4, పేజి 91దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరుట్, 1996)

మరల మక్నా ప్రజలతో కూడ శాంతి ఒప్పందం కుదిరింది. మక్నా ప్రజలు యూదమతస్థులు. వారి ప్రాంతం సముద్ర తీరానికి సమీపంలో, ఐలాహ్‌కు దగ్గరగా ఉంది. (ఫుర్హాంగ్–ఎ–సిరత్, జవార్ అకాడమీ పబ్లికేషన్స్ కరాచీ, 2003, పేజి 283) (సుబులుల్ హుదా వర్రిషాద్, వాల్యూం. 5, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరూట్, 1993, పేజ 494)

వారు కూడా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. దైవ ప్రవక్త (స) వారికి భద్రతా వ్రాతపూర్వక ఒడంబడికను అందించారు:

**అన్నహుం ఆమినూన బిఅమానిల్లాహి వ అమాని ముహమ్మదిన్ వ అన్న అలైహిం రుబ్అ ఘుజూలిహిం వ రుబ్‌హ సిమారిహిం.**

అనగా "వారు అల్లాహ్ మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం రక్షణలో ఉన్నారు, మరియు వారు తమ నూలు మరియు నేసిన వస్త్రంలో నాల్గవ వంతు మరియు వారి పండ్లలో నాలుగింట ఒక వంతు జిజియాగా చెల్లించవలసి ఉంటుంది." (అత్తబ్కాతుల్ కుబ్రా, లిఇబ్న్ సాద్, వాల్యూమ్ 1, పేజీ. 221, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, 1990)

అదే విధంగా, జర్బా మరియు అజ్‌రుహ్ ప్రజలకు కూడా రక్షణ పూర్వక ఒప్పందం వ్రాసి ఇవ్వడం జరిగింది. ఇవి సిరియా ప్రాంతంలోని బాల్కా జిల్లాలోని రెండు పట్టణాలు, ఒకదాని కొకటి చాలా దగ్గరగా ఉన్నాయి – కేవలం మూడు మైళ్ల దూరంలో ఉన్నాయి. మరొక కథనం ప్రకారం, ఒక మైలు కంటే తక్కువ దూరంలో కూడాఉన్నట్లు గలదు. (ముఅజముల్–బుల్దాన్, వాల్యూం.1, పేజి157, దారుల్ కుతుబుల్ ఇల్మియా) (షరఅ అల్లామా జర్కానీ 'అలల్–మవాహిబ్ అలదున్నియ్యా, వాల్యూం 4, పేజి91, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరూట్, 1916)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జర్బా మరియు అజ్‌రుహ్ ప్రజలకు వ్రాతపూర్వక ఒడంబడికను వ్రాసి ఇచ్చారు, ఇది ఇలా ఉంది:

**"హాజ కితాబున్ మ్మిన్ ముహమ్మదిన్ న్నబియ్యి లి అహ్‌లి జర్‌బాఅ వ అజ్‌రుహ అన్నహుం ఆమినూన బిఅమానిల్లాహి వ అమాని ముహమ్మదిన్ వ అన్న అలైహిం మిఅత దీనారిన్ ఫీ కుల్లి రజబిన్ వాఫియతన్ తయ్యిబతన్ వల్లాహు కఫీలున్ అలైహిం".**

"ఇది అల్లాహ్ ప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి జర్బా మరియు అజ్‌రుహ్ ప్రజలకు రాసిన ఉత్తరం. వారు అల్లాహ్ మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం రక్షణలో ఉన్నారు. ప్రతి సంవత్సరం రజబ్ నెలలో జిజియాగా వంద దీనార్ల స్వచ్ఛమైన బంగారం చెల్లించాల్సిన బాధ్యత వారిపై ఉంది. అల్లాహ్‌యే వారికి హామీ ఇచ్చేవాడు." (అత్తబ్కాతుల్ కుబ్రా, వాల్యూమ్. 1, పేజి 221, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, 1990)

తబూక్ యుద్ధ క్రమంలో హజ్రత్ ఖలీద్ బిన్ వలీద్ చేసిన దండయాత్ర గురించి కూడా ప్రస్తావించబడింది, ఇది ఉకైదిర్ బిన్ అబ్దుల్–మాలిక్ పై జరిగింది. దైవ ప్రవక్త (స) రజబ్ హిజ్రి 9వ సం॥ లో తబూక్ లో ఉన్న సమయంలో హజ్రత్ ఖలీద్ బిన్ వలీద్‌ను నాలుగు వందల ఇరవై మంది అశ్విక దళంతో దుమాత్ అల్–జందల్‌లో నివసించిన ఉకైదిర్ బిన్ అబ్దుల్–మాలిక్ వైపు పంపించారు. దుమాత్ అల్–జందల్ అనేది సిరియా మరియు మదీనా మధ్య ఉన్న ఒక కోటలాంటి పట్టణం, ఇది మదీనా నుండి దాదాపు 15 నుండి 16 రోజుల ప్రయాణంలో ఉంది. (ఫుర్హాంగ్–ఎ–సిరత్, జావర్ అకాడమీ పబ్లికేషన్స్ కరాచీ, 2003, పేజి 123)

మరియు తబూక్ నుండి దాదాపు 400 కిలోమీటర్ల దూరంలో ఉంది. (అల్–లు'లు'ఉల్–మక్నున్ సిరాత్ ఎన్సైక్లోపీడియా, వాల్యూమ్. 9, దారుస్సలాం, పేజీ. 526)

ఉకైదిర్ బాను కిందా తెగకు చెందినవాడు మరియు ఆ ప్రాంత పాలకుడు. అతను ఒక క్రైస్తవుడు. (అత్తబ్కాతుల్ కుబ్రా, వాల్యూమ్. 2, దార్ అల్–కోటోబ్ అల్–ఇల్మియా, బీరుట్, 1990, పేజీలు. 125–126)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లం హజ్రత్ ఖలీద్ రజితో ఇలా అన్నారు: "రాత్రిపూట అతను అడవి పశువులను వేటాడేందుకు వెళ్ళినప్పుడు మీరు అతన్ని చూస్తారు. మీరు అతన్ని ఆ స్థితిలో చూసినప్పుడు, అతన్ని పట్టుకోండి." అంటే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఉకైదిర్ ఆ స్థితిలో కనిపిస్తాడని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ దర్శనాన్ని చూపించాడు మరియు ఆ క్షణం వచ్చినప్పుడు అతన్ని పట్టుకోవాలని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు. మరల ఇలా తెలిపారు. "సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మీకు దుమతుల్–జందల్ పై విజయం ప్రసాదిస్తాడు. మీరు అతనిని ఉకాదిర్ ఓడించినప్పుడు, అతన్ని చంపకండి; అతన్ని నా దగ్గరకు తీసుకురండి. కానీ అతను

ప్రతి ఘటించి పోరాడితే, మీరు అతన్ని చంపవచ్చు." హజ్రత్ ఖలీద్ బయలుదేరుటను గురించి వ్రాయబడింది, వారు రజి ఆ దిశగా బయలుదేరాడు. వారు రజి కోట దగ్గరకు చేరుకోగా, ఉకైదిర్ వారికి కనిపించాడు. అది ప్రకాశవంతమైన వెన్నెల రాత్రి. ఉకైదిర్ తన భార్య రిబాబ్ బింత్ ఉనైఫ్ కిందియ్యాతో కలిసి తన రాజభవనం పైకప్పుపై ఉన్నాడు, అకస్మాత్తుగా ఒక అడవి ఆవు దగ్గరకు వచ్చి కోట ద్వారం కొడుతోంది. ఉకైదిర్ భార్య అతనితో, "మీరు ఇంతకు ముందు ఎప్పుడైనా ఇలాంటి అనగా ఒక ఆవు అరణ్యం నుండి వచ్చి తన కొమ్ములతో రాజభవన ద్వారంను కొడుతున్న దృశ్యాన్ని చూశారా?" అని అడిగింది. అందుకు ఉకైదిర్ "అల్లాహ్ ప్రమాణం! నేను ఎప్పుడూ ఇలాంటి దృశ్యంను చూడలేదు!" అని బదులిచ్చాడు. ఆమె, "ఎవరు దానిని వదిలిపెట్టగలరు?" అని అడిగింది. అందుకు అతను, "ఎవరూ వదులుకోరు అని సమాధానం ఇచ్చి, ఆపై రాజు, "నేను ఇప్పుడే వెళ్లి దానిని వేటాడతాను" అని అన్నాడు. కాబట్టి అతను దిగి తన గుర్రానికి జీను వేయమని ఆజ్ఞాపించాడు. అతని ఇంటి నుండి ఒక గుంపు కూడా అతనితో పాటు బయలుదేరింది - వారిలో అతని సోదరుడు హసన్ కూడా ఉన్నాడు. వారందరూ కలిసి అడవి ఆవును వెనుకాడకుండా వెంబడిస్తూ బయలుదేరారు. అకస్మాత్తుగా, వ్యతిరేక దిశ నుండి, హజ్రత్ ఖలీద్ అశ్వికదళం కనిపించింది. వారు చుట్టుముట్టి వారిని పట్టుకున్నారు. ఉకైదిర్‌ను ఖైదీగా తీసుకున్నారు, కానీ హసన్ బంధించడానికి నిరాకరించి ప్రతిఘటించారు. ఘర్షణ జరిగింది, మరియు అతను చంపబడ్డాడు. (సుబులుల్-హుదా వర్రిషాద్, వాల్యూమ్. 6, పేజి 220-221,దారుల్-కుతుబుల్ ఇల్మియా, బీరుట్, 1993)

చంపబడిన హసన్ తలపై దిబాజ్ వస్త్రాన్ని అనగా బంగారు దారాలతో అల్లిన మందపాటి పట్టు వస్త్రంను ధరించాడు. హజ్రత్ ఖలీద్ ఈ వస్త్రాన్ని దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) కు బహుమతిగా పంపాడు, ఆపై అతను ఉకైదిర్‌ను బంధించి తీసుకువెళ్లాడు. (తారిఖుత్త్రిబ్రీ, వాల్యూమ్. 2, పేజి 185, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, 1987)

ఈ ఘటనకు చెందిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఉకైదిర్ పట్టుబడి అతని సోదరుడు హసన్ చంపబడిన తర్వాత, హజ్రత్ ఖలీద్ రజి ఉకైదిర్‌తో ఇలా అన్నాడు, "నేను నిన్ను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు హాజరు పరచాలనే షరతుపై నేను నీకు రక్షణ ఇస్తాను, ఫలితముగా నీవు దూమతుల్ జందల్‌పై మాకు విజయాన్ని చేకూర్చుము' అందుకు ఉకైదిర్, "అవును" అని అన్నాడు.ఆ విధంగా, హజ్రత్ ఖలీద్ రజి కోట దగ్గరకు వచ్చే వరకు అతన్ని తనతో తీసుకెళ్లాడు. అప్పుడు ఉకైదిర్ తన కుటుంబ సభ్యులను గేటు తెరవమని పిలిచాడు.వారు దానిని తెరవాలను కున్నప్పుడు, ఉకైదిర్ సోదరుడు ముజాద్ నిరాకరించాడు, ఉకైదిర్ చేతులపై సంకెళ్ళు చూశామని చెప్పాడు. ఉకైదిర్ హజ్రత్ ఖలీద్ తో ఇలా అన్నాడు: "చూడు, వారు నన్ను బంధించిన సంకెళ్లను చూసి ద్వారం తెరవడం లేదు. నన్ను విడుదల చేయు, మరియు నా కుటుంబం విషయంలో మీరు నాతో శాంతి ఒప్పందం చేసుకుంటే, నేను మీ కోసం కోటను తెరుస్తానని సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పైనా, గౌరవం మరియు నమ్మకంతో ప్రమాణం చేస్తున్నాను." హజ్రత్ ఖలీద్, "నేను మీతో శాంతి ఒప్పందం చేసుకుంటాను" అని బదులిచ్చారు. అప్పుడు ఉకైదిర్, "మీరు కోరుకుంటే, నేను మిమ్మల్ని మధ్యవర్తిగా చేస్తాను, లేదా మీరు కోరుకుంటే, నన్ను మధ్యవర్తిగా చేయండి." అని అన్నాడు. హజ్రత్ ఖలీద్, "మీరు అందించేదానిని మేము మీ నుండి అంగీకరిస్తాము" అని అన్నాడు. అప్పుడు హజ్రత్ ఖలీద్ రజి అతన్ని విడుదల చేశాడు. ఉకైదిర్ కోట ద్వారం తెరిచాడు మరియు అతని సోదరుడు ముజాద్ కూడా పట్టుబడ్డాడు. శాంతి ఒడంబడిక నిబంధనలలో అంగీకరించబడిన అన్ని వస్తువులు పొందబడ్డాయి.

(సుబులుల్ హుదా వర్రిషాద్, వాల్యూమ్. 6, పేజి 221, )

ఈ యుద్ధంలో, ముస్లింలు రెండు వేల ఒంటెలు, ఎనిమిది వందల బానిసలు, నాలుగు వందల కవచాలు మరియు నాలుగు వందల ఈటెలను సంపాదించారు. యుద్ధ సంపదలో ఐదవ వంతు అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స) కోసం పక్కన పెట్టారు మరియు మిగిలిన సంపదను యుద్ధంలో పాల్గొన్న సైనికులకు పంపిణీ చేయబడింది.

తరువాత ఉకైదిర్ మరియు అతని సోదరుడిని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు హాజరుపరిచినట్లు కూడా నమోదు చేయబడింది. హజ్రత్ జాబిర్ రజి ఇలా వివరిస్తున్నారు: "హజ్రత్ ఖలీద్ రజి ఉకైదిర్‌ను తీసుకువచ్చినప్పుడు, నేను అతడు బంగారు శిలువ మరియు పట్టు వస్త్రం ధరించడాన్ని చూశాను. ఆయన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను కలిసినప్పుడు, ఆయన ప్రవక్త (స) ముందు సాష్టాంగ నమస్కారం చేశారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రెండుసార్లు ఇలా అన్నారు, 'లేదు, లేదు - ఇలా సాష్టాంగ నమస్కారం చేయకూడదు.' "అప్పుడు ఉకైదిర్ కొన్ని బహుమతులను సమర్పించారు - వాటిలో అలంకరించబడిన వస్త్రం మరియు కొన్ని కంచర గాడిదలు ఉన్నాయి. జిజియా చెల్లించిన తర్వాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం అతనితో శాంతి ఒప్పందం కుదుర్చుకున్నారు." ఇబ్న్ అసీర్ ప్రకారం, అతని జిజియా మొత్తం మూడు వందల దినార్లు. ప్రవక్త సల్లం అతనిని మరియు అతని సోదరుడిని క్షమించి వారిని విడిపించారు. శాంతి నిబంధనలను నమోదు చేస్తూ, వ్రాతపూర్వక భద్రతా ఒడంబడికను సిద్ధం చేయాలని ప్రవక్త (స) ఆదేశించారు. ఒడంబడిక ఇలా ఉంది:

"అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి అల్లాహ్ పేరు మీద. ఇది హజ్రత్ ఖలీద్ ద్వారా ఉకైదిర్ కోసం అల్లాహ్ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి జారీ చేయబడిన పత్రం. అతను విగ్రహారాధనను త్యజించి విగ్రహారాధనతో ఉన్న అన్ని సంబంధాలను తెంచుకొని అతను ఇస్లాంను అంగీకరించాడు. (ఈ లేఖ ప్రకారం, అతను ఇస్లాంను కూడా అంగీకరించాడు.) ఈ ఆజ్ఞ దుమాత్ అల్-జందల్ మరియు దాని చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు వర్తిస్తుంది. బంజరు మరియు సాగు చేయబడని భూమి, నివాసానికి అనుకూలముగా లేని భూములు, ఆయుధాలు, ఒంటెలు మరియు కోటలు మనకు చెందుతాయి. (ఇవి ముస్లింలు అందుకున్నవి) అదే విధముగా నగరం లోపలి ఖర్జూరపు తోటలు, నీటి వనరులు ఉన్న సాగు భూములు మరియు నివాస ప్రాంతాలు మీకు చెందుతాయి. ప్రత్యేకంగా పశువులను లెక్కించకూడదు. మీ జంతువులను మేపకుండా నిరోధించబడదు. మీరు సరైన సమయంలో ప్రార్థనలు చేయాలి మరియు పూర్తి జకాత్ చెల్లించాలి. ఇది అల్లాహ్ మీపై చేసిన నిబంధన. మీరు సత్యం మరియు విశ్వాసంపై కట్టుబడి ఉండాలి. అల్లాహ్ మరియు ఇక్కడ ఉన్న ప్రతి ముస్లిం ఇందుకు సాక్షులు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 2, పేజి 126, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 1990)(సుబులుల్-హుదా వర్రిషాద్, సంపుటి 6, పేజి 221-222, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, 1993)

తబూక్ సందర్భంగా ఒక సహచరుడి మరణం మరియు అతని ఖననం గురించి కూడా ప్రస్తావన ఉంది. దీనిని చూసిన కొంతమంది పెద్ద సహచరులు ఖననం చేయబడిన వ్యక్తి స్థానంలో తాము కూడా ఉండాలని కోరుకున్నారు.హజ్రత్ అబ్దుల్లా బిన్ మసూద్ రజి ఇలా వివరిస్తున్నారు, "తబూక్ యుద్ధంలో నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఉన్నాను. ఒక సందర్భంలో, అర్ధరాత్రి, నేను మేల్కొని సైన్యం యొక్క ఒక వైపున వెలిగించిన అగ్ని నుండి కాంతి వెలువడటం చూశాను. అది ఏమిటో చూడటానికి నేను దాని వైపుకు వెళ్ళాను. నేను అక్కడికి చేరుకున్నప్పుడు, నేను దైవ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ అబూ బకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిలను చూశాను. హజ్రత్ అబ్దుల్లా జుల్-బిజాదైన్ ముజానీ మరణించారని, వారు ఆయన సమాధిని తవ్వారని కూడా నేను చూశాను. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాధి లోపల నిలబడి ఉండగా, హజ్రత్ అబూ బకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజి మృతదేహాన్ని ప్రవక్త (స)కు అందిస్తున్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, 'మీ సోదరుడిని నా దగ్గరకు తీసుకురండి' అని అన్నారు. ఆ విధంగా, వారిద్దరూ హజ్రత్ అబ్దుల్లా జుల్-బిజాదైన్ రజి మృతదేహాన్ని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అప్పగించారు.

ప్రవక్త (స) తన చేతులతో ఆ మృతదేహాన్ని సమాధిలో ఉంచి ఇలా ప్రార్థించారు: అల్లాహుమ్మా ఇన్నీ అమ్‌సైతు రాజియ్యన్ ఫర్‌జా అన్‌హు అనగా ""ఓ అల్లాహ్!, నేను ఈ సాయంత్రం అతని పట్ల సంతృప్తి చెందిన స్థితిలో గడిపాను; నీవు కూడా అతని పట్ల సంతృప్తి చెందాలి."" హజ్రత్ అబ్దుల్లా బిన్ మసూద్ ఇలా పేర్కొన్నాడు, "ఆ సమయంలో, నేను ఆ సమాధిలోకి దించబడి అలాంటి ప్రార్థనలు అందుకొని ఉన్నచో ఎంత బాగుండునో అని కోరుకున్నాను." (సీరతున్నబవియ్యతు, లిఇబ్నే హష్షామ్, పేజి 822, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ బీరుట్, 2001)

హజ్రత్ అబ్దుల్లా జుఅల్-బిజాదైన్ రజి బాను ముజైనా తెగకు చెందినవాడు. వారి బాల్యంలోనే వారి తండ్రి చనిపోయారు. వారసత్వంగా వారికి ఏమీ లభించలేదు. వారి పిన్నాన్న ధనవంతుడు, కావున వారిని తన సంరక్షణలోకి తీసుకున్నారు, ఫలితముగా వారు కూడ ధనవంతులైనారు. వారిద్దరూ కలిసి వ్యాపారం ప్రారంభించారు. మక్కా విజయం తర్వాత అబ్దుల్లా జుల్-బిజాదైన్ ఇస్లాంను స్వీకరించారు. వారు ఇస్లాంను స్వీకరించిన తర్వాత, వారి పిన్నాన్న వారి నుండి ప్రతిదీ లాక్కున్నారు, వారి కింది వస్త్రాన్ని కూడ లాక్కున్నారు. వారి తల్లి వచ్చి తన దుప్పటిని రెండు భాగాలుగా విభజించింది; హజ్రత్ అబ్దుల్లా ఒక భాగాన్ని కింది వస్త్రంగా ఉపయోగించుకుని, మరొక భాగాన్ని కప్పుకున్నారు. తరువాత వారు మదీనాకు వెళ్లి మసీదులో పడుకుని, ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లంతో కలిసి ఫజర్ నమాజ్ చేశారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఫజర్ నమాజ్ పూర్తి చేసిన తరువాత, కొత్తవారు ఎవరైనా ఉన్నారా అని ప్రవక్త (స) ప్రజలను జాగ్రత్తగా చూసేవారని వారు చెప్పారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్దుల్లా వైపు చూసి, అపరిచితుడిగా భావించి, "నువ్వు ఎవరు?" అని అడిగారు. హజ్రత్ అబ్దుల్లా తన వంశాన్ని ప్రస్తావిస్తూ సమాధానమిచ్చారు. ఒక కథనంలో, ఆయన "నా పేరు 'అబ్దుల్-ఉజ్జా' అని చెప్పినట్లు ప్రస్తావించబడింది. దీనితో, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, "నీవు అబ్దుల్లా జుల్-బిజాదైన్" అని అన్నారు, అంటే రెండు దుప్పట్లు ఉన్నవాడు. తరువాత ప్రవక్త (స) "నా దగ్గర ఉండు" అని అన్నారు. ఆ విధంగా, వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతిథులతో చేరిపోయారు. ప్రవక్త (స) వారికి పవిత్ర ఖురాన్ నేర్పించారు.ఫలితముగా వారు అధిక భాగాన్ని కఠస్తం చేశారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ వైపు బయలుదేరినప్పుడు, హజ్రత్ అబ్దుల్లా రజి ఇలా అన్నారు, "ఓ అల్లాహ్ ప్రవక్త

(స), నేను వీరమరణం పొందాలని ప్రార్థించండి.” ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా ప్రార్థించారు, “ఓ అల్లాహ్!, ఇతని రక్తాన్ని అవిశ్వాసుల మీద నిషేధించాను.” అప్పుడు వారు ఇలా అన్నారు, “ఓ అల్లాహ్ ప్రవక్తా! నా ఉద్దేశ్యం ఇది కాదు.” ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా అన్నారు, “మీరు అల్లాహ్ మార్గంలో జిహాద్ చేయడానికి బయలుదేరి జ్వరంతో బాధపడి మృతి చెందినా కూడ, మీరు అమరవీరులు అవుతారు. మరియు మీ గుర్రం మిమ్మల్ని క్రిందపడవేసినచో, మీ మెడ విరిగిపోయి మృతి చెందినా మీరు అమరవీరులు అవుతారు. మీరమరణపు విధానం గురించి చింతించకండి.” తబూక్ చేరుకున్న కొన్ని రోజుల తర్వాత, వారు అనారోగ్యం కారణంగా మృతి చెందారు.

(ఉసదుల్ ఘాబా,సంపుటి 3, పేజి 229, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 2003) (సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పేజి 459-460)

ఈ ప్రయాణంలో హజ్రత్ ముఆవియా బిన్ ముఆవియా ముజానీ యొక్క అంత్యక్రియల ప్రార్థన గురించి కూడా ప్రస్తావించబడింది. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా వివరిస్తున్నారు: “జిబ్రయీల్ (అ) వచ్చి, ‘ఓ అల్లాహ్ ప్రవక్త!, ముఆవియా ముజానీ మదీనాలో మరణించారు. వారి జనాజ నమాజ్ చదవండి అని తెలిపారు. అల్లాహ్ జిబ్రయీల్ (అ) ద్వారా దైవ ప్రవక్త (స)కు తెలియజేశాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సమయంలో తబూక్‌లో ఉన్నారు. అప్పుడు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు మృతదేహం ఉన్నటు వంటి మంచం గాలిలోకి పైకి లేపబడుతున్న ఒక దర్శనం చూపించబడింది, అది దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కన్నుల ముందుకు తీసుకరావడం జరిగింది. అప్పుడు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి జనాజ నమాజ్‌ను చదివించారు. ప్రవక్త (స) ముందు దేవదూతల వరుసలు ఉన్నాయి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముఆవియా ఈ హోదాను ఎలా పొందారు?, వారిని ఇలా నా ముందుకు తీసుకరావడం జరిగింది, వారి జనాజ నమాజ్‌ను చదివించండి అని నాతో అన్నారు కదా! అని జిబ్రాయిల్ (అ) ను అడిగారు. అందుకు జిబ్రాయిల్ (అ) వారికి ఇఖ్లాస్ అధ్యాయం అనగా ఖుల్ హువల్లాహు అహద్ పట్ల ఉన్నటు వంటి ప్రేమ వలన, వారు నిలబడినప్పుడు, కూర్చున్నప్పుడు, ప్రయాణిస్తున్నప్పుడు అన్ని వేళలలో ఎంతో ప్రేమగా ఈ అధ్యాయంను పఠించేవారని సమాధానం ఇచ్చారు.

(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పేజి 456, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 1993)(ఉసదుల్ ఘాబా, సంపుటి 5, పేజి 206-207, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 2003)

తబూక్ చేరుకున్న తర్వాత, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరింత ముందుకు సాగడం గురించి సహచరులతో సంప్రదించారని కూడా ప్రస్తావించబడింది.

వివరాల ప్రకారం, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇంకా ముందుకు సాగడం గురించి సహచరులతో సంప్రదింపులు జరిపారు. హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు, “ఓ అల్లాహ్ ప్రవక్తా!, మీరు ముందుకు సాగాలని ఆజ్ఞాపించబడి ఉంటే, తప్పకుండా ముందుకు సాగండి, మేము మీతో వస్తాము.” అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సమాధానమిచ్చారు, “అల్లాహ్ ముందుకు సాగాలని నాకు ఆజ్ఞాపించబడి ఉంటే, నేను మిమ్మల్ని సంప్రదించను.” దీని తరువాత, హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు, “ఓ అల్లాహ్ ప్రవక్తా!, రోమన్‌లకు విస్తారమైన సైన్యాలు ఉన్నాయి మరియు వారిలో ఎవరూ ముస్లింలలో లేరు. మనము వారికి దగ్గరగా వచ్చాము వారు మీ వద్దకు రావడానికి భయపడుతున్నారు. కావున ఈ సంవత్సరం మనం తిరిగి వెళ్ళిపోదాం. ఒకవేళ ఏదేని ఒక అభిప్రాయం స్పష్టంగా కనిపించినచో లేదా సర్వశక్తి మంతుడైన అల్లాహ్ ఏదైనా పరిస్థితిని కల్పించినచో మనం తిరిగి వద్దాం.” (సుబులుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పేజి 461-462, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 1993) ఇది విన్న తర్వాత, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 20 రోజులు అక్కడ ఉండి, తబూక్‌ను విడిచిపెట్టాలని నిర్ణయించుకున్నారు. (సునన్ అబీ దావూద్, కితాబ్-ఉల్-సలాత్, బాబ్ ఇజా అఖాము బిఅరజిల్ అదువ్వి ఖౌసర్, హదీసులు 1235)

మరొక కథనం ప్రకారం, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్‌లో ఇరవై రోజుల కన్నా తక్కువ కాలం ఉన్నారని గలదు. ఈ రెండు కథనాలు ఈ క్రింది విధంగా సమన్వయం చేయబడ్డాయి: ఇరవై రోజులను ప్రస్తావించే కథనంలో, తబూక్‌కు చేరుకునే మరియు బయలుదేరడానికి సిద్ధమయ్యే రెండు రోజులు చేర్చబడ్డాయి, అయితే మరొక కథనంలో ఈ రెండు రోజులు చేర్చబడలేదు.

(షరహ అల్లామాజర్కానీ ‘అలల్-మావహిబ్ అలదున్నియ్యా, సంపుటి 4, పేజి 96, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, 1996)

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నుండి బయలుదేరి తిరిగి మదీనాకు రావడానికి రెండు నెలలు లేదా అంతకంటే ఎక్కువ సమయం పట్టింది. ఇబ్న్ సాద్ ప్రకారం, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి 9వ సం॥ రజబ్ మాసంలో ఈ యుద్ధానికి బయలుదేరి, హిజ్రి 9వ సం॥ రమజాన్ మాసంలో మదీనాకు తిరిగి వచ్చారు, ఆ మధ్య షాబాన్ నెల ఉంది. అందువల్ల, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రెండు నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం మదీనాకు దూరంగా ఉన్నారు. అల్లాహ్‌కు బాగా తెలుసు. (అత్తబ్కాతుల్ కుబ్రా, లిఇబ్నే సఅద్ వాల్యూమ్. 2, పేజి 125-126, )

హజ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి కూడా దీనిని ఇలా వివరించారు: “ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సిరియాకు సమీపంలో ఉన్న తబూక్ చేరుకున్నప్పుడు, వారు (స) తమ మనుషులను వివిధ దిశలకు పంపి వాస్తవ పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయా గూడచారులు తిరిగి వచ్చి ఎక్కడా సిరియన్ సైనికులు సమావేశం కాలేదని ముక్తకంఠంతో విన్నవించుకున్నారు. దీనినే హజ్రత్ ఉమర్ రజి ప్రస్తావించారు - ఎవరూ యుద్ధానికి ముందుకు అడుగు వేయడం లేదు, మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భయపడిపోయారు, కాబట్టి యుద్ధం అవసరం లేదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి రావాలని నిర్ణయించుకున్నారు, కానీ కొన్ని రోజులు అక్కడే ఉన్నారు, ఆ సమయంలో ప్రవక్త (స) సరిహద్దులోని కొన్ని తెగలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. యుద్ధం మరియు పోరాటం జరగలేదు. ఈ ప్రయాణం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లంకు దాదాపు రెండున్నర నెలలు పట్టింది.” (దిబాచా తఫ్సీర్-ఉల్-ఖురాన్, అన్వర్-ఉల్-ఉలుమ్, వాల్యూమ్. 20, పేజీ. 362)

మదీనాకు తిరుగు ప్రయాణం గురించి మరిన్ని వివరణలు మరియు వివరాలు తదుపరి జుమా ప్రసంగంలో ప్రస్తావించబడతాయి, ఇన్షా-అల్లాహ్

బంగ్లాదేశ్ కోసం ప్రార్థనలు చేయడం గురించి నేను ఇంతకు ముందే మీకు సూచించాను. అక్కడి మౌల్వీలు మరియు అహ్మదీయత్‌ను వ్యతిరేకించే వారు చాలా గందరగోళాన్ని సృష్టిస్తున్నారు. వారు రేపటి కోసం ఒక ర్యాలీని కూడా ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అల్లాహ్ ప్రతి అహ్మదీని సురక్షితంగా కాపాడాలని మరియు వారి దుష్టత్వం, చెడు నుండి అహ్మదీయులను రక్షించాలని ప్రార్థించండి. అదేవిధంగా, పాకిస్తాన్‌లోని అహ్మదీల కోసం ప్రార్థించండి; సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారిని కూడా సురక్షితంగా కాపాడుగాకా!. నిజానికి, వీరి గురించి కూడ చాలా దుఆలు చేయండి. ప్రత్యర్థులు ఏ విధంగానైనా అణచివేయబడినప్పుడు, చట్టపరమైన చర్యలు తీసుకున్నప్పుడు వాటి ప్రభావం అహ్మదీయులపై చూపడం జరుగుతుంది. కాబట్టి, అహ్మదీలు ప్రార్థనల వైపు ఎక్కువ ఆసక్తిని చూపాలి మరియు జాగ్రత్తగా ఉండాలి. అదేవిధంగా, పాలస్తీనియన్ల కోసం దుఆలు చేయండి. ఒప్పందాలు ఉన్నప్పటికీ మరియు కాల్పుల విరమణ ఉన్నప్పటికీ, వారు ఇప్పటికీ అదే విధంగా ఊచకోతకు గురవుతున్నారు. అల్లాహ్ వారిపై దయ చూపుగాకా!. అదేవిధంగా, ఆఫ్రికాలోని అహ్మదీల కోసం కూడ ప్రార్థించండి; కొన్ని ప్రదేశాలలో, ప్రభుత్వాలు వారిని హింసిస్తున్నాయి మరియు ఇతర ప్రదేశాలలో, ఉగ్రవాదులు దాడులు చేస్తున్నారు మరియు కొన్నిసార్లు, అహ్మదీలు కూడా ప్రభావిత మవుతారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రపంచవ్యాప్తంగా శాంతి మరియు భద్రతను నెలకొల్పుగాకా!.

నమాజ్ తర్వాత, నేను పరోక్ష జనాజ నమాజ్‌ను చదివిస్తాను. ఇది రబ్వాకు చెందిన ముహమ్మద్ ఇస్మాయిల్ సాహిబ్ కుమారుడు ముహమ్మద్ హుస్సేన్ సాహిబ్ గారి జనాజ. అతను కొన్ని రోజుల క్రితం ఎనభై సంవత్సరాల వయసులో మరణించాడు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృతుడు మూసి. అతను తన జీవితకాలంలో తన హిస్సా జాయిదాద్‌ను పూర్తిగా చెల్లించాడు. అతనికి భార్య, ముగ్గురు కుమార్తెలు మరియు నలుగురు కుమారులు ఉన్నారు. అతని కుమారులలో ఒకరైన ముహమ్మద్ ఇమ్రాన్ సాహిబ్ పశ్చిమ ఆఫ్రికాలోని నైజర్‌లో జమాత్‌లో మిషనరీగా పనిచేస్తున్నాడు మరియు సేవా రంగంలో ఉండటం వల్ల తన తండ్రి జనాజకు హాజరు కాలేకపోయాడు. మరొక కుమారుడు కూడా జీవిత సమర్పితుడు. ముహమ్మద్ లుక్మాన్ సాహిబ్, అతను ముఅల్లిమ్‌గా పనిచేస్తున్నాడు. 1956లో అహ్మదీయత్ వారి తండ్రి ముహమ్మద్ ఇస్మాయిల్ సాహిబ్ ద్వారా వారి కుటుంబంలోకి ప్రవేశించింది. రెండు సంవత్సరాల తరువాత ఆ కుటుంబం రబ్వాకు తరలివెళ్లింది. మృతుడు ఉపవాసం మరియు నమాజ్‌లలో క్రమం తప్పకుండా పాల్గొనేవాడు. అతను ప్రతిరోజూ ఖురాన్ పఠించేవాడు, తహజ్జుద్ చేసేవాడు మరియు భక్తిపరుడు, నిజాయితీపరుడు మరియు ప్రార్థనాపరుడు.

ముఅల్లిమ్ సాహిబ్, మొహ్సిన్ తయ్యిబ్ గారు ఇలా వ్రాశారు: “నాకు వారి ప్రాంతంలో ఐదు సంవత్సరాలు సేవ చేసే అవకాశం లభించింది. వారిలో నేను గమనించిన ఒక ముఖ్యమైన లక్షణం ఆర్థిక త్యాగం పట్ల వారికి గొప్ప ఉత్సాహం గలదు. ఎప్పుడైన, ఏ పథకముదైన కొత్త సంవత్సరం ప్రారంభమైనచో, మొదటి రసీదు వారిదే అయ్యి ఉండాలని వారు ఎల్లప్పుడూ ప్రయత్నించేవారు. కొన్నిసార్లు, అధికారిక ప్రకటన చేయడానికి ముందే వారు తన చందాను తీసుకువచ్చేవారు. అదేవిధంగా, ఆర్థిక సంవత్సరం చివరిలో అదనపు చందా కోసం ప్రోత్సహించినడు కూడ, వారు తన సామర్థ్యం మేరకు మరల అదనపు త్యాగం చేసేవారు.” సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతనిని మన్నించుగాకా! మరియు కరుణించుగాకా!. దుఃఖంలో ఉన్న కుటుంబానికి, ముఖ్యంగా ఇంటి నుండి దూరంగా ఉన్న అతని కుమారులకు అల్లాహ్ సహనం మరియు ఓర్పును ప్రసాదించుగాకా!. అల్లాహ్ వారికి దృఢత్వాన్ని ప్రసాదించి, మృతుని సత్కార్యాలను కొనసాగించడానికి వీలు కల్పించుగాకా!. (ఆమీన్).

# జుమా ప్రసంగము

**అనేక సందర్భాల్లో వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయడానికి ప్రయత్నించినప్పుడు, అప్పుడు కూడ విఫలమైనారు. కావున ఇది వారి చివరి కుట్ర ప్రయత్నం అని చెప్పవచ్చును. ఒకవేళ మునుపటి లాగే, దైవిక సహాయం మరియు రక్షణ ముస్లింలకు లేకపోతే, కపటుల ఈ కుట్ర ఎంతో గొప్పగా విజయ వంతమయ్యేది అనుటలో ఎటువంటి సందేహం లేదు.**

---

**సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కపటుల కుట్ర గురించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేశాడు. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమతో, ముగ్గురు సహచరులు తప్ప మరెవరూ పర్వత మార్గం ఉపయోగించకూడదని ప్రకటించారు.**

---

**మదీనాలోని కపటవాదులకు ఎటువంటి పోరాటం జరగలేదని మరియు దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సురక్షితంగా తిరిగి వస్తున్నారని తెలిసినప్పుడు, వారి కపట మార్గాల రహస్యాలు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసిపోయాయని మరియు వారు ఇప్పుడు శిక్ష నుండి తప్పించుకోలేరని వారు గ్రహించారు.**

---

**అయితే, మదీనాకు చేరుకున్న తర్వాత, ముస్లింలు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల పొందిన ప్రేమ యొక్క సాక్షాత్కారం మరియు ప్రగాఢత, వలస సమయంలో వారు గతంలో కలిగి ఉన్న దానికంటే చాలా ఎక్కువగా ఉందని నిర్ధారించబడింది.**

**ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ నుండి తిరిగి వచ్చినప్పుడు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఇలా పలికారు.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ క్రీ.శ 21 నవంబర్ 2025, ( 21 నభువ్వత్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

తబూక్ యుద్ధానికి సంబంధించిన కథనాలు ప్రస్తావించబడుతున్నాయి. ఈ రోజు, ఈ ప్రయాణం గురించి మరిన్ని వివరాలను నేను ప్రస్తావిస్తాను. ఈ సందర్భంగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు హాని కలిగించడానికి కపటులు చేసిన ప్రయత్నం కూడా నమోదు చేయబడింది. ఈ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

తబూక్ యుద్ధానికి సంబంధించి, తెరవెనుక, యూదులు, క్రైస్తవులు మరియు కపటులు ఉమ్మడి కుట్ర పన్నారు. వారి అన్ని పథకాలు విఫలమైనాయి. మరియు ఇస్లాంను మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అంతమొందించడంలో వారు విఫలమైనారు. అనేక సందర్భాల్లో వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయడానికి ప్రయత్నించినప్పుడు, అప్పుడు కూడ విఫలమైనారు. కావున ఇది వారి చివరి కుట్ర ప్రయత్నం అని చెప్పవచ్చును. ఒకవేళ మునుపటి లాగే, దైవిక సహాయం మరియు రక్షణ ముస్లింలకు లేకపోతే, కపటుల ఈ కుట్ర ఎంతో గొప్పగా విజయ వంతమయ్యేది అనుటలో ఎటువంటి సందేహం లేదు. దీనికి కారణం, ప్రతి దశలోనూ, ముస్లింలు ఖచ్చితంగా ఓడిపోతారని అనిపించేది. గతంలో కూడ వారి ప్రయత్నాలను మనము ఇప్పటికే గమనించాము. అయితే, బదర్ యుద్ధభూమిలో ముస్లింలకు అనూహ్యమైన విజయాన్ని అందించిన దేవుడు, హునైన్ యుద్ధం వరకు నిరంతర సహాయ సహకారలతో ముస్లింలను విజయవంతం చేస్తూ వచ్చాడు. ప్రతి ప్రమాదంలో, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ రక్షణ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా నిలిచింది. ఈ సందర్భంలో కూడ ఇలాంటి కొన్ని సంఘటనలు జరిగాయి.

మదీనా నుండి తబూక్‌కు ప్రయాణం మరణ లోయలోకి ప్రయాణించడంతో సమానం. తబూక్‌కు సురక్షితంగా ప్రయాణించి తిరిగి రావడం కపట విశ్వాసులను పూర్తిగా దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇంకా, రోమ్ చక్రవర్తి మద్దతుగల సైన్యం వెనక్కి తగ్గడం లేదా వారు ముస్లింలను ఎదుర్కోవడానికి ముందుకు రాకపోవడం మరొక ఆశ్చర్యకరమైన వాస్తవం. అదనంగా, అరేబియా సరిహద్దుల్లో నివసించే అన్ని వ్యతిరేక శక్తులు భయపడిపోయాయి. ఆతరువాత, వారిలో ఎక్కువ మంది దైవ ప్రవక్త (స) వద్దకు వచ్చారు, సయోధ్య కోసం ప్రయత్నించారు, జిజియా చెల్లించారు మరియు దీనిని తమ రక్షణకు మార్గంగా భావించారు. ఈ సంఘటనలన్నింటి నుండి, కపటుల కుట్రలు మట్టిలో కలిసిపోయినట్లు అనిపిస్తుంది. దీనికి కారణం, దైవ ప్రవక్త (స) తో పాటు ఏఒక్క ముస్లిం కూడ మదీనాకు సురక్షితంగా తిరిగి రాగలడని కపటులు ఊహించలేకపోయారు. అందుకే, 30,000 మంది సైనికులతో కూడిన ఈ సైన్యం విజయపు జెండాలను ఊపుతూ తమ ప్రియమైన ప్రవక్త (స) నాయకత్వంలో మదీనాకు తిరిగి వెళ్ళడానికి బయలుదేరినప్పుడు, కపటులు తమ అంబులపొదిలో చివరి బాణాన్ని ప్రయోగించడం అవసరమని భావించారు, ఆ బాణము, దైవ ప్రవక్త (స) మదీనాకు తిరిగి రాకుండా అడ్డుకోవడం. నవూజుబిల్లాహ్. దీనిని సాధించడానికి, వారు దైవ ప్రవక్త (స)ను హత్య చేయడానికి కుట్ర పన్నారు. వాస్తవానికి, ఇది చివరి అస్త్రంగా ముందే ప్రణాళిక చేయబడిందని చెప్పడం అసంభవం కాదు. అంటే, ముస్లింలు ప్రయాణంలో లేదా తబూక్‌లో చనిపోతారని వారి మొదటి కుట్ర. అయితే, ఒకవేళ వారు ప్రాణాలతో తిరిగి రావడం ప్రారంభిస్తే, వారు మార్గమధ్యలో చంపాలనుకున్నారు. కపటుల నాయకులందరూ వారితో లేనందున ఈ అభిప్రాయం నిజం కాదని భావించకూడదు. ఎందుకనగా ముందునుండే కపటుల బృందం ఒకటి సైన్యంలో ఉన్నది. ఇది ప్రతి సందర్భంలోనూ ముస్లింలకు వ్యతిరేకంగా దుర్మార్గపు ప్రచారాన్ని వ్యాప్తి చేయడంలో ఎటువంటి అవకాశాన్ని వదిలిపెట్టలేదు. అయితే, ఇది ముందస్తు ప్రణాళిక కాకపోతే వారు ఇంత పెద్ద అడుగు వేయలేరు. ఏదేమైనా, వారు ఈ ప్రమాదకరమైన కుట్రను ఈ విధంగా అమలు చేయాలని చూశారు. సైన్యం తిరిగి వెళ్ళేటప్పుడు, లోయలో రెండుగా విభజించబడిన ఒక మార్గం ఉంది. ఒకటి విశాలమైన, బహిరంగ మైదానం, మరియు మరొకటి ఇరుకైన మార్గం, కఠినమైన, ఎత్తైన లోయ గుండా వెళ్ళే మార్గం. ఇది ఒక షార్ట్‌కట్ మార్గం. ముస్లిం సైన్యం ఈ పర్వత మార్గం గుండా వెళ్ళవలసి ఉంది. కావున మొత్తం సైన్యం - భారీ జనసమూహం మరియు పెద్ద సంఖ్యలో ప్రజలతో - కనుమ పై భాగం మీదుగా ప్రయాణిస్తున్నప్పుడు - వారు రాత్రి చీకటిని ఉపయోగించుకోవాలని కపటవాదులు ఒక ప్రణాళికను రూపొందించారు (రాత్రి ప్రయాణం జరుగుతున్నందున). ఆ సమయంలో, ఈ కపటవాదులందరూ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటె దగ్గర గుమిగూడి ఏదో ఒక విధంగా ప్రవక్త (స) ఒంటెను కనుమ అంచు వైపుకు బలవంతంగా నెట్టి జీను యొక్క తాళ్లను తెంచుతారు. అప్పుడు ఆ ఒంటె నవూజుబిల్లాహ్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లంను లోయలో, క్రింద ఉన్న గొయ్యిలోకి పడవేస్తుంది. లేదా స్వయముగా ప్రవక్త (స) ఒంటెతో పాటు లోయలో పడిపోతారు. రాత్రి చీకటిలో, ఇది ఒక ప్రమాదంగా భావించబడుతుంది. అప్పుడు ఎవరూ కూడ దీనిని ప్రణాళికాబద్ధమైన హత్యగా అనుమానించరు. ఈ క్రమంలో హజ్రత్ ఉర్వా బిన్ జుబైర్ రజి ఇలా తెలిపారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ నుండి మదీనాకు తిరిగి వచ్చుటకు బయలుదేరినప్పుడు, కపటుల బృందం ప్రవక్త (స)ను చంపాలని అనుకున్నారు. వారు ప్రవక్త (స)ను ఒక పర్వత మార్గం పై నుండి లోయలో పడవేయాలని పన్నాగం చేశారు. అయితే, ఖచ్చితమైన సమయంలో, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కపటుల కుట్ర గురించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేశాడు. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమతో, ముగ్గురు సహచరులు తప్ప మరెవరూ పర్వత మార్గం ఉపయోగించకూడదని ప్రకటించారు.

ప్రవక్త (స) "నేను మాత్రమే లోయగుండా వెళ్తాను, మిగతా వారందరూ బహిరంగ లోయ గుండా వెళతారు" అని అన్నారు. ప్రవక్త (స)తో పాటు వచ్చిన సహచరులు హజ్రత్ హుదైఫా బిన్ యమన్, హజ్రత్ హంజా బిన్ అమర్ అస్లామి మరియు హజ్రత్ అమ్మర్ బిన్ యాసిర్ రజిలు. మిగిలిన సైన్యం మొత్తం లోయలోని విశాలమైన బహిరంగ మైదానం గుండా వెళ్ళవలసి ఉంటుంది. ఈ ఆకస్మిక మార్గపు మార్పు కారణంగా, కపటుల ప్రణాళిక చెడిపోయినట్లు అనిపించింది. అయినప్పటికీ, వారు తమ దుష్ట ఉద్దేశ్యాన్ని వదులుకోలేదు. వారు వెంటనే పన్నెండు లేదా పదిహేను

మందిని ఎంచుకుని, ముఖాలను వస్త్రాలతో కప్పుకుని, వేగంగ పర్వత మార్గం వైపు పరుగెత్తాలని వారు ప్రణాళిక చేసుకున్నారు. ఆపై ముందుగా వేసుకున్న ప్రణాళిక ప్రకారంగా అకస్మాత్తుగా ఒంటెను భయపెట్టి, అది పారిపోయేలా చేస్తామని భావించారు. తద్వారా వారు నిర్ణయించుకున్న ప్రమాదం జరుగుతుందని ఆశించారు. కాబట్టి, వారు ఈ ప్రణాళికతో ముందుకు సాగారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కనుమ వెంట నడుస్తుండగా, ప్రజలు వస్తున్న శబ్దాన్ని విన్నారు. వారు దగ్గరకు వచ్చి తన ఒంటెను భయపెట్టారు, దీని వలన కొన్ని సామాను పడిపోయింది. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ కపటులపై దాడి చేసి వారిని తరిమికొట్టమని హజ్రత్ హుజైఫాకు ఆదేశించారు. హజ్రత్ హుజైఫా వారి గుర్రాలను కర్రతో కొట్టడం ప్రారంభించి, "అల్లాహ్ శత్రువులారా, పక్కకు తొలగిపోండి!" అని చెప్పి, వారి సవారీలను కొట్టడం కొనసాగించాడు. కపటులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ కుట్ర గురించి తెలుసుకున్నారని, కావున ఇక తాము గుర్తించబడ కూడదని భావించి వారు త్వరగా కనుమ పైనుండి దిగి సైన్యంలో కలిసిపోయారు. హజ్రత్ హుజైఫా దైవ ప్రవక్త (స) వద్దకు తిరిగి వచ్చారు. దైవ ప్రవక్త (స) ఇలా అన్నారు, "హుజైఫా, నా ఒంటె భయపడిపోయింది కాబట్టి దానిని వెనుక నుండి కొట్టు, మరియు ఓ అమ్మార్!, దానిని ముందు నుండి నడిపించు (తద్వారా ఈ భయపడిన ఒంటె దాని సరైన మార్గాన్ని తిరిగి పొందుతుంది)."

ఒక కథనంలో హజ్రత్ హుజైఫా రజి ఇలా తెలిపారు. "మేము పర్వత కనుమ వద్దకు చేరుకున్నప్పుడు, ఆ కనుమలో పన్నెండు మంది దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎదురు పడ్డారు. నేను అల్లాహ్ ప్రవక్త (స)కు ఈ విషయం తెలియ జేసినప్పుడు, ప్రవక్త (స) వారిని పిలిచారు. దీనితో వారు వెనుదిరిగి పారిపోయారు. అప్పుడు అల్లాహ్ ప్రవక్త (స) మాతో, 'మీరు వారిని గుర్తించారా?' అని అడిగారు. మేము, 'ఓ అల్లాహ్ ప్రవక్త (స), వారు తమ ముఖాలను కప్పుకున్నారు మరియు చీకటిగా ఉన్నందున మేము వారిని గుర్తించలేదు. కానీ మేము వారి గుర్రాలను గుర్తించాము.' (అరబ్బులు కూడా ప్రజల గుర్రాలను గుర్తించడంలో చాలా నేర్పుగలవారు.) అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ప్రవక్త (స) ఇలా అన్నారు, 'ఈ ప్రజలు పునరుత్థాన దినం వరకు కపటులుగా ఉంటారు. మరియు వారి ఉద్దేశ్యం ఏమిటో మీకు తెలుసా?". అప్పుడు ప్రవక్త (స) తనతో ఉన్న సహచరులను దీని గురించి విచారించారు. మరల ఇలా తెలిపారు. "లేదు, వారు ఎవరో మాకు తెలియదు." అని మేము సమాధానం ఇచ్చాము. అప్పుడు అల్లాహ్ ప్రవక్త (స) ఇలా అన్నారు 'వారు అల్లాహ్ ప్రవక్తకు కనుమలో ఎదురుపడి, అక్కడ పడవేయాలని అనుకున్నారు.". అప్పుడు మేము 'మీరు వారి తెగలకు వారి తలలను తీసుకోని రమ్మని సందేశం పంపరా? అని అడిగాము. (వారు శిక్షించబడవచ్చు లేదా ఉరితీయబడవచ్చు) ఆదేశిస్తారా?' అందుకు దైవ ప్రవక్త (స) ఇలా జవాబిచ్చారు, 'లేదు. ముహమ్మద్ (స) తన సొంత ప్రజలను చంపడం ప్రారంభించాడని అరబ్బులు తమలో తాము చెప్పుకోవడం నేను కోరుకోను." కొన్ని కథనాల ప్రకారం, దైవ ప్రవక్త (స) తన ఒంటెపై ఉన్నప్పుడు వారిపై దైవవాణి అవతరించిది. అని గలదు. హజ్రత్ హుజైఫా సమీపంలోనే నిలబడి ఉన్నాడు. దైవ ప్రవక్త (స) "ఎవరు అక్కడ?" అని అడిగారు. అందుకు వారు నేను "హుదైఫా" అని జవాబిచ్చాను. అప్పుడు ప్రవక్త (స) ఇలా అన్నారు "నేను మీకు రహస్యంగా ఒక విషయం చెబుతాను. దానిని ఎవరికీ చెప్పవద్దు." తరువాత దాడి చేసిన ప్రతి ఒక్కరి పేర్లను ఒక్కొక్కటిగా చెప్పి, "నేను వారి జనాజ నమాజ్‌ను చదవకుండా అడ్డుకోబడ్డాను. వారు కపటులు." వివిధ కథనాల ప్రకారం, దైవ ప్రవక్త (స) పన్నెండు, లేదా పదమూడు, లేదా పదిహేను మంది వ్యక్తుల పేర్లను పేర్కొన్నారు. ఈ రహస్యాన్ని ఎవరికీ వెల్లడించవద్దని ప్రవక్త (స) హజ్రత్ హుజైఫాను ఆదేశించినందున, హజ్రత్ హుజైఫా రజి ఆ పేర్లను ఎవరికీ వెల్లడించలేదు. హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ సమయంలో కూడా, హుజైఫాకు ఆ గుర్తింపులు తెలుసని హజ్రత్ ఉమర్ రజి తెలుసుకున్నప్పుడు, ఆయన ఈ పద్ధతిని అనుసరించారు. ఎవరైనా మరణించినప్పుడు, హజ్రత్ ఉమర్ రజికు మరణించిన వ్యక్తి ఆ వ్యక్తులలో ఉండవచ్చని అనుమానం వచ్చినప్పుడు, వారు హుజైఫాను చేయి పట్టుకుని అంత్యక్రియలకు తీసుకువెళ్లేవారు. హుజైఫా అంత్యక్రియల ప్రార్థనకు హాజరు కావడానికి నిరాకరిస్తే, హజ్రత్ ఉమర్ రజి ఇతను కూడా కపటుల వారిలో ఒకరని అర్థం చేసుకునేవారు. అలా వారు కూడా అంత్యక్రియల ప్రార్థనకు హాజరుకాకుండా ఉండేవారు.

సహీహ్ ముస్లింలోని ఒక కథనం ప్రకారం, 14 లేదా 15 మంది కపటులు ఉన్నారు, కానీ వారిలో 12 మంది ఈ కుట్రలో పాల్గొన్న కపటులు అని మరియు మిగిలిన ముగ్గురు ఆ సమయంలో కనుమను ఎక్కిన సహచరులు అని కూడా వివరించబడింది, అయితే ఆ మార్గం కాకుండా బహిరంగ మైదానాన్ని తీసుకోవాలని ఒక వ్యక్తి పిలుపునివ్వడం వారు వినలేదు. దీని కారణంగా, ఆ ముగ్గురు వ్యక్తులను నిర్దోషులుగా పరిగణించారు.

మొత్తానికి ఉదయం, ఆస్ తెగ నాయకుడు హజ్రత్ ఉసైద్ బిన్ హుజైర్, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను కలిశాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, అతనితో గత రాత్రి, కొంతమంది కపటవాదులు పర్వత మార్గంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించాలని, రాత్రి చీకటిలో తమ ఒంటె పగ్గాలను కత్తిరించి, ఒంటె నుండి పడిపోయేలా చేయడానికి దానిని వేగంగా పరిగెత్తేలా పదునైన దానితో పొడుచుటకు ప్రయత్నించారని తెలిపారు. దీని తరువాత, హజ్రత్ ఉసైద్, "ఓ అల్లాహ్ ప్రవక్త! (స), ఈ కుట్రలో భాగమైన ప్రతి వ్యక్తిని చంపమని వారి తెగకు ఆజ్ఞ ఇవ్వండి" అని అన్నారు. ఆయన చాలా ఉద్రేకంతో ఇలా కొనసాగించారు, "ఓ అల్లాహ్ ప్రవక్త! (స), అలాంటి వ్యక్తులు స్వేచ్ఛగా తిరగడానికి వదిలివేయబడతారా? ఇస్లాం స్థిరంగా స్థిరపడినా, నేడు కపట విశ్వాసుల సంఖ్య తక్కువగా ఉండి, అవమానానికి గురైనప్పటికీ, వారిపై చర్య తీసుకోకుండా మనం ఎంతకాలం ఉంటాము?" అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం, "నాకు మరియు అవిశ్వాసులకు మధ్య యుద్ధం ముగిసిన తర్వాత, ముహమ్మద్ తన సహచరులను చంపడం ప్రారంభించాడు" అని ప్రజలు చెప్పడం నాకు ఇష్టం లేదు" అని జవాబిచ్చారు. హజ్రత్ ఉసైద్ రజి ఇలా అన్నారు, "ఓ అల్లాహ్ ప్రవక్త! ఈ ప్రజలు సహచరులు కాదు. (వారిని మీ సహచరులలో ఒకరుగా ఎలా పరిగణించవచ్చు?)" అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా అన్నారు, "వారు ఇస్లామిక్ విశ్వాసాన్ని ప్రకటించారు కదా?" హజ్రత్ ఉసైద్ రజి ఇలా అన్నారు, "వాళ్ళు అలా చేస్తారు, కానీ ఈ ప్రకటనకు అర్థం ఏమీ లేదు. (ఇది కేవలం ఉపరితలం; వారు తమ హృదయంలో విశ్వాసాన్ని ప్రకటించరు.)"

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు, "వారు ఇస్లామిక్ విశ్వాసాన్ని ప్రకటిస్తారు కాబట్టి (వారు అలా ఉపరితలంగా చేసినా), నేను వారిని చంపను."

**(సహీహ్ ముస్లిం, కితాబ్ సిఫాతి అల్-మునాఫికినా వా అహ్కామిహిమ్, బాబ్ మన హదీస్ 2779) ( సుబులుల్-హుదా వర్రిషాద్ వాల్యూం. 5, పేజి. 466; దారుల్ కుతుబుల్ ఇల్మియా, 1993) ( అల్-బిదయా వన్నిహాయా, సంపుటి 3, పార్ట్ 5, పేజి 20-21, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2001)(లూలు ఉన్ మక్నూన్ సీరత్ ఇన్‌సైక్లోపీడియా సంపుటి 9, పేజి 542-550, దారుస్సలాం) (దాయిరే మాఅరిఫ్ సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 9, పేజి 513-515, బజమే ఇక్బాల్)( ఘజ్వా-ఇ-తబుక్, బష్మిల్, నఫీస్ అకాడమీ, పేజి 189-201)**

ఇస్లామిక్ విశ్వాసాన్ని ప్రకటించే వారిని చంపడానికి శాసనాలు జారీ చేసే నేటి పండితులు ఈ ప్రకటనను గుర్తుంచుకోవాలి. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి పేర్కొన్నారు. మదీనాలోని కపటవాదులకు ఎటువంటి పోరాటం జరగలేదని మరియు దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సురక్షితంగా తిరిగి వస్తున్నారని తెలిసినప్పుడు, వారి కపట మార్గాల రహస్యాలు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసిపోయాయని మరియు వారు ఇప్పుడు శిక్ష నుండి తప్పించుకోలేరని వారు గ్రహించారు. అందువల్ల, వారు మదీనా నుండి కొంతమందిని చాలా ఇరుకైన మార్గంలో దూరంగా ఉంచారు, ఆ మార్గంలో ఒకేసారి ఒక వ్యక్తి మాత్రమే వెళ్ళగలడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ప్రాంతాన్ని చేరుకున్నప్పుడు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి ప్రత్యక్ష ప్రకటన ద్వారా, మార్గం యొక్క రెండు వైపులా, శత్రువులు పొంచి ఉన్నారని తెలియజేశాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సహచరుడిని ముందుకు వెళ్లి సర్వే చేయమని ఆదేశించారు. ఆ సహచరుడు తన గుర్రాన్ని త్వరగా ముందుకు తీసుకెళ్లమని ఆదేశించాడు మరియు అతను అక్కడికి చేరుకున్నప్పుడు, కొంతమంది వ్యక్తులు పొంచి ఉన్నవారు కూర్చునే విధంగా దాక్కుని ఉండటం చూశాడు. (చాలా కథనాలు ఉన్నాయి. ఇది హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి సేకరించిన కథనం కూడా.) వారు ప్రవక్త (స) వస్తున్నారని భావించి అక్కడి నుండి పారిపోయారు. అయితే, ప్రవక్త (స) వారిని వెంబడించడం సముచితమని భావించలేదు. ప్రవక్త (స) మదీనాకు

| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

| అహ్‌దీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Vazeer Ahmad sb Babu,***

తిరిగి వచ్చిన తరువాత యుద్ధంలో పాల్గొనని కపటులు వివిధ సాకులు చెప్పడం ప్రారంభించారు మరియు ప్రవక్త (స) వారి సాకులను అంగీకరించారు. కానీ ఇప్పుడు కపటుల వాస్తవికతను ముస్లింల ముందు బహిర్గతం చేయాల్సిన సమయం ఆసన్నమైంది.

**(దిబాచా తఫ్సీర్-ఉల్-ఖురాన్, అన్వర్-ఉల్-ఉలుమ్, వాల్యూమ్. 20, పేజీ. 362)**

ఏదేమైనా, వారు కూర్చున్నారని చెప్పినా లేదా పారిపోయినా, వారిని బహిర్గతం చేసే సంఘటన ప్రతి కథనంలో గలదు. ఒకటి: ఈ ఇరుకైన లోయలో ప్రవక్త ముహమ్మద్ స) కు నష్టం కలిగించడానికి ప్రయత్నించే ప్రతి ప్రయత్నం జరిగింది. నవూజ్ బిల్లాహ్.

చెప్పినట్లుగా, మక్కా విజయం తర్వాత, కపటుల కదలికలు తీవ్రమయ్యాయి. మరియు ఈ కపటవాదులు అరేబియా చుట్టుపక్కల ఉన్న తెగలు - యూద తెగలు కూడా - ఓటమి పాలయ్యాయని, తాము అధికారాన్ని కోల్పోయాయని గమనించినప్పుడు, వారు ఖైసర్ వంటి అరేబియా బయట ఉన్న రాజుల మద్దతును కోరడం ప్రారంభించారు. వారు మదీనాలో శాశ్వత ప్రధాన కార్యాలయాన్ని స్థాపించాలని కూడా ప్రణాళిక వేశారు, అక్కడ వారు ఇస్లాం మరియు ముస్లింలకు వ్యతిరేకంగా ప్రణాళికలు రూపొందించడానికి మరియు ఆయుధాలను నిల్వ చేయడానికి క్రమం తప్పకుండా సమావేశం కావడానికి అనుకూలంగా ఉండాలి, కానీ ఈ ప్రధాన కార్యాలయంన గూర్చి ముస్లింలకు ఎటువంటి సమాచారం అందకుండా ఉండేలా జాగ్రత పడాలి అని ఆలోచించారు. అందువల్ల, కొంతకాలంగా ప్రజల దృష్టికి దూరంగా ఉన్న అబూ అమీర్ - అకస్మాత్తుగా ఎల్లప్పుడూ కనిపించడం ప్రారంభించాడు మరియు కపట ఎజెండాకు అనుకూలంగా ప్రచారం చేసేవారు అతన్ని అబూ అమీర్ సన్యాసి అని పిలవడం ప్రారంభించారు. కపటవాదులు తమ ప్రధాన కార్యాలయాన్ని కుబాలో మస్జిద్ రూపంలో నిర్మించాలని అబూ ఆమిర్ సూచించాడు.

అబూ ఆమిర్ ను గూర్చి, ఈ వ్యక్తిని అబూ అమీర్ సన్యాసి అని పిలుస్తారు మరియు ఖజ్రాజ్ తెగకు చెందినవాడు అని చరిత్రలో నమోదు చేయబడింది. ఇది ఇతర ప్రసంగాలలో కూడా ప్రస్తావించబడింది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం మదీనాకు వచ్చిన తర్వాత, అబూ అమీర్ మక్కాకు మకాం మార్చాడు, అక్కడ ఖురైష్ తెగలను ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లపైకి రెచ్చగొట్టాడు, వారికి అబూ అమీర్ మరియు అతని తెగల వారి పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చాడు, "మీరు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దాడి చేసినప్పుడు మేము మీతో చేరతాము" అని చెప్పాడు. ఉహుద్ దండయాత్ర సమయంలో, అతను ఖురైష్ వారితో ఉన్నాడు. ఇస్లాం పురోగతిని చూసిన అబూ అమీర్ చాలా బాధపడ్డాడు మరియు అసూయతో మండిపోవడం ప్రారంభించాడు. ఉహుద్ సందర్భంగా మైదానంలో అతడే గుంటలు తవ్వించాడు. ఆ కారణంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వాటిలో ఒకదానిలో పడి తీవ్రంగా గాయపడ్డారు. ఉహుద్ యుద్ధం ప్రారంభమైనప్పుడు, అబూ అమీర్ తన తెగలను పిలిచాడు: "ఓ నా తెగ ప్రజలారా, నేను అబూ అమీర్!" కానీ వారు ముస్లింలుగా మారారు , అందువలన "ఓ దుర్మార్గుడా, మేము నీ నాయకత్వాన్ని స్వాగతించడం లేదు" అని ప్రతిస్పందించారు. వారు అసహ్యంగా స్పందించి అతనిని శపించారు. అబూ అమీర్, "నేను వెళ్ళిపోయిన తర్వాత, నా దేశం క్షీణించింది" అని ప్రతిస్పందించాడు. ఆ తరువాత, అబూ అమీర్ తెగ నుండి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల శత్రుత్వం కలిగి ఉన్న చాలా మంది మక్కాకు వెళ్లిపోయారు. వాస్తవానికి ఇది ఈ సంఘటనకు ముందు జరిగింది - అబూ అమీర్ మక్కాకు బయలు దేరినప్పుడు, ఈ ప్రజలు కూడా మక్కాకు వెళ్లిపోయారు (వారు అతని తెగకు చెందినవారు మరియు ముస్లింలుగా మారలేదు). వారి సంఖ్య దాదాపు 50 మంది వరకు ఉంటుంది.

ఒక కథనములో అబూ అమీర్ తన ప్రజలకు దూరంగా ఏకాంతంగా మరణించాలని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రార్థన చేసినట్లు కూడా ప్రస్తావించబడింది.

మరొక కథనం ప్రకారం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వచ్చినప్పుడు, అబూ అమీర్ ప్రవక్త (స)ను కలుసుకుని, "ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం! మీరు ప్రజలను ఎటువైపు ఆహ్వానిస్తున్నారు?" అని అడిగాడు. అందుకు ప్రవక్త (స) "నేను మిమ్మల్ని ఇబ్రహీం మతంవైపు అహ్వానిస్తున్నాను - మీరు కూడా అదే విశ్వాసం కోసం చూస్తున్నారని చెప్పుకునే అదే విశ్వాసం." అని అన్నారు. అప్పుడు అబూ అమీర్, "మీరు కూడా అదే విశ్వాసం కలిగి ఉన్నారా?" అని అడిగాడు. అందుకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవును అని నిశ్చయంగా సమాధానం ఇచ్చి, ఆపై అతన్ని ఇస్లాం వైపుకు ఆహ్వానించారు. అబూ అమీర్ ఈ ఆహ్వానాన్ని తిరస్కరించాడు. అతను అసూయను ప్రదర్శించాడు మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గురించి చెడుగా మాట్లాడాడు. అబూ అమీర్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఎగతాళి చేస్తూ, "మనలో ఎవరైనా అబద్ధాలకోరు అయితే, దేవుడు అతన్ని ఒంటరిగా మరియు అతని స్వదేశం బయట చనిపోయేలా చేస్తాడు" అని అన్నాడు. అతను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వైపు చూపిస్తూ అన్నాడు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, "అవును, అబద్ధాలకోరు విషయంలో దేవుడు అలాగే చేయును గాకా! " అని ప్రతిస్పందించారు. ఆ తరువాత నుండి అబూ అమీర్ తన తెగ ప్రజలు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించకుండా అడ్డుకోవడం కొనసాగించాడు మరియు ప్రవక్త (స) ను పాటించవద్దని వారిని కోరుతూనే ఉన్నాడు. ఇంతలో, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సంకేతాలు మరియు అద్భుతాలు రోజురోజుకూ పెరుగుతు పోతున్నాయి మరియు ప్రవక్త (స) అనుచరుల సంఖ్య పెరుగుతూనే ఉంది. ముఖ్యంగా అబూ అమీర్ స్వంత తెగకు చెందిన వారు కూడ ఇస్లాంలోకి ప్రవేశిస్తున్నారు. దీనిని చూసిన అబూ అమీర్ మరింత కోపానికి గురైనాడు. అతను కపటులతో చేతులు కలిపి ఒక మసీదును నిర్మించాడు, ఇస్లాం చరిత్రలో దీనిని మస్జిద్ జిరార్ అని పిలుస్తారు, తద్వారా అతను అక్కడ ప్రజలను సమావేశ పరిచి, వారితో సంభాషించి, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించకుండా అడ్డుకోవచ్చని భావించాడు. ఒక కథనం ప్రకారం, అబూ అమీర్ తన తోటి కుట్రదారులతో, "ఒక మసీదును నిర్మించి, యుద్ధానికి సిద్ధం కావడానికి దానిని సైనిక స్థావరంగా మార్చండి. నేను ఖైసర్ వద్దకు వెళ్లి, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి సహచరులను మదీనా నుండి తరిమికొట్టడానికి విస్తారమైన సైన్యంతో తిరిగి వస్తాను." అని చెప్పాడు. ఆ విధంగా, అబూ అమీర్ రోమన్ సామ్రాజ్యానికి బయలుదేరి సిరియాలో రోమన్ చక్రవర్తి ఖైసర్‌ను కలిశాడు. అతనిని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ముస్లింలపై యుద్ధం చేయమని ఒప్పించడానికి ప్రయత్నించాడు. ఈ క్రమంలోనే ఇలా అన్నాడు: "వారు బలహీనులు, పేదలు మరియు తక్కువ సంఖ్యలో ఉన్నారు, అయితే వారి శత్రువులు చాలా మంది ఉన్నారు. మీరు వారి గురించి భయపడాల్సిన అవసరం లేదు. కానీ మీరు ఇప్పుడు ముస్లింలపై చర్య తీసుకోకపోతే, భవిష్యత్తులో మీ సామ్రాజ్యానికి అది మంచిది కాదు." ఖైసర్ రాజు అతనికి వసతి కల్పించాడు మరియు అతను నిజంగా అతనికి సహాయం చేస్తానని వాగ్దానం చేశాడు. ఈ సమయంలో, అబూ అమీర్ తన సహ-మతస్థులకు మరియు అనైతిక కుట్రదారులకు శుభవార్త తెలియ జేశాడు, అతను త్వరలో మదీనాపై బలమైన సైన్యంతో దాడి చేస్తానని చెప్పాడు. అందువల్ల, వారు తన కోసం ఒక ప్రత్యేక స్థలాన్ని నిర్మించాలని అతను వారికి చెప్పాడు. ఈ ఉద్దేశ్యంతోనే, కపటులు కుబాలో ఒక మసీదును నిర్మించారు - ఆ మసీదు తరువాత కాలంలో మసీదు జిరార్ గా పిలువబడింది. అయితే, అతని ఈ కోరిక కూడా ఎప్పుడూ నెరవేరలేదు. చివరికి, అబూ అమీర్ ఒంటరిగా ఒక విదేశీ దేశంలో, సిరియాలో బహిష్కరణ స్థితిలో మరణించాడు. అతను దైవ ప్రవక్తకు వ్యతిరేకంగా ప్రార్థించాడు, కానీ ఆ శాపం అతనిపైకి తిరిగి వచ్చింది. అతని మరణ సంవత్సరం గురించి భిన్నాభిప్రాయాలు ఉన్నాయి - కొందరు అతను హిజ్రీ 9 లో మరణించాడని, మరికొందరు హిజ్రీ 10 లో మరణించాడని పేర్కొన్నారు. కానీ ఏదేమైనా, అతను పూర్తిగా ఒంటరిగా మరణించాడు.

**(తస్బీత్ దలాయిల్-అన్నబువ్వ, వాల్యూమ్. 2, , పేజి 475, మక్తబత్-ఉల్-నషీర్, దార్-ఉల్-ముస్తఫా, కైరో,) ( షరా అల్లామా జుర్కానీ అలల్-మవాహిబ్ అలదున్నియ్య, వాల్యూమ్. 2, పేజి 424, దారుల్-కుతుబుల్ -ఇల్మియా, 1996) (లు'లు' అల్-మక్నూన్ సిరత్ ఎన్సైక్లోపీడియా, వాల్యూమ్. 9, పేజీలు. 552-554, మక్తబా దార్-ఉల్-ఇస్లాం)**

కపటులు మసీదు నిర్మాణం పూర్తి చేసిన తర్వాత, వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి అందులో నమాజ్ చేయమని కోరారు. దైవిక జ్ఞానంతో, దైవ ప్రవక్త (స) తబూక్ యాత్రకు బయలుదేరడానికి సిద్ధమవుతున్న సమయంలోనే వారి మసీదు ప్రారంభోత్సవం కోసం వారు ఈ అభ్యర్థనతో వచ్చారు. వారు, "ఓ అల్లాహ్ ప్రవక్త!, మేము రోగులు మరియు పేదల సౌలభ్యం కోసం మరియు వర్షపు రాత్రుల కోసం ఒక మసీదును నిర్మించాము. మీరు వచ్చి అందులో ప్రార్థన చేయాలని మేము కోరుకుంటున్నాము" అని అన్నారు. అందుకు దైవ ప్రవక్త

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "** **(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***



సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా జవాబిచ్చారు, “నేను ప్రస్తుతం బిజీగా ఉన్నాను, ప్రయాణానికి సిద్ధమవుతున్నాను. మేము ప్రయాణం నుండి తిరిగి వచ్చిన తరువాత అక్కడ ప్రార్థన చేస్తాము.” దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ యుద్ధం నుండి తిరిగి వస్తూ, మదీనా నుండి ఒక గంట దూరంలో ఉన్న జీ అవన్ అనే ప్రదేశంలో విడిది చేసినప్పుడు, కపటులు నిర్మించిన మసీదు గురించి ఈ క్రింది సూక్తి అవతరించింది:

اَعُوذُ بِاللهِ مِنَ الشَّيطَانِ الرَّجِيمِ

وَالَّذِيْنَ اتَّخَذُوْا مَسْجِدًا ضِرَارًا وَّكُفْرًا وَّتَفْرِيْقًا بَيْنَ الْمُؤْمِنِيْنَ وَاِرْصَادًا لِّمَنْ حَارَبَ اللّٰهَ وَرَسُوْلَهٗ مِنْ قَبْلُ ؕ وَلَيَحْلِفُنَّ اِنْ اَرَدْنَاۤ اِلَّا الْحُسْنٰى ؕ وَاللّٰهُ يَشْهَدُ اِنَّهُمْ لَكٰذِبُوْنَ (التوبہ:107)

బాధకల్గించుటకు, అవిశ్వాసమును, వ్యాపింపజేయుటకు, విశ్వాసుల మధ్య భేదాభిప్రాయములను పుట్టించుటకు, అల్లాహ్ అతని ప్రవక్తతో ముందే యుద్ధము చేయుచున్న వారి కొరకు నివాసం ఏర్పర్చుటకు ఒక మస్జిద్‌ను నిర్మించిన వారు, మేము మేలు తప్ప మరేమియును కోరువారము కాము అని తప్పక ప్రమాణములు చేయుదురు. నిశ్చయముగా వారు అబద్ధములాడు వారని అల్లాహ్ సాక్ష్యమిచ్చును.

ఈ దైవవాణి అవతరించిన తరువాత, దైవ ప్రవక్త (స) హజ్రత్ మాలిక్ బిన్ దుఖ్షామ్ మరియు హజ్రత్ మాన్ బిన్ అద్ది రజిలను పిలిపించి, మస్జిద్ జిరార్‌ను కూల్చివేయమని ఆజ్ఞాపించారు. కొన్ని కథనాల ప్రకారం, ప్రవక్త (స) ఈ పని కోసం హజ్రత్ అసిమ్ బిన్ ‘అద్ది’, ‘అమీర్ బిన్ సకాన్’, హజ్రత్ హంజా రజిను చంపిన వహ్షీ – మరియు సువైద్ బిన్ ‘అబ్బాస్’ లను కూడా పంపారు అని గలదు. షరఅల్–జుర్ఖానీలో, ప్రవక్త (స) మొదట ఇద్దరు వ్యక్తులను పంపి, ఆ తరువాత వారికి సహాయం చేయడానికి మరో నలుగురిని పంపే అవకాశం ఉందని వ్రాయబడింది.

ఏది ఏమైనప్పటికీ, ప్రవక్త (స) వారిని మసీదు జిరార్ వద్దకు వెళ్లి, దానిని పడగొట్టి, దానిని తగలబెట్టమని ఆదేశించారు.

దీని ప్రకారం, వారు త్వరగా బాను సలీం తెగవైపుకు వెళ్లారు. హజ్రత్ మాలిక్ తన ఇద్దరు సహచరులతో, “నేను తిరిగి వచ్చే వరకు నా కోసం వేచి ఉండండి” అని అన్నారు. అతను తన ఇంటికి వెళ్లి, కొన్ని ఎండిన తాటి కొమ్మలకు నిప్పంటించి, వాటిని తిరిగి తీసుకువచ్చాడు. వారు మగ్రిబ్ మరియు ఇషా నమాజ్‌ల మధ్య మసీదు జిరార్ చేరుకొని, వారు దానిని తగలబెట్టి నేలమట్టం చేశారు.ఆ సమయంలో, మసీదును నిర్మించిన వారు అక్కడ ఉన్నారు, కానీ మంటలు చెలరేగినప్పుడు, వారు నలుదిశలకూ పారిపోయారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు తిరిగి వచ్చినప్పుడు, ఆ స్థలాన్ని హజ్రత్ అసిం బిన్ అద్దికి మంజూరు చేయాలని, అక్కడ తన ఇంటిని నిర్మించమని చెప్పాలని అనుకున్నాడు. కానీ అసిం బిన్ అది తనను తాను క్షమించుకుంటూ, “ఈ స్థలం గురించి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఏమి వెల్లడించాలో దానిని వెల్లడించాడు. కావున నేను ఇక్కడ నా నివాసం ఏర్పరచుకోవాలనుకోవడం లేదు, నాకు అది అవసరం లేదు. బదులుగా, దానిని సాబిత్ బిన్ అక్రమ్‌కు ఇవ్వండి, ఎందుకంటే అతనికి ఇల్లు లేదు.” అన్నారు. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఆ భూమిని సాబిత్ బిన్ అక్రమ్‌కు మంజూరు చేశారు. ఎందుకనగా వారికి ఇల్లు లేకుండెను. ఇబ్న్ ఇషాక్ మసీదు జిరార్‌ను నిర్మించిన ఆ కపటుల పేర్లను ప్రస్తావించాడు. వారు మొత్తం పన్నెండు మంది ఉన్నారు.

**(షరా అల్లామా జుర్కానీ అలా’ అల్–మవాహిబ్ అల్–లదున్నియ్యా, వాల్యూం. 4, పేజీ. 97–98, దారుల్ కుతుబుల్–ఇల్మియా, 1996) ( సుబులుల్ హుదా వర్రిషద్, వాల్యూం. 5, పేజీ 470–472, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 1993) (సీరతున్నబావియా, ఇబ్న్ ఇషాక్, పేజీ 608–609, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్, 2004)(లూలుఉన్ మక్నూన్, సీరత్ ఇన్‌సైక్లోపీడియా సంపుటి 9, పేజీ 555, దారుస్సలాం)**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం యొక్క అపారమైన దయ, సహనం మరియు క్షమాగుణం ఈ సంఘటనలో ప్రకాశవంతంగా కనిపిస్తాయి. ప్రతి అడుగులోనూ, వారు (స) కపటుల నుండి ప్రమాదకరమైన కుట్రలను ఎదుర్కొన్నారు. – బాధ, హాని కలిగించే పన్నాగాలు మరియు వారిని చంపడానికి కుట్రలు కూడా వేశారు. అయినప్పటికీ, ఈ కపటవాదులు తరచుగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడినప్పటికీ, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అన్ని సందర్భంలోనూ వారిని క్షమించేవారు. రాజ్య భద్రత లేదా వ్యవస్థ యొక్క సమగ్రత ప్రమాదంలో ఉన్న సందర్భాలలో మాత్రమే ప్రవక్త (స) శిక్షించేవారు. అక్కడ కూడ ప్రమాదం దూరం అయ్యేంత వరకు మాత్రమే వారిని శిక్షించేవారు. అంతేగాని కఠినమైన శిక్ష విధించలేదు, నిజానికి కఠినముగా కూడ శిక్షించవచ్చును.

హజ్రత్ ముస్లేహ్–ఎ–మౌవూద్ రజి ఈ విషయంలో కపటవాదుల ప్రవర్తన గురించి చర్చిస్తూ, ఇలా అన్నారు: కపట విశ్వాసులు ప్రార్థన నెపంతో అక్కడ గుమిగూడి, తమ కపట సంప్రదింపులు జరపడానికి నిర్మించుకున్న ఖుబాలోని మస్జిద్‌ను కూలల్చివేయాలని, ముసల్మానులు నిర్మించిన ఇతర మస్జిద్‌లలోనే నమాజ్ చదివేలా ఒత్తిడి తీసుకరావాలని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దైవవాణి ద్వారా తెలియజేశాడు. ఇంత ఘోరమైన దుశ్చర్యకు పాల్పడినప్పటికి, ఈ విషయం గురించి వారికి తెలిసినప్పటికి కూడ ప్రవక్త (స) వారికి శారీరకంగా లేదా ఆర్థికంగా ఎటువంటి శిక్ష విధించలేదు.

**(దిబాచా తఫ్సీర్–ఉల్–ఖురాన్, అన్వర్–ఉల్–ఉలుమ్, వాల్యూమ్. 20, పేజీలు. 362–363)**

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా మరియు అన్సార్ల పట్ల ప్రేమను వ్యక్తం చేసిన మరొక కథనం ఉంది: సుమారు రెండు నెలల ప్రయాణం తర్వాత, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు తిరిగి వచ్చారు. వారు (స) తిరిగి వస్తుండగా, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాను చూసిన వెంటనే, మదీనా మరియు దాని నివాసుల పట్ల ప్రవక్త (స)కున్న ప్రేమ ప్రదర్శితమైంది: హాజిహి తాబతు, వ హాజా ఉహుద్ యుహిబ్బునా వ నుహిబ్బుహు అని పలికారు. అనగా “ఇది తాబ (తాబ అనేది మదీనా పేర్లలో ఒకటి, అంటే స్వచ్ఛమైనది మరియు అద్భుతమైనది) మరియు ఇది ఉహుద్, మనల్ని ప్రేమించే పర్వతం మరియు మనం దానిని ప్రేమిస్తాము.”

**(సహీ–బుఖారీ, కితాబుల్–మఘాజీ, హదీసులు 4422)**

వేరే మాటల్లో చెప్పాలంటే, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు మదీనాలోని ప్రతి భాగం పట్ల ప్రేమ ఉంది. దీనికి మరో అంశం ఏమిటంటే, ఉహుద్ ప్రస్తావనతో, ఉహుద్ యుద్ధంలో సహచరులు తమ సొంత రక్తంతో రాసిన నిజాయితీ మరియు విధేయత కథలను ప్రవక్త ఎప్పుడూ మర్చిపోలేదు.

ఒక కథనంలో ప్రవక్త ఇలా అన్నారు: “నేను త్వరగా మదీనా చేరుకోవాలి, కాబట్టి మీలో ఎవరైనా నాతో త్వరగా ప్రయాణించాలనుకుంటే వారు నాతో త్వరగా ప్రయాణించాలి” అని అన్నారు. మరల ప్రవక్త (స) ఇలా అన్నారు: “అన్సార్లలోని ఉత్తమ గృహాల గురించి నేను మీకు చెప్పనా?” అందుకు సహచరులు “ఖచ్చితంగా” అని సమాధానమిచ్చారు. ప్రవక్త “బను నజ్జర్ గృహాలు” అని అన్నారు. ఆ తరువాత ప్రవక్త (స) “బను అబ్దుల్–అష్అల్ గృహాలు” అని అన్నారు. ఆ తరువాత వారు ఇలా అన్నారు, “బను సాయిదా గృహాలు లేదా బను హరిస్ బిన్ ఖజ్రాజ్ గృహాలు.” ఆ తరువాత అన్సార్ల అన్ని గృహాలలో మంచితనం ఉంది.” అని అన్నారు.

**(సహీ బుఖారీ, కితాబు జకాత్, హదీసులు 1481, అనువాదం, వాల్యూమ్. 3, పేజీలు 124–125)**

ఒక కథనంలో కథకుడు ఇలా పేర్కొన్నాడు: “స’అద్ బిన్ ఉబాదహ్ రజి మమ్మల్ని కలిసినప్పుడు అబూ ఉసైద్ ఇలా అన్నాడు, ‘అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అన్సార్ల గృహాల గొప్పతనాన్ని ప్రస్తావించి మమ్మల్ని చివరిలో ఉంచారని మీకు తెలుసా?’. హజ్రత్ సాద్ అల్లాహ్ ప్రవక్త (స) వద్దకు వెళ్లి, ‘ఓ అల్లాహ్ ప్రవక్త (స)!, మీరు అన్సార్ల గృహాల గొప్పతనాన్ని ప్రస్తావించారు మరియు మమ్మల్ని చివరిలో ఉంచారు’ అని అడిగారు. (ప్రవక్త (స) ప్రశంసిస్తున్న పేర్ల క్రమాన్ని కూడా సహచరులు గుర్తుంచుకున్నారు). దీని మీద దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు, ‘మీరు మంచివారిలో ఉండటం మీకు సరిపోదా?’”

**(సహీ బుఖారీ, కితాబ్ మనాకిబుల్–అన్సార్, హదీసులు 3791)**

**( సహీ ముస్లిం, కితాబుల్–ఫజాయిల్, హదీసులు 4216, అనువాదం, వాల్యూమ్. 12, పేజీ. 187)**

నేను మీ పేరును ప్రస్తావించి, మిమ్ములను మంచివారిలో చేర్చడంతోనే మీరు సంతోషించాలి అని అన్నారు.

ప్రారంభంలో చెప్పినట్లుగా, తబూక్ యుద్ధం నుండి వెనుకబడిన రెండు ప్రధాన సమూహాలు ఉన్నాయి: ఒకటి కపటుల సమూహం, వారి గురించి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన అసంతృప్తిని వ్యక్తం చేశాడు; మరియు రెండవ

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

సమూహంలో వారి విశ్వాసంలో నిజాయితీగా ఉన్నవారు మరియు జిహాద్‌లో పాల్గొనాలని కోరుకునేవారు ఉన్నారు, కానీ వారు చాలా పేదవారు కాబట్టి వారు ప్రయత్నించినప్పటికీ వారు వెళ్ళడానికి మార్గాలను మరియు వనరులను సమకూర్చుకోలేకపోయారు, లేదా అనారోగ్యం లేదా వైకల్యం కారణంగా వారు పాల్గొనలేకపోయారు. అల్లాహ్ వారి కారణాన్ని పవిత్ర ఖురాన్‌లో సూరా తౌబాలోని 91 మరియు 92 వ సూక్తులలో అంగీకరించాడు.

దీని ప్రకారం, బుఖారీ కథనంలో ఇలా గలదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ యుద్ధం నుండి తిరిగి వచ్చి మదీనాకు చేరుకున్నప్పుడు, వారు (స) ఇలా అన్నారు: "మీరు ప్రయాణం చేసినప్పుడు మరియు లోయను దాటినప్పుడు మీకు తోడుగా మీతో పాటు మదీనాలో కొంతమంది వ్యక్తులు ఉన్నారు." సహచరులు ఆశ్చర్యపోయి, "ఓ అల్లాహ్ ప్రవక్త (స), వారు మదీనాలో ఉన్నారు, వారు అక్కడే ఉండి మాతో ఎలా ఉండగలరు?" అని అడిగారు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా జవాబిచ్చారు, "వారు నిజంగా మదీనాలో ఉన్నారు, కానీ ఏదో ఒక రకమైన అనారోగ్యం లేదా ఇతర కారణం వారిని మనలో చేరకుండా నిరోధించింది."

**(సహీ-బుఖారీ, కితాబ్ అల్-మఘాజీ, హదీథ్4423)**

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ నుండి తిరిగి వచ్చినప్పుడు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఇలా పలికారు.

**అల్ హందు లిల్లాహి అలా మా రజఖనా ఫీ సఫరినా హాజా మిన్ అజ్‌రిన్ వ్వ హసనతిన్ వ్వమిన్ బఅదినా షరకాఉనా ఫీహి.**

"ఈ ప్రయాణంలో మాకు ప్రతిఫలం మరియు మంచితనాన్ని అందించిన అల్లాహ్‌కు అన్ని ప్రశంసలు చెందుతాయి మరియు ఈ బహుమతి మరియు మంచితనంలో వెనకబడిన వారిని కూడ మాతో పాటు భాగస్వాములుగా చేర్చాడు."

హజ్రత్ ఆయిషా రజి "ఓ అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! మీరు ప్రయాణంలోని కష్టాలను మరియు ఇబ్బందులను భరించారు మరియు ఈ ప్రతిఫలానికి అర్హులయ్యారు, కానీ వారు ఎటువంటి కష్టాలను భరించకుండా ఈ ప్రతిఫలంలో ఎలా పాలుపంచుకున్నారు? ఇలా చేర్చబడిన ఆ వ్యక్తులు ఎవరు?" అని అడిగారు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా జవాబిచ్చారు, "మేము ఎక్కడికి ప్రయాణించినా, ఏ లోయలో ఉన్నా మాతో ఉన్నటు వంటి కొంతమంది మదీనాలో ఉన్నారు. అనారోగ్యం వారిని మాతో బయటకు వెళ్ళకుండా అడ్డుకుంది. మేము వారి యోధులం, మరియు వారు వారి ఇళ్లలోనే ఉంటూ తోడుగా ఉన్న మా సహచరులు. నా ప్రాణం అరచేతిలో ఉన్నటు వంటి అల్లాహ్ ప్రమాణం! శత్రువులపై మా ఆయుధాల కంటే వారి ప్రార్థనలే ఎక్కువ ప్రభావితాన్ని చూపాయి."

**(అనారా-తుల్-దుజా ఫి మాఘజి ఖైరుల్-వారా, వాల్యూమ్. 1, పేజి 721-722, దార్-ఉల్-మిన్హాజ్) (ఇమ్తా' ఉల్ అస్మా', వాల్యూమ్. 2, పేజి 79, దారుల్ కుతుబుల్ ఇల్మియా, 1999) ( కితాబుల్-మఘాజి, వక్డి, వాల్యూమ్. 2, పేజీలు. 428, దారుల్ కుతుబుల్ ఇల్మియా 2004)**

వారు తమ ఇళ్లలో ఉంటూ చేసిన ప్రార్థనలే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారిని అంగీకరించేలా మార్చాయి. తబూక్ యుద్ధం నుండి తిరిగి వచ్చినప్పుడు మదీనా ప్రజలు వారిని మనస్ఫూర్తిగా స్వాగతించిన విషయాన్ని గురించి కూడా ప్రస్తావించబడింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ నుండి తిరిగి వస్తున్నప్పుడు, పురుషులు, స్త్రీలు మరియు పిల్లలతో సహా మదీనా ప్రజలు మదీనా పొలిమేరలో ఉన్న సనియతిల్-వాదాకు వెళ్లారు. అక్కడ వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం పట్ల ప్రేమతో నిండిపోయి, వారిని చూడాలని మరియు వారి శుభప్రదమైన సన్నిధిలో ఉండాలని కోరుకున్నారు. అక్కడ, వారు ఈ క్రింది ద్విపదలను పఠించారు:

**తలఅల్ బద్‌రు అలైనా – మిన్ సనియ్యాతిల్ వదాఇ**
**వ హబ్బష్షక్‌రు అలైనా – మా ద ఆ లిల్లాహి దాఇ.**

అనగా "తానియాతిల్-వాదా లోయ నుండి పౌర్ణమి చంద్రుడు మనపైకి ఉదయించాడు. అల్లాహ్ వైపు పిలిచే వారు ఎవరైనా మిగిలి ఉన్నంత వరకు, అల్లాకు కృతజ్ఞత తెల్పడం మనపై విధిగా మారింది."

మదీనా ప్రజలు దైవ ప్రవక్త (స) పట్ల గాఢమైన ప్రేమతో ఈ ద్విపదలను పఠించడం రెండు సందర్భాలలో ప్రస్తావించబడింది: ఒకటి, దైవ ప్రవక్త మక్కా నుండి మదీనాకు వలస వెళ్ళినప్పుడు; మరియు రెండవది, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ నుండి తిరిగి వచ్చి మదీనాలో ప్రవేశించినప్పుడు. బుఖారీ వ్యాఖ్యాత అల్లామా ఇబ్న్ హజర్ అస్కలానీ వంటి కొంతమంది హదీసు వ్యాఖ్యాతలు, హజ్రత్ ఆయిషా రజి కథనంలో ప్రస్తావించబడిన ద్విపదలు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం తబూక్ యుద్ధం నుండి తిరిగి వచ్చిన సమయానికి సంబంధించినవని పూర్తిగా సాధ్యమేనని అభిప్రాయపడ్డారు. ఎందుకంటే ఆ సమయంలో, ప్రజలు మరియు పిల్లలు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను సానియాతిల్-వాదాలో స్వాగతించారు, ఎందుకంటే సిరియా దిశ నుండి వచ్చే వారిని ఆ ప్రదేశంలోనే స్వాగతిస్తారు. మదీనా ప్రజలకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ నుండి సురక్షితంగా తిరిగి వస్తున్నారని తెలిసినప్పుడు, వారు మదీనా బయట ఉన్నటు వంటి సనియాతిల్-వాదాలో ప్రవక్త (స)ను స్వాగతించడానికి సంతోషంగా బయటకు వచ్చారు. హజ్రత్ సాయిబ్ బిన్ యాజిద్ రజి వివరించినట్లుగా: "నేను కూడా ఇతర పిల్లలతో కలిసి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను తబూక్ యుద్ధం నుండి తిరిగి వస్తున్నప్పుడు స్వాగతించడానికి సనియాతిల్-వాదాకు వెళ్ళానని నాకు గుర్తుంది." ఇమామ్ బైహకి కూడా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ యుద్ధం నుండి మదీనాకు తిరిగి వచ్చినప్పుడు పిల్లలు ఈ ద్విపదలతో ప్రవక్త (స)ను స్వాగతించారని నమోదు చేశారు.

**(సిరత్ ఖాతముమ్నబియ్యీన్ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి ఎం.ఏ పేజీ. 267) (జుస్తజూ-ఏ-మదీనా, అబ్దుల్ హమీద్ ఖాద్రి, పేజీలు. 403-404 ఓరియంటల్ పబ్లికేషన్స్, 2007) ( ముజముల్-బుల్దాన్, వాల్యూమ్. 2, పేజీ. 100, దారుల్ కుతుబుల్ ఇల్మియా)**

ఏదేమైనా, ఈ ద్విపదలను రెండు సందర్భాలలో పఠించడం పూర్తిగా సాధ్యమే. అయితే, తబూక్ నుండి తిరిగి వచ్చినప్పుడు వాటిని పఠించే అవకాశం ఎక్కువగా ఉంటుంది ఎందుకంటే, చెప్పినట్లుగా, భావోద్వేగంతో మునిగిపోయిన మదీనా ప్రజలు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను చూడటానికి మరియు స్వాగతించడానికి ఉప్పొంగిన ప్రేమతో బయటకు వచ్చేవారు. ఈ ప్రయాణం గురించి కపటులు అలా పుకార్లను వ్యాప్తి చేసినప్పుడు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు సహచరులు సురక్షితంగా తిరిగి వచ్చారని శుభవార్త అందినప్పుడు, ఎండిన పంటలకు వర్షం పడ్డట్లుగా ఉందని వివరించబడింది. ఈ ఆనందకరమైన సందర్భంలో, పిల్లలు, వృద్ధులు, స్త్రీలు మరియు పురుషులు సహా మదీనా ముస్లింలు అందరూ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను స్వాగతించడానికి వచ్చారు.

ఏదేమైనా, మక్కా నుండి వలస వెళ్ళినప్పుడు కూడ ఈ ద్విపదలు పఠించబడే అవకాశం ఉంది మరియు ప్రేమ వ్యక్తీకరణలు రెండు సందర్భాలలోనూ ఖచ్చితంగా జరిగి ఉండవచ్చు; ఈ విషయంలో చర్చ అవసరం లేదు. అయితే, మదీనాకు చేరుకున్న తర్వాత, ముస్లింలు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల పొందిన ప్రేమ యొక్క సాక్షాత్కారం మరియు ప్రగాఢత, వలస సమయంలో వారు గతంలో కలిగి ఉన్న దానికంటే చాలా ఎక్కువగా ఉందని నిర్ధారించబడింది.

ఇన్షా-అల్లాహ్, తదుపరి జుమా ప్రసంగాలలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలోని కొన్ని ఇతర సంఘటనలు మరియు అంశాలను నేను ప్రస్తావిస్తాను.

---

**(16వ పేజీ తరువాత)**

దాని ప్రకారం విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల మధ్య ఒక సత్సంబంధం మరియు దాని ఫలితాలను అధ్యాయణం చేసింది. దాని మేరకు పాఠశాలలను మూడు భాగాలుగా విభజించడం జరిగింది.

1. కాథోలిక్ స్కూల్
2. ప్రభుత్వ స్కూల్
3. ప్రైవేట్ స్కూల్

ఈ సర్వే ప్రకారం క్యాథోలిక్ స్కూల్ కు చెందిన విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల మధ్య గల సత్సంబంధాల వలన ఉత్తమ ఫలితాలు వెదువడుతున్నట్లుగా కనిపించింది. కేవలం ఉపాధ్యాయులు, విద్యార్థులే కాకుండా తల్లిదండ్రులు కూడ మ్యాథమెటిక్స్‌లో కృషి చేస్తున్నారు. విధ్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచుతున్నారు. ఇందుకు ప్రొఫేష్నల్ టీచర్స్ మరియు ప్రాక్టికల్స్ కూడ ఇలాంటి ఉత్తమ ఫలితాలు వెలువడుటకు కారణం.

ఆ తరువాత బుష్రా నసీం గారు "ఈకోహైడ్రాలోజికల్ మోడల్ డెవలప్‌మెంట్ " ఆనే అంశంపై ప్రజంటేషన్ ఇచ్చారు. ఈకో హైడ్రోలోజి అనేది సైన్స్‌కు చెందిన ఒక నూతన శాఖ.

బుష్రా నసీం గారు తమ రిసర్చ్‌ను ప్రవేశపెట్టుతూ ఇలా తెలిపారు. పెరుగుతున్న జనాభ కారణంగా నీటి వనరులను పొదుపుగా వినియోగించడం నేటి ప్రధాన అంశం.

ఈకో -హైడ్రోలోజి అనేది సైన్స్‌కు చెందిన ఒక నూతన శాఖ. ఇందులో పరిసరాలను దృష్టియందుంచుకోని నీటి వనరులను పరిశోధించడం జరుగుతుంది. ఎందుకనగా పరిసరాల జనజీవనం నీటి వనరులపైనే ఆధారపడి ఉంటుంది. ఒక ప్రాంతంలోని జీవరాశులు ఉండడం, లేక పోవడం వంటివి పరిసరాల మార్పుకు కారణం అవుతుంది. అందుకోసమే మాధ్యమెటిక్ సిద్ధాంతం ప్రకారం ముందు జాగ్రత పరిశోధనలు చాలా ముఖ్యం. తద్వారా నీటి వనరుల వ్యవస్థను ఇంకా ఉత్తమముగా తీర్చి దిద్దవచ్చును. అందుకు తగిన చర్యలకు పాల్పడవచ్చును. ఆస్ట్రేలియా సగటు వర్షపాతం కల్గిన భూభాగం కావున ఈ పరిశోధనల ప్రాధాన్యతి ఈ దేశానికి చాలా అధికముగా ఉంటుంది.

విద్యార్థినిలతో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారి ఈ కార్యక్రమమం 8 గంటలకు ముగిసింది.

❀ ❀ ❀

# సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స).

**ఇస్లాంకు పూర్వం అరబ్‌ల సాంస్కృతి, సాంప్రధాయం:-**

ఇస్లాం కంటే పూర్వం అరబ్ దేశం దాని చుట్టు ప్రక్కల ఉన్న ప్రాంతాలతో తప్ప మిగిలిన ప్రపంచం నుండి పూర్తిగా వేరుగా, ఒంటరిగా ఉండేది. చివరికి పరిస్థితి ఎలా ఉండేదనగా, ఈ అరబ్ దేశంపై ఎన్నడు ఏ ఇతర దేశానికి చెందిన పరిస్థితుల మరియు రాజుల ప్రభావం పడలేదు. ఆఖరికి అరబ్ కూడ ఎన్నడు శాశ్వతముగా తమ దేశంను విడిచి ఇతర దేశాలకు వలస వెళ్ళిన దాఖలాలు కూడ లేవు. ఇక దేశం విషయానికి వచ్చినచో ఈ దేశం లో ఎన్నడు కూడ పూర్తి స్థాయిలో జాతీయ కేంద్రీకృత పాలన జరుగలేదు. నిస్సందేహముగా కొన్ని సమయాలలో కొన్ని ప్రాంతాలు వేరుగా, కొన్ని రాజ్యాలను ఏర్పాటు చేసుకున్నాయి. కాని వాటి ప్రభావం కూడ కేవలం ఆ ప్రాంతానికి మాత్రమే పరిమితమై ఉండేది. ఎన్నడు కూడ దేశం మొత్తం ఒకే రాజు పాలనలో ఏకం కాలేదు. నిజం చెప్పదలచినచో ప్రతి తెగవారు వేరు వేరుగా స్వతంత్ర్యముగా ఉండేవారు. తమ తమ తెగలకు వేరు వేరు నాయకులను నియమించుకునేవారు. కాని అరబ్ దేశంలో ఏ ఒక్కరికి కూడ నాయకత్వం అనేది వారసత్వంగా లభించేది కాదు. ఈ నాయకత్వం రాజరీక పరంగా కూడ ఉండేది కాదు. సాధారణముగా చూసినచో ఏదేని తెగవారిలో ఎవరైన అర్హత గల వ్యక్తి ఉన్నచో ఆ తెగవారందరు ఆ వ్యక్తి సూచనల మేరకు నడుచుకునేవారు. అతనినే ఆ తెగకు నాయకుడిగా భావించుకునేవారు.

ఇక జీవన విధానంను చూసినట్లయితే అరబ్‌ల ఆహారం, దుస్తువులు, జీవన విధానం చాలా సాధారణముగా ఉండేది. ఆదిమానవ జీవనపు విధానమే ఇంకా కొనసాగుతూ ఉండేది. సాధారణముగా అరబ్‌ల ఆహారం ఒంటెలు మరియు మేకల పాలు గా ఉండేది. పాలతో పాటు సత్తూను కూడ ఉపయోగించేవారు. గొప్ప గొప్ప వ్యక్తులు అప్పుడప్పుడు మాంసంను కూడ భుజించేవారు. ఒంటెలు లేదా మేకల కాల్చిన మాంసంను ఎక్కువ ఇష్టపడేవారు. మాంసపు మసాలఆలో రొట్టె ముక్కలను నానబెట్టుకొని తినడాన్ని అద్భుత విందుగా భావించేవారు. అట్టి ఆహారాన్ని అరబ్‌లు సరీద్ అని పిలుస్తారు. ఇక దుస్తువుల విషయానికి వచ్చినచో అవి కూడ సాధారణముగానే ఉండేవి. పేదరికం కనిపించేది. సాధారణ ప్రజల వద్ద ఒక వస్త్రం తప్ప మరేది ఉండేది కాదు. ఆ వస్త్రాన్ని వారు దోతిగా కట్టుకుని తిరిగేవారు. కేవలం కొంత మంది ప్రత్యేకమైన వ్యక్తులు మాత్రమే చొక్కాను ధరించేవారు. ఇక జుబ్బా (పొడవాటి చొక్కా)ను చాలా అరుదైన వస్త్రంగా భావించేవారు. ఇళ్ళలో మంచాలు, బల్లాలు ఉండేవి కావు. ప్రజలు ఖర్జూరపు ఆకులతో చేసిన చాపలపై పడుకునేవారు. ధనవంతులు మాత్రం బల్లాలను ఉపయోగించుకునేవారు. కప్పుకోవడానికి ఒంటె ఉన్నితో తయారు చేసిన దుప్పటిని వాడేవారు. ఇక ఇండ్ల విషయానికి వచ్చినచో గుడరాలు, లేదా గుడిసెలను లేదా మట్టి ఇండ్లను నిర్మించుకొని నివసించేవారు. ధనవంతులు మాత్రం రాళ్ళతో ఇండ్లను నిర్మించుకునేవారు.

ఇక జనాభ విషయానికి వచ్చినచో రెండు విధాలుగా విభజించబడేది. అల్ హజర్ మరియు అల్ బదర్ అనగా నగరాలలో నివసించేవారు, అడవులలో నివసించేవారు. నగరాలలో నివసించేవారు ఒకచోట స్థిరముగా నివసించుతారు. అందువలన వారికి ఒక ప్రత్యేకమైన సాంప్రదాయం, సాంస్కృతి ఏర్పడింది. కాని అడవులలో జీవించే ప్రజల జీవన విధానం ఆటవికంగా, దేశ దిమ్మరుల వలే ఉండేది. వారు గుడారాలు, తాత్కాలిక గుడిసెలలో నివసించేవారు. తమ భార్యపిల్లలను, పశువులను వెంట తీసుకోని విశాల మైధానాలలో అటు ఇటు తిరుగుతూ స్వతంత్రముగా జీవనం కొనసాగించేవారు. నీటి ఊటలు, పచ్చికబయిల్లు ఉన్నచోట గుడారాలు వేసుకునేవారు. ఆ తరువాత మరల అక్కడి నుండి వేరొక చోటికి వెళ్ళేవారు. ఇలాగే వారి జీవితం మొత్తం కొనసాగుతూ ఉండేది. ఇలాంటి జీవన విధానాన్ని గూర్చి పూర్వపు కవులు ఎంతో గొప్పగా వర్ణించుతూ కవితలు వ్రాసేవారు. వారి భాష నగర వాసుల కంటే ఎంతో స్వచ్ఛముగా, సులువుగా ఉండేది. వారిలోనే అసలైన అరబి భాష సాంస్కృతి, సాంప్రదాయత ఎక్కువగా కనిపిస్తూ ఉండేది. వారి వృత్తిని ఒక కాపాల దారుని వృత్తిగానే వర్ణించవచ్చును.

అరబ్‌ల కొనుగోలు విధానం ఒక వస్తువుకు బదులు మరొక వస్తువు మార్పిడి రూపంలోనే ఉండేది. కొన్ని చోట్ల బంగారపు, వెండి నాణేములు కూడ చలమాణిలో ఉండేవి. ఈ క్రమంలోనే వెండి నాణేములు రెండు రకాలు ఉండేవి. ఒకటి దిర్హం మరొకటి ఔకియా. ఒక ఔకియా విలువ 40 దిర్హంలతో సమానంగా చెప్పుకోవచ్చును. బంగారపు నాణెమును దీనారుగా పిలుచుకునేవారు. తూకం వేయడం వంటివి చాలా తక్కువగా ఆచరణలో ఉండేది. కొలమాణపు పద్దతి అధికముగా ఉండేది. ముద్ మరియు సాఅ అనేవి అరబ్‌ల రెండు ప్రాఖ్యత కొలమాణములు. కొలవడానికి కేవలం చేతిని ఉపయోగించేవారు. ఒక చేతి సుమారు ఫీటున్నరగా పరిగణించేవారు.

**(తదుపరి సంచికలో)**

# సీరతుల్ మహ్దీ (అ)

వంశపారంపర్యత మరియు కుటుంబం:-

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం బార్లాస్ తెగకు చెందిన మిర్జా హదీ బేగ్ వంశస్థుడు. 1530లో, మిర్జా హదీ బేగ్ సమర్కండ్ (ప్రస్తుత ఉజ్బెకిస్తాన్) నుండి తన కుటుంబం, సేవకులు మరియు అనుచరులతో కూడిన రెండు వందల మంది పరివారంతో వలస వచ్చారు. సమర్కండ్ గుండా ప్రయాణించి, వారు చివరకు భారతదేశంలోని పంజాబ్‌లో స్థిరపడ్డారు, అక్కడ మిర్జా హదీ భేగ్ తన దూరపు బంధువు అయిన బాబర్ చక్రవర్తి పాలనలో నేడు ఖాదియాన్ అని పిలువబడే పట్టణాన్ని స్థాపించాడు. మొఘల్ సామ్రాజ్యం మరియు వారి ఆస్థానంలో ఉన్నత పదవులు పొందిన కారణంగా ఈ కుటుంబ సభ్యులందరూ భారతదేశంలోని బ్రిటిష్ ప్రభుత్వ రికార్డులలో మొఘలులుగా పిలువబడ్డారు. మిర్జా హదీ బేగ్‌కు అనేక వందల గ్రామాల జాగీర్ మంజూరు చేయబడింది మరియు ఖాదియాన్ మరియు చుట్టుపక్కల జిల్లాకు ఖాజి (న్యాయమూర్తి)గా నియమించబడ్డారు. మిర్జా హదీ వారసులు మొఘల్ సామ్రాజ్యంలో ముఖ్యమైన పదవులను నిర్వహించారని మరియు వరుసగా ఖాదియాన్ అధిపతులుగా కొనసాగారని చెప్పబడుతుంది.

జీవితం:

ప్రారంభ జీవితం మరియు విద్య:-

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం గారు 1835 ఫిబ్రవరి 13న పంజాబ్‌లోని ఖాదియాన్‌లో జన్మించారు, అప్పటికి ఆ ప్రాంతం రంజిత్ సింగ్ (పాలన 1801--1839) ఆధ్వర్యంలో సిక్కు సామ్రాజ్యంలో భాగంగా ఉన్నది. సంపన్న మొఘల్ కుటుంబంలో జన్మించిన కవలల సంతానం. వారు ఖురాన్ యొక్క అరబిక్ గ్రంథాన్ని చదవడం నేర్చుకున్నారు మరియు ఫజిల్-ఎ-ఇల్లాహి అనే ఉపాధ్యాయుడి నుండి ప్రాథమిక అరబిక్ వ్యాకరణం మరియు పెర్షియన్ భాషను అభ్యసించారు. 10 సంవత్సరాల వయస్సులో, వారు (అ) ఫజల్ అహ్మద్ అనే ఉపాధ్యాయుడి నుండి నేర్చుకున్నాడు. మళ్ళీ 17 లేదా 18 సంవత్సరాల వయస్సులో, వారు గుల్ అలీ షా అనే ఉపాధ్యాయుడి నుండి నేర్చుకున్నారు. అదనంగా, వారు వైద్యుడు అయిన తన తండ్రి మిర్జా గులాం ముర్తజా నుండి వైద్యంపై కొన్ని రచనలను కూడా అభ్యసించాడు. హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం గారి తండ్రి మిర్జా గులాం ముర్తజా గారు సిక్కు సైన్యంలో స్థానిక అధిపతిగా పని చేశారు.

1864 నుండి 1868 వరకు, తన తండ్రి కోరిక మేరకు, హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం గారు సియాల్‌కోట్‌లో గుమస్తాగా పనిచేశారు. అక్కడ అతను తరచుగా చర్చలలో పాల్గొనే క్రైస్తవ మిషనరీలతో పరిచయం ఏర్పరుచుకునేవారు. 1868 తర్వాత, వారు తన తండ్రి కోరిక మేరకు ఖాదియాన్‌కు తిరిగి వచ్చారు. అక్కడ కొన్ని ఎస్టేట్ వ్యవహారాలను చూసుకునే బాధ్యతలు వారికి అప్పగించబడ్డాయి. ఈ సమయమంతా, వారు ఒక సామాజిక ఏకాంత వ్యక్తిగా పిలువబడ్డారు. ఎందుకంటే వారు ఎక్కువ సమయం ఏకాంతంగా మతపరమైన పుస్తకాలను అధ్యయనం చేయడం మరియు స్థానిక మసీదులో ప్రార్థనలు చేయడంలో గడిపేవారు. కాలం గడిచేకొద్దీ, వారు క్రైస్తవ మిషనరీలతో ఎక్కువగా చర్చలలో పాల్గొనడం ప్రారంభించారు. ముఖ్యంగా వారి విమర్శలకు వ్యతిరేకంగా ఇస్లాంను సమర్థించడంలో వారు తరచుగా బహిరంగ చర్చలలో పాల్గొనేవారు. , ముఖ్యంగా బటాలా పట్టణంలోని చర్చల ద్వారా వారిని ఎదుర్కొనేవారు.

1886లో, ఆర్య సమాజ్‌లోని కొంతమంది నాయకులు ఇస్లాం యొక్క నిజాయితీ గురించి వారితో చర్చలు జరిపారు మరియు ఇస్లాం ఒక సజీవ మతం అని నిరూపించడానికి ఒక సంకేతాన్ని అడిగారు. ఈ ప్రయోజనం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయడానికి మరియు మరింత దైవిక మార్గదర్శకత్వం కోసం, వారు హోషియార్‌పూర్‌కు ప్రయాణించారు. అక్కడ, వారు నలభై రోజులు ఏకాంతంలో ప్రార్థనలు చేస్తూ గడిపారు. దీనిని చిల్లాకషి అని పిలుస్తారు. ఈ కాలంలోనే దేవుడు తనకు ఒక ప్రముఖ కుమారుడి శుభవార్తను ఇచ్చాడని వారు ప్రకటించారు.

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం గారు 1882 లోనే తనను అల్లాహ్ సంస్కర్తగా అవతరింపజేశాడని ప్రకటించారు. కానీ ఎటువంటి బైఅత్ తీసుకోలేదు. ఆ తరువాత మార్చి 23, 1889న, వారు నలభై మంది అనుచరుల నుండి బైఅత్ తీసుకోవడం ద్వారా అహ్మదీయ సమాజాన్ని స్థాపించారు.

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం అల్లాహ్ ఆదేశంతో తానే నేటి కాలపు మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ అని ప్రకటించుకున్నారు. అదే విధముగా యేసు క్రీస్తు సహజ మరణంతో మరణించాడని హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం గారు పేర్కొన్నారు.

**(తదుపరి సంచికలో)**

**సహ్రీ ప్రాముఖ్యత:-**

ఉపావాసం ఉండే సంకల్పముతో ఉషోదయానికి పూర్వం తీసుకునే అన్నపానియాలనే సహ్రీ అంటారు. సహ్రీ భుజించడం సున్నత్ (సాంప్రదాయం). మహా ప్రవక్త సల్లల్లాము అలైహి వసల్లం స్వయముగా సహ్రీని భుజించేవారు. తమ అనుచరులను కూడ సహ్రీ భుజించాలని తాకీదు చేసేవారు. వారు (స) ఇలా ప్రవచించారు.

" మనం సహ్రీని భుజిస్తాం. ఇతర గ్రంథగ్రస్థులు (యూదులు, క్రైస్తవులు) సహ్రీని భుజించరు. ఇదే మనకు వారికి మధ్య ఉన్న వ్యత్యాసం."

**మరొక ఉల్లేఖనంలో ఇలా గలదు:**

"సహ్రీని భుజించండి, సహ్రీ భుజించడంలో ఎంతో శుభం గలదు." (ముస్లిం)

" రాత్రి వేళ ప్రార్థనల కోసం పగటి నిద్ర ద్వారా శక్తి పొందండి. పగటి వేళ రోజా పాటించుటకు సహ్రీని భుజించండి. "

(ఇబ్నేమాజా)

**సహ్రీ భుజించు సమయం:-**

సహ్రీ ఆలస్యముగా తినడం సున్నత్. ఇక్కడ ఆలస్యముగా అనగా ఉషోదయానికి కొన్ని నిమిషాలు ముందుగా అని అర్థం. కొందరు అర్థ రాత్రికే, మరి కొందరు ఉషోదయానికి చాలా సమయం ముందే సహ్రీ తినడం ముగిస్తారు. ఇది మంచి పద్దతి కాదు. సహ్రీ వేళ మరి కొన్ని క్షణాలలో పూర్తి అవుతుందని భావించిన వేళ సహ్రీ తినడం పూర్తి చేయాలి. ఇలా ఆలస్యముగా భుజించడమే పుణ్యప్రదమైనది.

హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి:- " హజ్రత్ జైద్ బిన్ సాబిత్ ఇలా తెల్పిరి. మేము దైవ ప్రవక్త సల్లల్లాము అలైహి వసల్లంతో సహ్రీ భుజించాము. ఆ తరువాత వెంటనే హుజూర్ (స) ఫజర్ నమాజ్ కోసం లేచి నిలబడిరి."

మరల హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి:- " నేను జైద్ బిన్ సాబిత్‌ని ఉద్దేశించి సహ్రీకి, ఫజర్ అజాన్‌కు మధ్య ఎంత సమయం ఉండేది?. అని ప్రశ్నించాను. అందుకు జైద్ కేవలం ఐదు పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను పఠించే సమయం ఉండి ఉంటుంది అని సమాధానం ఇచ్చిరి."

ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటనగా 5 పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను పఠించుటకు అధికముగా 5 నుండి 7 నిమిషాలు పట్టవచ్చును. కావున దీనిని బట్టి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహ్రీని ఎంత ఆలస్యముగా భుజించేవారో తెలుస్తుంది. కావున ఫజర్ అజాన్‌కు 5 నుండి 10 నిమిషాల ముందు వరకు సహ్రీని భుజించ వచ్చును.

**నియ్యత్:- (సంకల్పం)**

ఉపవాసము పాటించుటకు నియ్యత్ (సంకల్పం) చేసుకోవడం కూడ తప్పనిసరి. ఉపవాస సంకల్పం రాత్రివేళ యందు లేదా సహ్రీ భుజించిన తరువాత అయినా చేసుకొచ్చును.

నియ్యత్ (సంకల్ప దుఆ) పదాలు ఈ విధముగా గలవు. **"నవ అయితు అన్ అసూము ఘదన్ లిల్లాహి తఆలా మిన్ సౌమి రమజాన్."** లేదా " **నవఅయితు బి సౌమిన్ ఘదన్** " అని కూడ ఉచ్ఛరించవచ్చును.

కొన్ని సందర్భాలలో అనివార్య కారణాల వలన తెల్లవారు జామున పెందలాడ నిద్ర నుండి లేవలేకపోయినచో సహ్రీ భుజించలేదు కదా అని ఉపవాసంను మానుకోకూడదు. శక్తి ఉన్నచో నియ్యత్‌ను పఠించి ఆ రోజునాటి ఉపవాస దీక్షను పూర్తి చేయవచ్చును. లేదా ఆలస్యముగా తెల్లవారిన తరువాత లేచినందున ఒక గ్లాసు మంచి నీటిని లేదా పాలు త్రాగి నియ్యత్ పఠించి ఉపవాసమును పూర్తి చేయవచ్చును. అంతేగాని ఆరోజు ఉపవాసంను వదిలి వేయడం పాపమవుతుంది.

**ఇఫ్తార్:- (ఉపవాస విరమణ)**

కొందరు ఇఫ్తార్‌ను చాలా ఆలస్యముగా చేస్తుంటారు. ఇది మంచి పద్దతికాదు. నిర్ణయిత సమయంలో ఇఫ్తారు చేయడం మంచి పద్దతి. ఇఫ్తార్ ఖర్జూర పండ్లతో చేయడం సున్నత్. ఒకవేళ ఖర్జూర పండ్లు లభించనిచో నీళ్ళతో గాని, పాలతో గాని అతి సులువుగా లభించు పదార్థముతో గాని ఇఫ్తార్ చేయవచ్చును. అంతేగాని ఇతర పదార్థాలతో ఇఫ్తారు చేసినచో భక్తి పరాయణకు అనువైనది కాదని భావించకూడదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖర్జూర పండ్లతో, మంచినీటితో ఇఫ్తార్ చేయమని తమ అనుచరులకు తాకీదు చేయడం కూడ వాస్తవమే. ఇందుకు కారణం అరబ్ దేశంలో ప్రతి ఇంటా ఖర్జూర పండ్లు సులభముగా లభించే అవకాశమున్నది. ఆపై అరబ్బులకు ఇది ఎంతో ఇష్టమైన అహారం.

ఇఫార్ చేయించడం కూడ పుణ్యకార్యమే. ఒక్క ఖర్జూర పండుతో ఇఫ్తార్ చేయించినను అది ఎంతో పుణ్యప్రదం. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు:

" ఉపవాసికి ఇఫ్తార్ చేయించడం ఆని లేదా ముజాహిద్‌కు జిహాద్ సామాగ్రినివ్వడం గాని చేసిన వ్యక్తికి ఉపాసకుడికి, ముజాహిద్‌కు లభించేటంత పుణ్యఫలం లభిస్తుంది. "

**ఇఫ్తార్ దుఆ:**

ఇఫ్తార్ చేసే ముందు ఈ దుఆ పఠించాలి.

**" అల్లాహుమ్మ లకసుమ్తు వ అలా రిజ్‌ఖిక అఫ్తర్తు."** (అబూదావూద్)

అనువాదం: ఓ అల్లాహ్! నేను నీ ప్రసన్నత కోసమే ఉపవాసమును పాటించాను. నీవు అనుగ్రహించిన ఆహారంతోనే ఉపవాసం విరమిస్తున్నాను.

**ఉపవాసాన్ని భంగపర్చే విషయాలు:-**

1, అనవసరముగా నోటిలో ఉమ్మిని పోగుచేసి మింగడం.

2,వజూ సందర్భములో పుక్కిలించేటప్పుడు గాని, ముక్కులోకి నీరు ఎక్కించేటప్పుడు గాని నిర్లక్ష్యముగా వ్యవహరించటం.

3, పదే పదే ఆందోళన చెందం, కంగారు పడడం, భయపడడం.

4, పళ్ళపొడితో లేదా బొగ్గుతో పళ్ళు తోముకోవడం.

**ఉపవాసాన్ని భంగపర్చని విషయాలు:-**

1, ఉపవాస స్థితిలో మరచిపోయి ఏదైనా తినడం, త్రాగడం చేసినకూడ ఎలాంటి భంగం వాటిల్లదు.

2, పగటి పూట నిద్రించినప్పుడు స్నాము చేయవలసిన పరిస్థితి ఏర్పడడం (స్వప్న స్ఖలనం కావడం).

3, కళ్ళకు సుర్మా లేదా కాటుక పెట్టుకోవడం, తలకు నూనే రాసుకోవడం, సుగంధ పరిమళాల వాసన చూడడం, శరీరాన్ని మాలిష్ చేయడం మొ॥నవి.

4, ఉమ్మినీటిని, కఫాన్ని (తెమడం) మింగడం.

5, ఈగ గాని , దోమగాని, దుమ్ము కణాలు గాని నోటిలోకి వస్తే అప్రయత్నముగా మింగి వేయడం, అలాగే చుట్టా, బీడి సిగరేట్‌పొగ లేదా మరేదైనా పొగ గొంతులో దిగిపోవడం.

6, చెవిలో నూనేగాని, నీరుగాని దానంతటది పోవడం.

7, అప్రయత్నంగా వాంతి కావడం.

8, పళ్ళుతోము పుల్ల వాడటం వలన.

9, తీవ్రమైన ఎండ తాకిడికి తట్టుకోలేక నోటితో పుక్కిలించడం, ముఖం కడుక్కోవడం, స్నానం చేయడం, తడి గుడ్డను కప్పుకోవడం.

10, ఎవరినైన ముద్దు పెట్టుకోవడం వలన గాని ఉపవాసానికి ఎలాంటి భంగము వాటిల్లదు.

**ఎలాంటి పరిస్థితులలో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును:-**

కొన్ని సందర్భాలలో ఊహించని పరిణామాలు ఏర్పడుతుంటాయి. మానవుడు ఆరోగ్యవంతునిగానే ఉన్నాను కదా అని ఉపవాస దీక్షను ప్రారంభించడం జరుగుతుంది. కాని ఊహించని పరిణామాల వలన, వారి ఆరోగ్యరీత్యా ఎదురయ్యే సమస్యల కారణముగా తప్పని పరిస్థితులలో ఉపవాసంను భంగం చేయవలసి ఉంటుంది. అందుకు సంబంధించిన కొన్ని విషయాలు మీ ముందు ప్రస్తావించడం జరుగుతుంది.

1, అకస్మాత్తుగా మూర్చవ్యాది గాని లేదా దురదృష్టవశాత్తు ఏదేని ప్రమాదం వాటిల్లినచో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును.

2, ఉపవాస దాటికి తట్టుకోలేక విపరీతంగా నీరసించిపోయినచో అన్నపానియాలు సేవించకపోతే ప్రాణమే పోతుందన్నంతగా తీవ్రమైన ఆకలి దప్పికలు ఏర్పడినప్పుడు భంగం చేయవచ్చును.

3, ఎవరికైనా పాముగాని, మరేదైనా విషపురుగు కాటు వేసినచో తక్షణమే మందువాడవలసిన పరిస్థితి ఏర్పడినచో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును.

4, ఉపవాస సమయంలో నెలసరి వచ్చినప్పుడు.

తరువాత రోజులలో భంగపర్చిన ఉపవాస దినములను పూర్తిచేసి ఉపవాస వ్రతమును పూర్తి చేయాలి.

# రమజాన్ మాసపు ప్రాముఖ్యత:

రమజాన్ మాసము చిగురించే విశ్వాసుల కోరికలు వాటిని నెరవేర్చుకోవాలనే ఆర్భాటాలు, భయ, భక్తి కలయికల వాతవరణం, జీవితాన్ని సస్యశ్యామలం చేసే దైవ కారుణ్యాల జడివానలు, దైవానుగ్రహపు చల్లని గాలులు, పూతోటను తలపించే వర్ణ కలయికల వస్త్రములు, వాటి నుండి వెదజల్లే సువాసనలు, భక్తి పారవశ్యంతో నిండిన ధరిత్రి, ఉప్పొంగే ఆనందముతో చిన్నారుల ఉరుకులు పరుగులు, కృతజ్ఞత భావంతో ఆలపించే మధురాతి గానాలు, నాస్తికులను సైతం తన్మయం చేసే ఆహ్లాదకరమైన వాతవరణం, రేయిభవళ్ళు తేడా తెలియని దినములు ,ఇతర జాతులను సైతం మంత్రముగ్ధుల్ని చేసే ఆహాభావాలు, నిర్జివున్ని కూడ సజీవునిగా మార్చే శక్తి, సామర్థ్యాలు గల పక్షములు, విజయవంతపు సుదీర్ఘ జీవనమునకై ఆరాధనలలో లీనమైయ్యే నవ యువతి, యువకుల కోలహలములు, ఉవ్విలూరే వారి ఉత్సాహం. దైవాన్ని పరవశింప జేయాలనే తపన గల వారి ఉపవాస దీక్షలు, ఇంటింటిలో దైవ గ్రంథ పారాయణం, ఫర్జ్, నఫిల్‌ల భావ భేదములు తెలియనివిగా సలుపె ప్రార్థనలు, దైవానందము కోసం చేయు ధాన ధర్మములు, హృదయ కపటములను వీడి పరస్పరం పలకరించుకొనే విరోధులు. అభిరుచులను పంచుకునే పసందైన వంటకాలు. స్వర్గ సీమను తలపించే గృహముల అలంకరణ, దైవ దూతల నిలయముగా కనిపించే పరిశుద్ధతలు, అస్సలాము అలైకుం, ముభారక్ అల్లాహ్‌ల దీవనలతో నిండే భూమండలం, దైవ నామ స్మరణతో మార్మోగే మస్జిద్‌లు, మొత్తమునకు పరలోకమును ఊహింప జేసే మధురాతి మదురమైన మాసం, ఒక మనస్సున్న మాసం, ధార్మిక ప్రియుల ప్రియమైన మాసం, మానవ విలువలకు నెలువైన మాసం మన రమజాన్ మాసం.

వాస్తవానికి ఈ మాసపు ప్రతి పగలు ఒక పవిత్ర దినముగా మరియు ప్రతి రేయి ఒక శుభప్రదమైన రాత్రిగా చెప్పుకోవచ్చును. పగలు ప్రకాశవంతం కాగానే అసంఖ్యాకమైన భక్త జనం తమ ప్రభువైన అల్లాహ్ ప్రీతిని, అనుగ్రహంను పొందడం కొరకు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షను పాటిస్తూ, ధర్మ బద్ధమైన తమ జీవన కోరికలను, అవసరాలను త్యజించి, ఏకాంత సమయమును ఏర్పర్చుకొని దైవ ధ్యానంలో లీనమైపోతారు. సంధ్యవేళ తదుపరి చీకటి వ్యాపించగానే దైవాజ్ఞానుసారం ఉపవాస దీక్షను విడిచి మరుసటి దినపు దీక్ష కోసం అల్పహారం తీసుకొని దైవ సమక్షంలో నిలబడి దైవ గ్రంథ పారయణంను ఆలకిస్తూ, ఆయన స్తోత్రములోని మాధుర్యమును ఆస్వాదిస్తూ వారి హృదయాలను గాజు దీపాల వలే ప్రకాశింప జేసుకొని రాత్రి సమయంలో తళ తళలాడే ఆకాశపు తారల వలే తమను తాము దైవ కారుణ్యంతో ఉజ్వలింప జేసుకుంటారు.

చంద్రమాసమును అనుసరించి ఇస్లాంలో ఏర్పర్చిన మాసాలలో 9వ మాసం రమజాన్. ఒక ప్రత్యేక నియమ సంకల్పముతో సూర్యోద యమునకు పూర్వం నుండి సాయం కాలం సూర్యాస్తమయం వరకు పూనిన ఉపవాస దీక్షనే రోజా అంటారు. దీని నియబద్ధతే మానవునిలో పవిత్రతను పెంపొందించును. ఈ మాసంలో ఉపవాస దీక్ష చేయువారికి దేవుని సర్వ కృపావరములు నొసంగబడును

ఈ మాసముకున్న ప్రత్యేకతను గూర్చి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్ గ్రంథములో ఈ విధముగా వివరించడం జరిగినది.

“రమజాన్ ఖుర్ఆన్ గ్రంథమును అవతరింప జేసిన మాసం, ఖుర్ఆన్ సకల మానవాళి కోసం సంపూర్ణ సన్మార్గం. అందులో సన్మార్గంను చూపే ధర్మాధర్మాల వ్యత్యాసమును విడమర్చి చూపే స్పష్టమైన బోధనలు గలవు. ఈ మాసాన్ని పొందిన వారు తప్పని సరిగా ఈ మాసంలో ఉపవాసములు పాటించాలి. ”

అనగా అనంత కరుణామయుడు, కృపాశీలుడైన అల్లాహ్ మానవుల మార్గదర్శనం కోసం ఈ మాసంలో దైవ వాణి యొక్క ప్రథమ కిరణంను హజ్రత్ జిబ్రాయీల్ అలైహిస్సలాం ద్వారా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హృదయంలో వేసి వారి హృదయాన్ని ప్రకాశింప జేసిరి. అంతేగాకా ఈ మాసంలో అత్యంత విలువైన ఒక రాత్రి గలదు. ఈ ఒక్క రాత్రిలో వేల మాసములను మించిన శుభములు గలవని, ఆ రాత్రినే లైలతుల్ ఖద్ర్ అని పేర్కొంటూ, దానికి గల ప్రత్యేకతలను సంతరింప జేస్తూ ఒక సూరాను “సూరతుల్ ఖద్ర్” గా అవతరింప జేసి ఖద్ర్ గా నామకరణం చేయడమైనది.

అందులకే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ మాసం రాక ముందే వారి అనుచరులను, సహచరులను ఈ మాసపు ఖజానాల నుండి లాభములు పొందుటకు సిద్ధం చేసేవారు. ప్రవక్త గారి ఆదర్శాన్ని అనుసరించడంలోనే దైవ ప్రీతి ఉన్నందున మనము కూడ నిష్టపరులమై ఆ ఆదర్శాన్ని ఆచరించుతూ దైవ ప్రీతిని పొందుటకు ప్రయత్నించవలెను.

ఈ శుభప్రదమైన మాసంను గూర్చి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ ప్రవచనాల ద్వారా ఈ విధముగా తెలియ జేసిరి.

రమజాన్ మాసం ప్రారంభము కాగానే ఆకాశ ద్వారములు తెరువబడును. దైవ కారుణ్యాల వర్షం కురుస్తుంది. స్వర్గ ద్వారములు తెరుచుకోబడి సన్మార్గంలో నడిచేందుకు కావలసిన సమృద్ధి, సానుకూలత సర్వం సమానమైపోతాయి. నరక ద్వారాలు మూసివేయబడును. ఉపవాస దీక్ష పాప మార్గాలకు అవరోధముగా నిలుచును. షైతాన్ సంకెళ్ళతో బందించబడును. చెడును వ్యాపింప జేయు మార్గములు అతి తక్కువైపోవును. (బుఖారి, ముస్లింల కలయిక)

మరొక చోట మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెలియ జేసారు.

పవిత్ర రమజాన్ మాసంలో ఉపవాస దీక్ష పాటించిన వారికి వారి ప్రస్తుత మరియు పూర్వపు పాపములన్నియు మన్నించబడుతాయి. రాత్రిళ్ళు దైవరాధన కోసం మొల్కొనిన వారి పాపములు కూడ క్షమించబడును. అందుకు నిబంధన అతను అల్లాహ్ ఆజ్ఞాలను, వాగ్దానాలను సత్యమని భావించి, తన ఆరాధనలను విశ్వసనీయతతో పూర్తి చేయాలి. (బుఖారి, ముస్లింల కలయిక).

విశ్వాసులు దైవ భీతిని పెంపొందించుకొనుచు రేయింభవళ్ళు దైవారాధనలో నిమగ్నమై దైవాన్ని సన్మార్గంను వేడుకొంటూ తమ జీవితంలో సత్యత, నిజాయితి, న్యాయశీలత, పరాక్రమము, సోదరభావం, అమానతుదారీ, మానవ హక్కుల పట్ల గౌరవం, వీటన్నింటినీ పొందే జ్ఞానం మరియు ఆచరణల మార్గమే రమజాన్ మాసం.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లిం సమాజానికి ఈ మాసపు గొప్పదనమును, శుభములను గూర్చి తెలుపుచూ ఒక హెచ్చరిక కూడ చేసిరి, ఆ హెచ్చరిక ఏమగా:-

“ఉపవాసాల వలన ఆకలి దప్పికలు తప్ప మరేమి లభించని వారు ఎందరో ఉన్నారు. తమ నమాజులు రాత్రిళ్ల మేలుకువ తప్ప ఏమి లభించని వారు ఎందరో ఉన్నారు. ” (దారమి)

మహా ప్రవక్త గారి ఈ హెచ్చరికలకు గల కారణంను మనము ఆలోచించినచో, ఏ విధముగానైతే వర్షం కురిసినప్పుడు అనేక నదులు, కాలువలు, చెరువులు, గుంతలు, తమ తమ వైశాల్యం, పరిమాణం, లోతును బట్టి ఆ వర్షపు నీటితో లబ్ది పొందుతాయో, భూమిలోని వివిధ ప్రాంతాలకు తమ స్తోమతను బట్టి పంట దిగుబడినిస్తాయి. వర్షం అన్నింటిపైన సమానముగా కురుస్తుంది. కాని ఆ వర్షం రాతి బండపై లేక బంజరు నేలపై పడితే ఆ నీరు కేవలం ఆ భూమిపై నుండి పొర్లి పోవడం తప్ప ఆ భూమికి ఎలాంటి ప్రయోజనమును చేకూర్చలేవు. కాని సారవంతమైన భూమి ఎల్లప్పుడు పచ్చదనంతో సశ్యశామలంగానే యుండును.

కావున పవిత్ర రమజాన్ మాసపు శుభములు, లాభములు ప్రపంచ జనులందరిపై సమానముగా వర్షింప బడినప్పటికి ఎవరి హృదయములు కఠినములై, మలినముతో కల్మషమై శిలలుగా యుండునో వారు ఉపవాసములు పాటించినను, రాత్రిళ్ళు మేల్కొని నమాజులు సల్పినను వారికి ఈ శుభప్రదమైన మాసము ఎలాంటి లాభములను, శుభములను చేకూర్చలేవు. అందుచేత మనమందరం దైవ సహాయమును పొందుచూ క్రమబద్ధీకరించుకున్నచో మన హృదయ స్థితిగతులు మారి, పరస్పర ప్రేమాభిమానాల వలన మొత్తబడును. తద్వారా హృదయంలో విశ్వాస బీజాన్ని నాటుకొని మన యోగ్యత, స్థోమతలను బట్టి ఆ బీజాన్ని రక్షించుకున్నచో ఆ బీజం మొక్కగా మారి, ఆ తదుపరి వృక్షముగా ఎదుగును. ఆ వృక్షం మనకు ఎల్లప్పుడు పళ్ళు, పూలు, ఆకులను ఇస్తూ మన రక్షణకు కారణమవును.

కావున మనలో ప్రతి ఒక్కరు రైతు వలే శ్రమించి మన హృదయములను పరిశుద్ధ పర్చుకున్నప్పుడే మనము రమాజన్ మాసపు ప్రతిఫలములకు అర్హులము అగుదుము. ఇందుకు దైవానుగ్రహం కూడ కావలెయును. ఈ దైవానుగ్రహం కూడ ప్రయత్నించిన వారికే లభించును. ఈ విషయమును గూర్చి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్‌ను ఆధారము చేసుకొని తమ ప్రవచనాలలో ఈ విధముగా తెల్పిరి:

“ మీరు అల్లాహ్ వైపు ఒక జానా జరిగినను, అతడు మీ వైపు రెండు జానలు జరుగును, మీరు అల్లాహ్ వైపు ఒక అడుగు వేసినచో అతడు మీ వైపు రెండు అడుగులు వేయును. మీరు అల్లాహ్ వైపు నడిచి వెళ్ళినచో అతడు మీ వైపు పరుగెడుతూ వచ్చును” (ముస్లిం)

కావున జగత్ ప్రవక్త సూచించిన సూచనలను పాటిస్తూ పరిశుద్ధమైన హృదయంతో ఉపవాసాల నియమ నిష్టలను అవలంభిస్తూ మన జీవితంలో మరొకసారి వచ్చిన ఈ అద్భుత మాసపు శుభములను, లాభములను పొందు శక్తి సామర్థ్యములను మనందరికి అల్లాహ్ ప్రసాదించు గాకా! (ఆమీన్)

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail:
teluguweeklybadar@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2026-2028. Vol. 11. Thursday, 19 - 26 FEB 2026, Issue No 8- 9.

ACT.MANAGER
ATHAR AHMAD SHAMIM
Mobile. : +91 98156 39670
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

## సయ్యదినా అమీరుల్ మోమినీన్ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి పర్యటన: 2013

కళాశాల మరియు విశ్వవిద్యాలయపు విద్యార్థులు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ గారితో సమావేశం:–

కార్యక్రమము ప్రకారం 6 గంటలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు " మస్జిద్ బైతుల్ హుదా" కు విచ్చేసారు. కళాశాల మరియు విశ్వవిద్యాలయపు విద్యార్థులు హుజూర్ అన్వర్ గారితో సమావేశమైనారు.

ఈ కార్యక్రమము ఖురాన్ పఠనముతో ప్రారంభించగా, చి॥ ముబారక్ అహ్మద్ బిన్ అబ్దుల్లాహ్ పఠనం చేశాడు. ఆయా సూక్తుల ఆంగ్ల అనువాదం ఫాయిఖ్ జాన్ ఖాన్ చదివి వినిపించాడు.

ఆ తరువాత ఔ॥ సర్ఫరాజ్ రహీం గారు (జాతీయ విద్యా కార్యదర్శి) ఒక పరిచపు నివేదికను చదివి వినిపించారు. ఈ క్రమంలో వారు ఇలా తెలిపారు:

ప్రైమరిస్కూల్‌లో చదివే మన విద్యార్థుల సంఖ్య 404. వారిలో 203 మంది బాలురు కాగా, 201 మంది బాలికలు.

సెకండ్రి స్కూల్‌లో చదివే మన విద్యార్థుల సంఖ్య 332. వారిలో 58 మంది బాలురు, 99 మంది యువకులు, 62 మంది బాలికలు, 23 మంది వయోజకులు, 90 మంది యువతులు ఉన్నారు. (యువతులు, వయోజకులు వివిధ భాషలను నేర్చుకునే మరియు ఇతర వృత్తి పరమైన విద్యను అభ్యసించుతున్నారు).

ఇంటర్ చదువుతున్న విద్యార్థుల వివరాలు ఈ విధముగా ఉన్నాయి. మొత్తం 162 మంది. వారిలో 96 మంది బాలురు, 66 బాలికలు.

డిగ్రి చదివే విద్యార్థుల వివరాలు ఈ విధముగా ఉన్నాయి. మొత్తం 219 మంది. వారిలో 106 మంది యువకులు, 113 మంది యువతులు.

ప్రస్తుతం మాస్టర్ చదువే విద్యార్థుల సంఖ్య 77. వారిలో యువకుల సంఖ్య 51 కాగా, 26 మంది యువతులు ఉన్నారు.

అదే విధముగా 6యువకులు, 9 మంది యువతులు వివిధ అంశాలపై పిఎచ్‌డి చేస్తున్నారు.

ఈ విధముగా ఆస్ట్రేలియాకు చెందిన వివిధ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో విద్యను అభ్యసించున్న విద్యార్థిని విద్యార్థుల మొత్తం సంఖ్య 1209 మంది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా అన్నారు: మీ మొత్తం జమాఅత్ సంఖ్య 4000 కాగా, ఇందులో 32% మంది విద్యార్థులే ఉన్నారు కదా!.

జాతీయ విద్యాకార్యదర్శి మరల ఇలా తెలిపారు: ప్రస్తుతం ఇక్కడ 55 మంది విద్యార్థులు కూర్చొని ఉన్నారు. వీరిలో 39 మంది డిగ్రి, 14 మంది మాస్టర్, ఇద్దరు పిఎచ్‌డి చేస్తున్నారు. అందుకు హుజూర్ అన్వర్ గారు " అల్లాహ్ తాలా అందరిని ఉత్తీర్ణులను చేయుగాకా! " అనే దుఆ పదాలను పలికారు.

ఆ తరువాత కార్యక్రమము ప్రకారం తారీఖ్ చౌహాన్ గారు **Schizophenia** యొక్క పరిస్థితి మరియు ప్రభావం " అనే శీర్షికపై తన రిసెర్చ్‌ను వివరించారు.

వారు ఇలా తెలిపారు: **Schizophenia** ప్రపంచపు 1% ప్రజలలో ఈ వ్యాధి కనిపిస్తుంది. ఈ వ్యాధిలో మానవునికి ఇతరులకు వినిపించని శబ్దాలు వినిపిస్తుంటాయి. కొన్ని సార్లు ఇతరులు చూడని దృశ్యాలు కూడ కనిపిస్తుఉంటాయి. వీటితోపాటు ఈ వ్యాధి జ్ఞాపకశక్తిపై కూడ ప్రభావంను చూపుతుంది. సాధారణముగా ఈ వ్యాధి యువకులలోనే కనిపిస్తుంది. ఇందుకు కారణం తెలియరాలేదు. పైగా ఈ వ్యాధికి సరైన మందులు కూడ ఇప్పటి వరకు కనిపెట్టలేక పోయారు.

మరల వారు ఇలా తెలిపారు: ప్రస్తుతం కొనసాగుతున్న రిసర్చ్‌లో ఈ పరిస్థితికి గల కారణాలను తెలుసుకోవడం జరుగుతుంది. ఉదా॥ బాల్యంలో తలకు దెబ్బ తగలడం లేదా ఒత్తిడికి గురికావడం, తప్పుడు మందులు ఎక్కువగా వాడడమే గాకుండా, (**Neuregulin (NRG1)**) వంటివి కూడ ఈ వ్యాధికి కారణాలై ఉండవచ్చును. ఇంకా రిసర్చ్ కొనసాగుతుంది. తద్వారా మందును కనుగొనడానికి సహాయం లభించవచ్చును. ఆ మందు **Gene**ను అణిచివేసి ఆ వ్యాధిని అడ్డుకుంటుంది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారు ఈ రిసర్చ్‌ను గూర్చి అనేక విషయాలను అడిగి తెలుసుకున్నారు.

ఆ తరువాత డాక్టర్ అబ్రార్ అహ్మద్ గారు **Prevention of Respiratory infections and Role of Facemasks** అనే అంశంపై తన రిసెర్చ్‌ను వివరించారు.

మరల డాక్టర్ ఇలా తెలిపారు: శ్వాసకు చెందినవ్యాధుల నుండి కాపాడు కోవడానికి మనం ఏ విధమైన ప్రధాన జాగ్రతలు తీసుకోగలము. చాతి ఇన్ఫెక్షన్‌యే ప్రపంచంలోని 3% జనాభ మరణానికి ప్రధాన కారణం. అంతేగాకా పేద దేశాలలో ఇదే ప్రధానకారణం. ఈ వ్యాధిలో సాధారణ జలుబు, దగ్గు ప్రారంభదశగా చెప్పుకోవచ్చును. ప్రపంచంలోనే అత్యధిక జనాభను ప్రభావితం చేయునది ఈ జలుబు. ఉదా॥ స్పైనీష్ ఫ్లూ మరియు టీబి వంటివి కూడ ఉన్నాయి. చాలా వాక్సిన్‌లు మందుల ద్వారా ఆయా జబ్బులనుండి రక్షణ పొందవచ్చును. కాని ఇంకా ముఖ్యమైన జాగ్రత ముఖానికి మాస్క్ పెట్టుకోవడం. చేతికి గ్లౌజ్‌లు వేసుకోవడం. స్పేషల్ కళ్ళ జోడును ధరించండి. వ్యాధిగ్రస్తుడిని సాధారణ ప్రజల నుండి దూరంగా ఉంచడం. ఇలాంటి వాటి వలన ఈ వ్యాధి నుండి కాపాడుకోవచ్చును.

డాక్టర్ గారు మరల ఇలా తెలిపారు: నేటి పరిశోధనల ద్వారా ఒక బలమైన ఆధారం మన ముందుకు వచ్చింది. అదేమనగా పేద దేశాలలో వివిధ రకాల ముఖపు మాస్క్‌ల ద్వారా ఈ వ్యాధి చాలా ప్రభావంతముగా అరికట్టవచ్చును.

హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: జలుబు ప్రారంభం కాగానే ఎకొనైట్ అనే హోమియో మందు 1000 పొటన్సీన్‌లో ఒక సారి తీసుకున్నచో 50% వరకు ఉపశమనం లభిస్తుంది.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: సమూహాలుగా ఉండడం కూడ ఈ జలుబు వ్యాపించుటకు ఒక కారణం. అంతేగాకుండా మీ పరిశోధనల వలన ఎలాంటి ముఖపు మాస్క్ ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది, ఉత్తమముగా పని చేస్తుంది. మాస్క్‌లు తయారు చేసేవారు ఎక్కువ డబ్బును ఎలా సంపాధించగలరు?.

మరల హుజూర్ అన్వర్ ఇలా అన్నారు: ఏ విధముగానైతే మీరు ఇతర ప్రాంతాల నుండి ఈ డాటాను సమీకరించారో అదే విధముగా రబ్వాలోని ఫజలే ఉమర్ ఆసుపత్రి నుండి కూడ సేకరించండి. రబ్వాలోని ఫజలే ఉమర్ ఆసుపత్రి ప్రస్తుతం విద్యార్థుల శిక్షణ ఆసుపత్రిలో పరిగణించబడుతుంది.

హుజూర్ అన్వర్ మరల ఇలా అన్నారు: నేను ఘానాలో కూడ ఉన్నాను. మొదటి సంవత్సరం నేను అసలు కోనీన్ టీకా తీసుకోలేదు. కావున నాకు మలేరియా వంటివి రాలేదు. కాని శ్రీమతి వచ్చినప్పుడు జాగ్రత కోసం ముందుగా టీకా తీసుకున్నారు. కావున నేను కూడ టీకా తీసుకున్నాను. అప్పుడు మలేరియా వచ్చింది. టీకా తీసుకోనప్పుడు రాలేదు. తీసుకున్నప్పుడు వచ్చింది.

మరల డాక్టర్ ఇలా తెలిపాడు: ముఖపు మాస్క్‌లు వివిధ రూపాలలో తయారు చేయబడుతున్నాయి. అవి డాక్టర్లు మరియు పారమెడికల్ స్టాఫ్ వారు కూడ ధరిస్తుంటారు. అదే విధముగా ఇతరులకు, వ్యాధిగ్రస్థులకు కూడ ప్రయోజన కరంగా ఉంటాయి.

విద్యార్థులతో హుజూర్ అన్వర్ గారి ఈ సమావేశం 7 గంటల వరకు కొనసాగింది.

ఆ తరువాత కాళశాల మరియు విశ్వవిధ్యాలయపు విద్యార్థుల సమావేశం హుజూర్ అన్వర్ గారితో ప్రారంభమైనది.

### కళాశాల మరియు విశ్వవిద్యాలయపు విద్యార్థినిలతో హుజూర్ అన్వర్ గారి సమావేశం:

ఈ కార్యక్రమము ప్రారంభం ఖుర్‌ఆన్ పారాయణంతో జరిగింది. ఫరహా ఖాన్ పారాయణం చేసి ఉర్దూ అనువాదంను కూడ చదివి వినిపించింది.

ఆ తరువాత గౌ॥ తాహిర యాస్మీన్ సాహిబా ఆస్ట్రేలియా జాతీయ లజ్నా విద్యా కార్యదర్శిరాలు ఒక పరిచయ నివేదికను వినిపించారు.

ఆ తరువాత పిఎచ్‌డి చదివే విద్యార్థినిలు తమ ప్రజంటేషన్ ఇచ్చారు.

ఆయిషా అబ్దుల్ మజీద్ గారు " ఫ్యాక్టర్ అఫ్ఫెటింగ్ మాథమెటిక్స్ అచ్చివ్‌మెంట్ ఆఫ్ మిడిల్ స్కూల్ స్టూడెంట్ ఇన్ సౌత్ ఆస్ట్రేలియా " అనే అంశంపై తన రిసర్చ్‌ను ప్రదర్శించారు.

ఆపై ఇలా తెలిపారు. ఆస్ట్రేలియాలో సౌత్ ఆస్ట్రేలియా ప్రభుత్వం సౌత్ ఆస్ట్రేలియా స్టూడెంట్‌ను నేప్ఫల్ అసెస్‌మెంట్ కార్యక్రమమును అనుసరించి ఒక సర్వే చేసింది. **(12వ పేజీలో చదవండి)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz